# ప్రకృతివాదము

## ద్వితీయ భాగము

★


ఆంగ్లమూలము :

కులపతి ఎక్కిరాల కృష్ణమాచార్య

అనువాదము :

శ్రీమాన్ వేదాంతం అనందాచార్య

# ప్రథమాధ్యాయము

| క్రమసంఖ్య | అంశము | పేజి నెం. |
|---|---|---|
| | ముందుమాటలు | v |
| 1. | గ్రహములను గూర్చిన కొన్ని యథార్థములు | 3 |
| 2. | చంద్రకళల పై శిక్షణము (తిథుల ప్రాధాన్యము) | 15 |
| 3. | ఆచరణ మార్గము (సాధన మార్గము) | 19 |
| 4. | కర్మఫలము - గ్రహములు | 24 |
| 5. | జన్మలగ్నము - భావములు | 28 |
| 6. | గ్రహస్పందనముల మూలముగ యోగశక్తులు | 37 |
| 7. | గ్రహవీక్షణలు | 46 |

# ద్వితీయాధ్యాయము

10. ఛాయాగ్రహములు (రాహుకేతువులు) 157

## అనుబంధము

11. పట్టిక-1 160

12. రెండవపట్టిక 162

13. తిథులు. తేల. చంద్రకళలు 164

## అనుబంధము-2

14. శబ్దవివరణము 166

# ముందు వెనుకలు

మన కంటికి కన్పించు సృష్టిచిత్రము లోపలి వెలుగు ఘనీభవింపగా ఏర్పడినట్టిది. ఈ సృష్టి ముందు వెనుకలు, ఉచ్ఛనీచములు సుఖదుఃఖములు మున్నగు ద్వంద్వ లక్షణములను కలిగియున్నది. అనువదింపబడిన ఈ వేదగ్రంథము యొక్క మొదటి సంపుటము 1994 జనవరి గురుపూజలలో వెలువడినది. దానికి ముందుమాట నేను వ్రాయలేదు. గుర్వంశను పుణికిపుచ్చుకొనిన పున్నయ్యగారు మొదటి సంపుటమునకు ముందుమాట వ్రాసిరి. ఈ రెండవ సంపుటమునకు మీరే ముందుమాట వ్రాయుడని వారు నన్ను ఆదేశించిరి. నేను ఇప్పుడు వ్రాయునది వెనుకమాట అగునుగాని ముందుమాట

సృష్టి. దీనియందు ముందువెనుకలు ఉండవు. ఇది అంతయును నిత్య వర్తమానము.

మొదటి సంపుటములో సిద్ధాంతభాగము, రాశిశీలావిభాగము వర్ణించబడినవి. సృష్టిక్రమములో రాశులు మొట్టమొదటగా రూపు దిద్దుకొన్నవి. అప్పుడు ప్రతిరాశియందు అసంఖ్యాకములైన తారామండలవ్యూహములు ఏర్పడినవి. ఆ వ్యూహముల ఆకృతి పరమేశ్వరుని అందచందములన్నిటినీ ప్రోదిచేసికొని, సూర్యమండలములు ఏర్పడినవి. ప్రతి సూర్యమండలమునకు చెందిన గ్రహగోళములు ఆ సూర్యుని ముద్దుబిడ్డలగుచున్నవి. సౌరకేంద్రము చుట్టు రూపు దిద్దుకొన్న అసంఖ్యాకములయిన సౌరకుటుంబములు శ్రీమన్నారాయణుని అపార సంసారలీలగా భాసించుచున్నవి. ఈ సంసారమును చక్కదిద్దుకొను బాధ్యత ఆ పరమేశ్వరుని మీదనే ఉన్నది. ఇంతటి సంసారభారమును ఆయన ఎట్లు మోయుచున్నాడో అని మనకు విస్మయము కలుగుచున్నది. కాని ఈ సృష్టి సమస్తము ఆ స్వామి యొక్క క్రీడారంగమే అగుచున్నదిగాని బరువు బ్రతుకు మాత్రము

భూతముల సమ్మేళనమే యోగదృశ్యము. ఈ మహాసృష్టి అంతయును యోగరూపమెత్తి, లోపలి వెలుగును మన అనుభూతికి అందించు చున్నది. ఆ లో వెలుగు అంతర్యామి. అడుగడుగున అంతర్యామిని దర్శింపజేయుటయే జ్యోతిషమ్ము యొక్క పరమార్థమగుచున్నది. మొదటి సంపుటమున మనకు దర్శనీయమగుచున్న రాశిచక్రము స్వామి మెడను అలంకరించిన "వనమాల" లేక "నాగాభరణము" అగుచున్నది. ద్వాదశరాశ్యాత్మకమగు ఈ రాశిచక్రము ద్వాదశాక్షరీ మంత్రస్వరూపమును పుణికిపుచ్చుకొనినది. ("ఓం నమో భగవతే వాసుదేవాయ" అనునది ద్వాదశాక్షరీ మంత్రస్వరూపము.) సృష్టి చెందిన ప్రతి జీవియొక్క అంగాంగ విభాగము ఈ రాశిచక్రము మూలముననే, రూపుదాల్చుచున్నది. తల్లి గర్భముననున్న శిశువు ఈ మంత్రమును ధ్యానమున నిలుపుకొని, నమస్కార ముద్రతో గర్భస్థ శిశురూపము ధరించుచున్నాడు. ఒక్కొక్క రాశి చరిత్ర ఈ భూమిపై పరిణామము చెందుచున్న ప్రతి జీవియొక్క సృష్టి కథారూపమే అగుచున్నది.

చెప్పబడినప్పుడు, ఆ సామాన్యులు ఇది శనిగ్రహ ప్రభావమని ఆ శనిని దూషించెదరు. కాని సృష్టిలో జీవి అనేక జన్మలు గడిచి, ఈ నరజన్మను పొందియున్నాడు. గతజన్మలో ఆ జీవి యొనర్చిన పాపఫలములు ఈ జన్మలో కష్టములుగా అనుభవింపవలసియుండునని ఆ గ్రహస్థితి మనకు తెలియజేయును. అంతేకాని, ఆ శనిగ్రహమో, ఇంకొక పాపగ్రహమో ఈ కష్ట పరంపరలను తన నెత్తిపై రుద్దెనని భావింపకూడదు. జీవితకాలములో శుభదశలుండును. అట్లే అశుభ దశలుండును. శుభదశలు గతజన్మలోని పుణ్యకార్యముల ఫలితములు. అశుభదశలు పాపకర్మలఫలితములు. పూర్వజన్మలో పిల్లికి బిచ్చము వేయనివాడు, ఈ జన్మలో శనిరూపమెత్తిన వైద్యుల సలహాను పాటించి, కొన్ని సంవత్సరములపాటు అన్నపానీయములు ముట్టకుండ ఉండవలసివచ్చును. ఇది శని చేసిన దుష్కృత్యము కాదు. అతడు గతజన్మలో నొనర్చిన పాపముయొక్క ఫలితమును ఈ జన్మలో రోగ రూపమున అనుభవించుచున్నాడని అర్థము. అట్లు అనుభవించునట్లు చేయుట పరమేశ్వరుని కింకరుడయిన శనియొక్క [illegible]

విభాగమునకు చెందునో కృష్ణమాచార్యగారు సవివరముగా తెలిపి యున్నారు. పురాణ కథాగర్భములో ఇమిడిన జ్యోతిషార్థములకు, గ్రహ కారకత్వములకు గల అనుబంధమును విప్పిచెప్పుటలో స్వామి వారి కళానైపుణ్యము అత్యంత ప్రశంసనీయము. ఉదాహరణమునకు శుక్రగ్రహముయొక్క ఆవిర్భావము విషయమున, మనకు జ్ఞప్తికివచ్చు మృతసంజీవనీ కథతో గల అనుసంధానమును విడమఱచి, శుక్రుని సృజనాత్మక నైపుణ్యమును చక్కగా వివరించినారు. మృతసంజీవనీ విద్య దేహకల్పనకు, రూపకల్పనకు ప్రాధాన్యమిచ్చిన మహావిద్య. అట్టి సృజనాత్మక విద్యకధినాథుడు శుక్రాచార్యుడు. ఈ కారణము చేతనే భారతీయ జ్యోతిషవేత్తలు శుక్రునకు "కవి"యని పేరిడిరి. దేహము కల్పనచేయు ఒక ధాతువు మానవుని అంతస్స్రోతస్విని యగుచున్నది. దీనినే శుక్రధాతువు అని యందురు. ఇది జీవిలోపల ఇమిడియున్న ధాతుసారప్రవాహము. కళకు సంబంధించి, ఈ శుక్ర కారకత్వము కవితాకల్పనమగుచున్నది. కనుక శుక్రుడు ఒక కవితా మూర్తియగుచున్నాడు.

జననము ఈ కుజుని దివ్యకారకత్వములను వివరించుచున్నది. కుమారస్వామి దేవసేనాని గదా.

ఈ విధముగా గ్రహ కారకత్వములను ప్రాచీన పురాణ గాథలయందు గర్భితములుగా నున్నవానివిగా నిరూపించి, వివరించుట శ్రీవారికి వెన్నతో పెట్టినవిద్య. అంతేకాక గ్రహములు ఆకాశమున కనపించు భౌతికాకృతులు మాత్రము కావు. నభో మండలమున దర్శనమిచ్చు గోళాకృతులు ఈ గ్రహదేవుల దేహములు మాత్రమే అగుచున్నవి. ఇంతకంటె, ఉన్నతములయిన మానస ప్రజ్ఞారూపములు గ్రహ కారకత్వములలో ఇమిడిపోయిన రూపములు లగుచున్నవి. తదుపరి ఈ గ్రహముల ప్రజ్ఞామయ తత్వములే నరునకు దివ్యానుభూతిని అనుగ్రహించుచున్నవి. కనుక గ్రహ కారకత్వములు 1. భౌతికములు 2. మానసికములు 3. దివ్యానుభూతులు అనబడు విభాగములుగ శ్రీవారు మనచే దర్శింపచేయుచున్నారు. ఒక్కొక్క జాతకుని అంతస్థును అనుసరించి, గ్రహములు తమతమ కారకత్వముల ప్రభావములను చూపుచున్నవి.

బోధించెదరు. కాని ఈ దృష్టి జాతకునకు అనేకములయిన అనుభవములను తెచ్చిపెట్టి ఆ యనుభవములనుండి, అతనిని వజ్ర సంకల్పునిగా తీర్చిదిద్దుటయే ఈ కేంద్ర దృష్టియొక్క లక్ష్యము. తొంబది భాగల ఆకృతి ఒక సమచతురస్రముగా నుండును. అనగా పొడవు, వెడల్పు, ఎత్తులు సమానముగానున్న ఒక ఘనాకృతి. ఒక్కొక్క భుజమునకు, భుజమునకు మధ్యకోణములు తొంబది డిగ్రీలు. ఈ ఆకృతిని అందముగ చెక్కినచో వజ్రమువలె రూపుదిద్దుకొనును. కనుక దృష్టులలో అశుభత్వము లేదు. శుభాశుభములు మనచూపులలోనే మెలివేసికొని యున్నవి. కనుక సంప్రదాయజ్యోతిషమునకును ఈ "జ్యోతిర్వేదము"లో వివరింపబడిన జ్యోతిషమునకును చాల భేదమున్నది. దీనిని పాఠకులు గ్రహించి, పవిత్రమైన వేదాంగముగావయిన ఈ జ్యోతిశ్శాస్త్రము యొక్క పరమార్థమును గ్రహించెదరని మలిమాటగా నివేదించుచున్నాను. ఈ గ్రంథమును సహృదయులయిన పాఠకులు సమాదరించెదరు గాక!

ఈ గ్రంథమునకు వ్రాతప్రతిని సమకూర్చుటలో చిరంజీవి

తపస్సుతో గూడిన, తేజోమయమగుచు నేపథ్యముగా నిలిచిన శ్రీమాన్ ఎక్కిరాల అనంతకృష్ణ గారికి నా నమోవాకములను సమర్పించుకొనుచున్నాను. ఈ గ్రంథ ముద్రణమునకు వలసిన ద్రవ్యమును ఇచ్చిన ఒక అజ్ఞాతమూర్తికి నేనెంతయో ఋణపడి యున్నాను. దీనిని సర్వాంగసుందరముగా ముద్రణ చేసిన శ్రీలక్ష్మీ గణపతి ప్రింటర్స్ వారికి నా కృతజ్ఞతాభివందనములను అర్పించుకొను చున్నాను. వారిని శ్రీవారు ఆశీర్వదింతురుగాక.

శ్రీ యువ
ఆశ్వయుజ
అమావాస్య,
లక్ష్మీనృసింహపురము.

వేదాంతం ఆనందాచార్య

# జ్యోతిర్వేదము

## ద్వితీయ భాగము

# 1. గ్రహములను గూర్చిన కొన్ని మూలసూత్రములు :

గ్రహముల స్వభావము, వాని కారకత్వములను గురించి వివరముల జోలికి పోవుటకు ముందుగా జ్యోతిషము నందు గ్రహములకు ఈయవలసిన స్థానమేది అను విషయమును గూర్చి మనకు ఒక అవగాహన ఏర్పడుట మిక్కిలి ఆవశ్యకము. ప్రతి సౌర కుటుంబమునకు ఒక ప్రత్యేక వ్యవస్థ ఉన్నది. దాని కేంద్రమున సూర్యుడుండును. అతని చుట్టును గ్రహములు తిరుగుచుండును. కాని భూమికి సంబంధించిన రాశి చక్రము ఒకటి ఉన్నది. దానికిభూమియే కేంద్రమగుచున్నది. ఆరాశి చక్రముపై గ్రహములు తిరుగుచున్నట్లు కనబడును. కాని వాస్తవమునకు, అవి సౌర మండలమునకు సంబంధించిన రాశి చక్రమువెంట పరిభ్రమించుచున్నవి. కనుక గ్రహ గతుల ప్రభావము వాస్తవముగ సౌరమండలపు రాశి చక్రముపై గల పరిభ్రమణమును అనుసరించి ఉండును కాని వేరు

లగ్న భావము నుండి ఏర్పడిన వివిధ భావములలోను స్థితిచెందిన గ్రహములు జీవితముపై తమ ప్రభావమును చూపుచున్నట్లుగా కనబడును. దివ్య ప్రచోదితాత్ముడైన సాధకుడు ఆ ప్రభావములను కూడ అతిక్రమించగలడు. దివ్య ప్రచోదనముచే సౌరమండల రాశి చక్రముపై తిరుగుచున్న గ్రహప్రభావములను అతడు తన అనుభూతిలో గ్రహించగలడు. ఈ దశయందు ఆ సాధకుని ప్రజ్ఞ సౌర మండలముల ఆత్మచైతన్యమునందు అధివసించి ఉండును. ఇదియే దివ్యప్రచోదనములోని [higher initiation] ఉన్నత దేవరహస్యము. దీని తరువాత సాధకుడు ఆధ్యాత్మిక సూర్యునకు సంబంధించిన క్రాంతిచక్రముతో తాదాత్మ్యమొందును. ఈ ఆధ్యాత్మిక సూర్యుడు కేంద్రముగా అతని చుట్టును మన గ్రహములవలెనే పన్నెండుగురు సూర్యులు తిరుగుచున్నారు. ఈ ద్వాదశాదిత్య మండలములో ఒకటిగా మనకు కనబడుచున్నది, మన సౌర మండలము. ఈ విధముగా సాధకుడు విశ్వవీథియందు అడుగిడును. తదుపరి ఈ విశ్వము యొక్క రేఖాగణిత కేంద్రము చుట్టును పరివేష్టించిన ఒక దివ్యగతిలో అతడు లయమొందును. ఇచట విశ్వ

ఎదుగుచున్న ఆవిశ్వ పురుషుడే ఈ సమస్త విశ్వరూపముగా మన కనులముందు సాక్షాత్కరించుచున్నాడు. తల్లి గర్భములోని జీవాండమువలె ఆతడు ఉన్నాడు. ఏదో ఒకనాడు అతడు ఆ గర్భవాస క్లేశము నుండి విముక్తి చెంది ప్రసవరూపమున వెలువడును. అప్పుడతని దేహముయొక్క సకలాంగముల నుండి అనేకానేకములయిన విశ్వగోళములు ఉద్భవించును. స్త్రీ గర్భకోశమునందు ఎన్ని జీవాంశములున్నవో నిరవధికముగా పఱచుకొనిపోయిన ఈ ఆకాశమునందు అన్ని గర్భకోశములున్నవి. ప్రతి జీవాణువునకు [లేక జీవాండమునకు] ఒక సృష్టి వికాసముండును. అట్లే ప్రళయకాల సంలీన దశ ఉండును. వీనికి ఒక ప్రత్యేక కాలప్రమాణము కలదు. ఈ సంకోచ వికాసదశలు అమావాస్య పూర్ణిమలతో ఆనుగుణ్యము కలిగి ఉన్నవి. ఈ అమావాస్య, పూర్ణిమల మధ్యనున్న కాల విభాగములు చంద్రుని కళలతో సామ్యమును [Correspondence] నెఱపుచున్నవి. ఈ చంద్రకళలను తిథులు అని పిలుచుచున్నాము. అవి ముప్పది సమాన భాగములుగా దర్శనీయములగుచున్నవి. ఈ మొత్తమును చాంద్రమాస మందురు. ఈ ముప్పది విభాగముల

ప్రళయమని వ్యవహరించెదము. మన చాంద్రమాసముతో సరిపోలు వ్యవధినే కల్పమందురు. ప్రతి మన్వంతరమునకును విశ్వమునందు అనేక సన్నివేశ పరంపరలు కనబడుచుండును. ఈ పదునాలుగు మన్వంతరముల రాకపోకలు పునరావృతములగు చుండును. పురాణ ములలో ఈ రాకపోకలు ధ్వన్యాత్మకములయిన కథారూపములలో వర్ణించబడినవి. ఈ కథలను మన సౌరమాసములోని చంద్రకళలతో అన్వయించితిమనుకొనుడు. అప్పుడు ప్రతి తిథియందును జన్మించిన జీవి యొక్క జీవితములో సంభవించు సామాన్య సన్నివేశ పరంపర లను అనుగ్రహించును. ఆ సన్నివేశములలోని ప్రత్యేక వైఖరు లనూ, సవివరమైన పరంపరలను రాశి చక్రమందును రవిచంద్రుల స్థితి ననుసరించి అధ్యయన మొనర్పగలము. రాశి చక్రమందు పన్నెండు రాశులున్నవి కదా! చంద్రకళలు పదునాలుగు కదా! పదునాలుగు చంద్రకళలకు 12 వైఖరులు ఏర్పడును. వీనినే వ్యక్తుల జీవితమునకు అన్వయించి అధ్యయన మొనర్పగలము. అదే విధముగా విశ్వాతీత స్థాయియందు 12 మన్వంతరముల మధ్యనున్న భిన్న భిన్న పరిణామ వైఖరులను తెలిసికొన గలుగుచున్నాము. మనము ఏదో ఒక రాశి

చున్నాడు. అప్పుడు పురాణగాథలన్నియు సంకేతార్థ సమన్వితములై [అర్థవాద సమన్వితములై] ఒప్పారుచున్నవి. తన యందును సకల జగత్తునందును తనరారుచున్న ఏకైక దివ్యజీవనము యొక్క ధ్వన్యాత్మక వర్ణనలు అతనికి బాగుగా [చక్కగా] వ్యక్తములగును. అంతేకాక తన ఆత్మిక జీవన రహస్యములను కూడ అవి వెలువరించును. తనలో స్పందించుచున్న ఏకైక ప్రాణతరంగమే విశ్వాంతరాళమునందు కూడ స్పందించుచున్నదని అతనికి తెలివిడి యగును. ఆ ప్రాణతరంగ స్పందనము ననుసరించి సాధకుడు విశ్వపురుషుని జాడలను అనుభూతికి తెచ్చుకొనగలడు. ఇది జ్యోతిశ్శాస్త్ర సంబంధమయిన ఒక తాళపు చెవి. సాధకుడు దీనిని ఉపయోగించి, దేవలోకపు భాషాద్వారమును తెఱచి, ఆ పరమేశ్వరుని తోడనే మాటలాడగలుగును. ఈ వైఖరి అంతయు భగవంతుని సంకల్పమును తెలిసికొనుటకై ఏర్పడిన పవిత్ర వేదమగుచున్నది. ప్రపంచమందు అనేక వేదములు అవతరించినవి. ఆ వేద పరిభాష అంతయు పరమేశ్వరుని ప్రతిబింబముగా మానవునకు అనుగ్రహింపబడినది. ఆ పరమేశ్వరుడు మానవునకు వ్యక్తపడు వైఖరి అంతయు ఆ వేద

జ్యోతిశ్శాస్త్రార్థములలోని రహస్య గ్రంథిచ్ఛేద పద్ధతులు తెలియని సామాన్య పాఠకునకు వేదములలోని కథాజగత్తంతయు మానవునిచే సృష్టించబడినదని అర్థమగును అప్పుడవి ఆహ్లాదకరములయి జానపద కథలుగా, పామరులు పాడుకొనుపాటలుగా కనబడును. కనుకనే కొందరు ఈ వేదములను కొన్ని విజ్ఞాన విభాగములుగను, ఆది మానవుని పురాతనానుభూతులగను అర్థము చేసికొనుచున్నారు. అట్టి పాఠకులు వెలుగు దొరకని చిమ్మచీకటిలో తారట్లాడుదురు. చివరకు అంతుదొరకని ఎడారిలో త్రోవ తప్పుదురు. అప్పుడే వేదములు గిజిగాని గూడువలె, తయారై ఆ పాఠకుని ముందు సాక్షాత్కరించును. అప్పుడతడు ఒక వెర్రివెంగళప్ప గీచిన చిత్రమును పరికించుచున్నట్లు అనుభూతి చెంది, మిడిగ్రుడ్లు వైచును.

కనుక వేదములచే నిర్వహించబడు కర్తవ్యము మిక్కిలి పవిత్రమైనది. మనము వేదముల పరమార్థమును చక్కగా దర్శించవలెను. గ్రహప్రభావములను, గ్రహముల పరస్పర వీక్షణను ఒక గ్రహము యొక్క అంతర్గత స్వభావమును చక్కగా గ్రహించవలెను. వేదములలోని అర్థవాదములను సమన్వయపరచుటకును, సృష్టి

హెచ్చములేకుండ సూచించుచుండును. రాశి చక్రమును ఒక పెద్ద గడియారపు గుండ్రని ముఖముతో పోల్చవచ్చును. గ్రహములు దానిపై కదులుచున్న గడియారపు ముల్లువంటివి. అవి భిన్న భిన్న వేగములు కలిగిన కాలప్రమాణములను సూచించుచున్నవి. ప్రతి ముల్లు గడియారపు ముఖముపై ప్రత్యేకమైన ఒక గంటకాలమును గాని, ఒక ప్రత్యేక కాల విభాగమును గాని సూచించును. ఆ కాలమే బ్రహ్మయొక్క అహోరాత్ర ప్రమాణములోని ఒక అల్ప విభాగమును తెలియజేయును. ఆ ప్రత్యేక విభాగములోని కాల నిర్ణయ పట్టికను వేదములయందు మనము అధ్యయన మొనర్చ గలము. అంతేగాక దానిని అనుసరించి మన దార్శనిక ప్రతిభను సానపెట్టుకొనగలుగుదుము.

బ్రహ్మయొక్క అహోరాత్ర ప్రమాణమునకు ఒక కాల నిర్ణయ పట్టిక ఉన్నది. దానిని "మహాకల్ప" మని వ్యవహరించు చున్నాము. "కల్పము" అనగా ఒక మహాయజ్ఞము నందలి ఆచరణీయాంశముల వివరణము అని అర్థము. ఈ కల్పము ఒక సూత్రముపై [illegible]

ఉచ్చరించబడుటకు ముందు, సాధకుడు ఆ మంత్రవాక్కే అగుచున్నాడు.

పై విషయములను సవివరముగా తెలిసికొనుటకు ముందు పాఠకులకు ఒక హితబోధ కావలెను. ఇంతకు ముందు వర్ణించబడిన విషయములలో ఒక మూలసూత్రము ఉన్నది. దానిని గురించి ఒక సమ్యగ్దర్శనము మిక్కిలి అవసరము. ఆ వివరణాత్మక వర్ణనలోని మొదటిపాఠను గూర్చి తెలిసికొందము. చంద్రుని వృద్ధికళలకు చెందిన 14 మన్వంతరములను రెండుగా వర్గీకరించినపుడు మొదటి వర్గము శుభమయినదిగను, రెండవది అశుభమయినదిగను అగుచున్నది. మరల వృద్ధిచంద్రుని [శుక్లపక్ష చంద్రుని] పదునాలుగు మన్వంతరములుగ, వ్యుత్క్రమ గణనములో క్షీణచంద్రుని పదునాలుగు మన్వంతరములుగ గణింపవచ్చును. ఇవి మొదటి పదునాలుగు మన్వంతగములతో ఆనుగుణ్యమును నెరవుచున్నవి ఉదాహరణకు వృద్ధి చంద్రుని మొదటి మన్వంతరము [శుక్లప్రతిపత్తిథి], క్షీణచంద్రుని పదునాల్గవ మన్వంతరముతోడను [కృష్ణపక్ష చతుర్దశీతిథి తోడను]. చక్కని పోలికలు కలిగిఉండును. అటే

మైనప్పటికిని ఎనిమిదవ మన్వంతరము [అష్టమీ తిథి] పెద్ద పెద్ద మార్పులను, అల్లకల్లోలములను, ఉత్పాతములను సూచించును. మొదటి మన్వంతరమును [విస్పష్టముగా చెప్పవలెనన్న దీనికి ముందున్న మన్వంతరము-ఇది అమావాస్యతో అనుగుణ్యము కలది.], బ్రహ్మయొక్క ఉదయకాల మందుము. ఇది సృష్టి మేల్కాంచుటను సూచించును. [దీనిని కనుములిపి, మేల్కొనిన సృష్టి అని పేర్కొందుము.] పూర్ణిమకు అనుగుణమైన మన్వంతరమును మహాజ్యోతి అని పిలిచెదము. సృష్టిలో ఇది ఒక పెద్ద మేల్కొలుపు. ఈ విశ్లేషణ పద్ధతినే చాంద్రమాసములోని చంద్ర కళలకు అన్వయించగలము. శుభములయిన చంద్రకళలలో [శుక్లపక్ష శుభతిథులు] జన్మించిన జీవి అతి సులభముగా దివ్యమార్గమును బట్టి అభివృద్ధి గాంచగలడు. అశుభములయిన చంద్రకళలలో [కృష్ణ పక్ష అశుభ తిథులలో] జన్మించిన జాతకుని జీవితము ఒడుదుడుకులతో నిండి ఉండును. అట్టి ప్రత్యేక చంద్రకళకు సంబంధించిన మన్వంతరము పురాణములలో వర్ణింపబడినది. ఆ మన్వంతరమందు స్వామి అవతారమును వర్ణించు కథాభాగము కలదు. అశుభతిథు

నకు, పితృలోకమునకు మధ్యనున్న ముఖద్వారమే చంద్రుడు. అనగా చంద్రకారణ ద్వారమున, శరీరము వదిలి వెళ్ళిన జీవాత్మ తిరిగి జన్మ ఎత్తును అని అర్థము. చంద్రునకు అధిదేవుడు సోముడు. చంద్రుని ద్వారా సోముని కిరణము తన ప్రభావమును నెరవు చున్నది. దానిచే స్త్రీ గర్భధారణ చేయగలుగుచున్నది. ఆమె గర్భాశయమందున్న ప్రతి జీవాండము [ప్రతి జీవకణము] ఒక అమావాస్యను, ఒక పూర్ణిమను తనయందు ఇముడ్చుకొనుచున్నది. స్త్రీలలో రజోదర్శన కాలమును అమావాస్య అని పిలిచెదము. ఈ అమావాస్య నుండి పదునైదవ రోజును పూర్ణిమ అని పిలిచెదము. ఈ పూర్ణిమకు ముందు నాలుగురోజులు, తరువాత నాలుగురోజులు స్త్రీ గర్భధారణకు అనుకూలమయిన కాలము. పునర్జన్మ ఎత్తు జీవాత్మను అప్పుడు స్త్రీ తన గర్భకోశములో ఇముడ్చుకొనును. పూర్ణిమనాడు భూమి సూర్య, చంద్రుల మధ్య ఉండును. సూర్యుడు పితృకారకుడు. చంద్రుడు మాతృకారకుడు. పూర్ణిమ నాడు సూర్యకిరణము చంద్రునిపై పూర్తిగా పరావర్తనము చెంది భూమిచే గ్రహించబడును. ఇచ్చట సూర్యకిరణము పునర్జన్మ ఎత్తు

అప్పుడా జీవి సౌర సంవత్సర మార్గమును అనుసరించును. తదుపరి సంవత్సరములోని మూడు పాదముల ప్రమాణమున అభివృద్ధి గాంచును. [దీనిని మనము సుమారు 9 నెలలని లెక్కించెదము]. తదుపరి మిగిలిన పాదప్రమాణ కాలమును పూర్తిచేయుటకై జీవి ఈ భూమిపై అవతరించును. జీవి పుట్టిన మరుక్షణము నుండి మరల కాలప్రమాణములో మార్పు సంభవించును. మిగిలిన పాదములోని ప్రతిదినము ఒక మానవ సంవత్సరముగా పురోభివృద్ధి గాంచును. ఇది భూమిపై ఆ జీవియొక్క ఆయుర్దాయమును సూచించును. జన్మించిన తదుపరి 90 రోజులలో సంభవించు గ్రహవీక్షణలు, భావ వీక్షణలు అన్నియు 90 సంవత్సరముల కాలము పనిచేయుచునే ఉండును. ఈ ప్రమాణము దాటి జీవించగలిగిన జీవియెడల గ్రహ దృష్టుల, భావదృష్టుల స్పందనము అతనిపై ఏ మాత్రము ప్రభావము చూపక స్తంభించిపోవును. ఈ తొంబది సంవత్సరముల కాల ప్రమాణములో, శని రాశి చక్రమును 3 పర్యాయములు చుట్టి వచ్చును. ప్రతి పరిభ్రమణములో ఇతర గ్రహములు కూడ పురోగతి చెంది తమ ప్రభావములను భూమిపై నెరపును. శని

లందు ఆహారమును వర్జించి, కేవలము ద్రవరూపమున ఆహారము ోదనే గడుపవలెను. అమావాస్య, పూర్ణిమలు, వానికి ముందున్న తుర్దశీ తిథుల దినములందు పై విధముగనే గడుపవలెను. అప్పు తడు సిద్ధాసనమున కూర్చుండి ప్రాణాయామ, ధ్యానములను చరించవలెను. అంతేకాక ఆధ్యాత్మిక పథమునందు అమావాస్య, ూర్ణిమల ప్రాధాన్యమును సంపూర్ణముగా అధ్యయన మొనర్చ లెను. అతడు అమావాస్యను, పూర్ణిమగను; పూర్ణిమను మావాస్యగను ధ్యానించవలెను. తదుపరి వ్యాసమునందు ఈ ధానములోని సంపూర్ణ విశిష్టతను, అప్రదక్షిణ క్రమములోని చరణీయాంశములను వివరించి చెప్పెదము.

# 2. చంద్రకళల వైశిష్ట్యము

## [తిథుల ప్రాధాన్యము]

మన భూమి మానవుని స్థూలదేహమును [అనగా అన్నమయ కోశమును], చంద్రుడు మనోమయ కోశమును, సూర్యుడు అంతర్యామి ప్రజ్ఞను సూచించుచున్నారు. మనస్సు అంతర్యామి ప్రజ్ఞను [ఆనందమయ ప్రజ్ఞానుభూతిని] గ్రహించును. ఆ అనుభూతి తిరిగి మనస్సు నుండి ప్రతిబింబించి, భౌతిక జగత్తుపై మానవుని మనో వ్యాపారమువలె వ్యక్తమగుచున్నది. వృద్ధి కళాచంద్రుడు వృద్ధి అగుచున్న బాహ్యచైతన్య శక్తికి సంకేతము. ఇది మానవునిలో వర్తించు అంతర్యామి ప్రజ్ఞకు క్షీణకళ అనగా అతని ఆనందమయ కోశమునకు చీకటి రాత్రులని వ్యవహరింపవచ్చును. కనుక ఇది అంతఃప్రజ్ఞకు [Inner consciousness] అమావాస్య. అమావాస్య రోజున యోగవిద్యా సాధకుడు తన మనో వ్యాపారమును తనపై ప్రతిబింబించుచున్నట్లు చేయగలడు. అనగా తనలోని చంద్ర కిరణములను వెనుకకు మరలింపజేసి. దాని మూలస్థానమునకు

మనోమయ కోశములోని అయస్కాంత తరంగములపై సాధకునకు మంచి పట్టు లభించును. అధో ప్రజ్ఞా కేంద్రములు [Desire centres. కామ శరీరము-కోరికల పుట్ట] అన్నియు ఊర్ధ్వముఖములగును. ఈ శక్తి తరంగములన్నియు ఒకే ఒక సమాహార తరంగ రూపమెత్తి అతి సులభముగా ఊర్ధ్వముఖ పీడనమును కలిగించును. మొట్ట మొదట ఇతర తిథులందు [ప్రత్యేకముగా సూర్యచంద్రుల మధ్య 90 భాగల దూరమున్నప్పుడు ఏర్పడు చంద్రకళల తిథులు. అనగా శుక్ల సప్తమీతిథి, అష్టమీ తిథి, కృష్ణపక్ష సప్తమీతిథి, అష్టమీ తిథులందు] ధ్యాన నిమగ్నుడగుట వలన ఎట్టి యోగసిద్ధి కలుగదు. పూర్ణిమ, అమావాస్యలందు మనస్సును అంతర్యామి ప్రజ్ఞయందు లీనమొనర్చుటచే సాధకునకు క్రమముగా అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ కోశములపైఆధిపత్యమేర్పడును. అప్పుడతడు యందు అంతర్యామి అయిన సూర్యప్రజ్ఞను చేరుకొనగలడు. చంద్ర తన భ్రమణములకు [చంద్రచారలకు లేక చంద్రగమనములకు], జనన కాల సూర్యుని రాశి స్థితి [రవి లగ్నము] స్పందించును. ఈ సందర్భమున జననకాల సూర్యునితో చంద్ర యుతియు, లేక సమ

నుండియు "అంతః ప్రజ్ఞ యొక్క జన్మలగ్నము"ను సాధకుడు తన అనుభూతికి తెచ్చుకొనును. మాసచంద్రుడు జన్మలగ్నముతో యుతిని పొందు దినమును, సమసప్తక స్థితిని చెందు దినమును తన సాధనకు అనువైన కాలముగా ఎన్నుకొనవలెను. అంతటితో చంద్రుడు అతని జన్మలగ్నముపై తన ప్రభావమును నెరపజాలడు. ఇక తరువాత సాంవత్సరిక సూర్యుడు జన్మలగ్నముతో యుతిని చెందు దినమును, సమసప్తక స్థితిని చెందు దినమును తన ధ్యానమునకు అనుకూలమగు కాలముగా ఎన్నుకొనవలెను. అప్పుడు రవి కూడ అతని జన్మలగ్నముపై ప్రభావమును నెరపుస్థితి కోల్పోవును. అప్పటికి సాధకుడు తన జన్మలగ్నమును పురోగమింపజేయు దశను అందుకొనును. అనగా ఆధ్యాత్మిక పథముపై జన్మలగ్నము పురోగమించునని [Progress] అర్థము. ఇప్పుడు [Progressed Ascendent] యుతిని, సమసప్తకస్థితిని పొందు రెండు శుభదినములను ఎన్నుకొని ధ్యానసిద్ధి కొనసాగించవలెను. ఈ ధ్యానము సాగుచున్న కొలది కాలములోనే సూర్యుడీ లగ్నముపైకూడ తన ప్రభావమును కోల్పోవును. ఇప్పుడతడు తన జన్మలగ్నమును అప్రదక్షిణ క్రమములో

పాపరాశి పరివర్తన] బృహస్పతికి ఏర్పడినపుడు సాధకుడు పైవిధాన మును వర్జింపవలెను. అనగా బృహస్పతిచే సూచింపబడు యోగ చక్రమును వర్జించి, తన జాతకములో శుభసంబంధ మొందిన గ్రహముచే సూచించబడు చక్రమును [Yoga wheel] ఎన్నుకొన వలెను. ముఖ్యముగా తన జననకాల స్థితిచెందిన రాశియొక్క యోగచక్రమును, అంతేకాక, గోచార శనిచే సూచించబడు రాశికి సంబంధించిన చక్రమును [ప్రత్యేకముగా] వర్జించవలెను. ఈ విధానమును అనుసరించుటవలన సాధకుడు త్వరలో రాజయోగా నుష్ఠానపరుడైన గురువుగారికి కైవసమగును. ఇక నంతటితో తన స్వంత యోగసాధనా పద్ధతిని ఆపివేసి, తన గురువు ఆదేశించు యోగవిధానమును అవలంబించవలెను. ఇంతవరకు అనతికాలము లోనే సంతృప్తికరములైన ఫలితములను గమనించుటకు, పైన నుడివిన యోగసాధన చేయవలసి ఉండును. ఈ సాధనాకాలమునందు అతడు తన ఆహారమును నియమించుకొనవలెను. ఆహార పరిమాణ మును తగ్గించి, ఆధ్యాత్మిక స్వభావమును పెంచు ఆహారమునే

# 3. ఆచరణ మార్గము

## [సాధన మార్గము]

ఆధ్యాత్మిక సాధనా మార్గము అత్యున్నత దివ్యపథమునకు చెందినట్టిది ఇందులో మొదటి మెట్లు ఎక్కుట చాలకష్టము. చివరి మెట్లు ఎక్కవచ్చుట సులభముగనే ఉండును. సాధకుడు మొట్ట మొదటిగా ఒక బృందముతో సంబంధము నేర్పరచుకొనవలెను. దానికి ముందుగా, అతడు సాధనామార్గమునకు సంబంధించిన గ్రంథపఠన మొనర్చుట మిక్కిలి అవసరము. తన సహచరుల నిత్య కార్యక్రమములో అతనికి దివ్యసంబంధము ఏర్పడవలెను. అది దైవ దత్త జ్ఞానానుసంధానములో ముడివడిన సంబంధము. తరువాత ఆ సాధకుడు తన బృంద ప్రజ్ఞామూలమునుండి, స్పష్టమయిన దివ్యాదేశములను గ్రహించగలడు. ఏ ఆధ్యాత్మిక సాధనయైననూ మొదలు పెట్టిన కొన్ని నెలలలోపుననే, సాధకుని జీవితమునందు ఒకానొక అల్లకల్లోలస్థితి దర్శనీయమగును. అనుకోనని అడ్డంకులు, ప్రదేశపు మారును, పరిసరము మారును. తన నమ్మకములోని ఒడిదుడుకులు

ప్రయత్నించకూడదు. తెచ్చికోలు ధైర్యము అసలు పనికిరాదు. మనస్సునకు సంపూర్ణ సాత్త్వికస్థితి ఏర్పడవలెను. ఆ మనస్సు ప్రతి సన్నివేశమును తేలికగా భావించుట నేర్చికొనవలెను. ఇతరులకు సేవచేయుటలోని అవకాశములను, బరువుబాధ్యతలను మోయుట- పీసికి తన సంసిద్ధతను వ్యక్తపరచవలెను. ఇతరుల కోర్కెలను నెర వేర్చుట అనునది సేవాతత్పరత కాదు. తన సహచరులకు, తన కోటివారికి ఏది ఆవశ్యకమో దానిని నెరవేర్చుటయే పవిత్రసేవా పరాయణత్వము. ఈ విషయమున, అతి సున్నితమైన వివేచనాశక్తి అవసరమై ఉన్నది. ఈ సందర్భమున సాధకుడు యోగసాధన మొనర్చుటకు జ్యోతిశ్శాస్త్ర సంబంధమైన తాళపుచెవి మిక్కిలిగా ఉపయోగపడుచున్నది. ఇందు మొదటిమెట్టు సౌర-చంద్ర సంబంధ మైన తాళపు చెవి.

సౌర-చంద్రగమనము ననుసరించి సాధకుడు తనకు అనుకూల సమయము ఎప్పుడు, అననుకూలసమయము ఎప్పుడు అగునని తెలిసి కొనవలెను. తన ఉన్నత దివ్యస్పందనములను పెంపొందింప జేసికొను టకు ఆ సమయములను ఉపయోగించుకొనవలెను. తన అథఃప్రకృతికి

పైభాగమునందు తేలియాడుచుండును. చంద్రకళలలో ప్రతి 7 తిథులకు యోగసాధనా విషయమున ముహూర్తమేర్పడుచున్నది. దానిని చంద్రగమన పాదము అని అందుము. ప్రతి పాదమునందును సాధకుని జీవితధోరణిలో మార్పు కనబడుచుండును. అతని మానసిక స్థితియందు, గృహసంబంధములైన విషయములందు సామాజిక విషయమునందు, ఉద్యోగ పరిస్థితియందు క్రమపద్ధతిలో ఈ మార్పులు కనబడుచుండును. ఏవ్యక్తిఅయినను అమావాస్యనుండి పై జీవనాంగములకు చెందిన దేనియందైనను చురుకుగా పాల్గొను చుండును. అతని దైనందిన నిత్యజీవితములో ఒకానొక క్రమ భంగము జరుగును. అది ఎప్పుడు మొదలగునో సాధకుడు తెలిసి కొనవలెను. ఆ దినమునుండి 7 రోజులలో (దినములలో) ఒక కొత్త ధోరణి మొదలగును. సాధకుడు ఆ ధోరణిని అనుసరించవలెను. క్రమముగా 4 పాదములకు సంబంధించిన ప్రభావమును, తనకు అనుకూలముగా మలచుకొని క్రమక్రమముగా దానిని అర్థము చేసి కొనవలెను. తరువాత సాధకుడు పైనుడివిన ఒడుదుడుకుల విషయ జాలమును తన కైవసమొనర్చుకొనును. అవి స్వాయత్తములయిన

చంద్రునితో పీతూణనెరవుచున్న గ్రహము ఆ సాధకుడెదుర్కొను సన్నివేశముల స్వభావమును నిర్ణయించి చెప్పును. కనుక ఆగ్రహమునకు సంబంధించిన వ్యక్తులుగాని, గ్రంథములుగాని సన్నివేశములుగాని ఆసాధకునకు వానియంతట అవియే సాన్నిధ్యమొసగును. అశుభఫలితము పైదానికి వ్యతిరేకముగా ఉండును. శుభఫలితము సాధకునకు చేయూతనిచ్చును. అశుభఫలితము అతని ఆధ్యాత్మిక గతికి అవరోధమును కలిగించును. అనుకూలములయిన ఉపవిభాగ శుభసమయములందు, సాధకుడు ధ్యానముద్వారా, ప్రాణాయామముద్వారా, తనవ్యక్తిగతఆకర్షణశక్తిని పెంపొందించుకొనుటకు ప్రయత్నించవలెను. అశుభకాలమైనచో సాధకుడుతనపరిసరములతో ఉక్కిరిబిక్కిరియగుట, మనసుద్వారా జరుగకూడదు. ప్రాణాయామములో సమానస్థితిని పొందుట మూలమున తనను చుట్టుముట్టిన శక్తి స్పందనములను సాత్వికీకరణ మొనర్చుటకు సాధకుడు ప్రయత్నించవలెను. విరామమెరుగని నెమ్మదితనము, ఓర్పు సాధకునకు మిక్కిలి అవసరము. తనను గజిబిజి ఒనర్చు శక్తి స్పందనములను అతడు అంగగొట్టకూడదు. ఏ సన్నివేశమునైనను తేలికగా చూచుట

వరకు రెండవపాదము. సూర్యాస్తమయము నుండి అర్ధరాత్రమువరకు మూడవపాదము. అర్ధరాత్రము నుండి మరల సూర్యోదయము వరకు నాలుగవపాదము. ఈ నాలుగుపాదములలో అనుకూలములు కొన్ని, అననుకూలములు కొన్ని. [గణితశాస్త్రమున మనకు ఒక రేఖా గణిత సత్యము తెలియుచున్నది. రెండు సరళరేఖలు ఒకదానికొకటి ఖండించుకొనినపుడు ఏర్పడు శీర్షాభిముఖకోణములు సమానముగా ఉండును. ఈ సత్యమునసుసరించి దినప్రమాణములోని నాల్గుమూల బిందువులను ఎదురెదురుగా కలిపినపుడు రెండు ఖండితరేఖలు కలిగిన శిలువ ఆకృతి ఒకటి ఏర్పడుచుండును]. పైగణితసూత్రము ననుసరించి, ఏదినమందైననూ రెండు శుభసన్నివేశములు, రెండు అశుభ సన్నివేశములు కలుగుచున్నవని మనకు తెలిసిది అగుచున్నది. ఇది రేఖాగణిత సంబంధమైన ఆనుగుణ్య సూత్రసమన్వయము. మొదటిపాదమునకు చెందిన ఆరుగంటల కాలప్రమాణములో సాధకునకు కొంతమంది వ్యక్తులుగాని, కొన్ని సన్నివేశములుగాని తటస్థపడుచు జరుగును. ఆ సందర్భమున అతనిలో

## ౪. కర్మఫలము - ప్రారబ్ధము

ఆధ్యాత్మిక సాధనలో ఇమిడిన సమస్త విధానమునకు పైన మనము ప్రారంభదశను గూర్చి ముచ్చటించితిమి. అందు మొదటి దశ కర్మఫలానుభవములను సాత్వికీకరణ మొనర్చుటలో ఇమిడి ఉన్నది. తద్ద్వారమున, సాధకుడు సమస్థితిని పొందగలడు. ఏసాధకునకైననూ పూర్వకర్మలోని ఎగుడుదిగుడులు కనబడును. అవి తన మనస్సులోని ఎగుడుదిగుడులుగా వ్యక్తములగుచుండును. అంతియే కాక తనవ్యక్తిత్వములోని, తనస్వభావములోని అసమానతలుగా దర్శింపబడుచున్నవి. స్వభావమనగా నేమి? ఒక వ్యక్తి తన పరిసరములకు, అవి కలిగించు ప్రభావములకు స్పందనము చెందును. ఆ స్పందనము, తన అభ్యాసశీలత్వమువలననూ, పూర్వకర్మానుభవమువలననూ, వ్యక్తీకరించబడును. దానినే మనము మానవస్వభావము అని పిలుచుచున్నాము. ఈ స్పందన క్రమమే అతని భవిష్యత్కర్మయొక్క ఆధారపీఠముగా రూపొందుచున్నది. సాధనలో తానువేయు ప్రతిఅడుగు ఒక దిద్దుబాటుగా ఉపయుక్తమగును. ఆ విధముగా తన స్వభావమును తీర్చి

భాగల రూపమున మనకు దర్శనీయమగును. అది ఆ జాతకుని జన్మ చక్రముననుసరించి ఉండును. ఈ వర్తనములు ఆ వ్యక్తి జీవితములో గ్రహచారలననుసరించి మరల మరల మొలకెత్తుటకు ప్రయత్నించును. గ్రహగతులు అధఃప్రజ్ఞయందున్న [పశుమానవుని] మానవుని స్వభావముపై విస్పష్టమైన ప్రభావమును చూపును. ఆ ప్రభావముయొక్క తీవ్రత త్వరలో పట్టుతప్పి పోవును. అది ఆ ప్రభావముయొక్క పునరావృత చర్యననుసరించి జరుగుచున్నది. గ్రహముల మొదటి చక్రభ్రమణములో జాతకుని ఆరోగ్యము ప్రభావితమగును. అప్పుడతడు ఆహారనియమమును అనుభూతికి తెచ్చుకొనును. మందగ్రహవిషయములలో ఈ అనుభూతి ఎక్కువ కాలము కొనసాగును. గ్రహచారల ప్రభావము త్వరగానే కనుమరుగగును. అది ఆ వ్యక్తి ఆధ్యాత్మిక సాధన చేయుచున్నప్పుడు మాత్రమే జరుగును. ఇక గ్రహముల పురోగమనములోని ప్రభావము ఒక్కటే మిగిలియున్నది. [Progression of the Horoscope] ఇచ్చట గ్రహగమనము ఆ సాధకునిపై పడును. ఇది చైతన్యసమన్వితమైన అతని మనస్సుపై పడును. అతడు ఆధ్యాత్మికసాధనా తర్ప

1. పురోగమించు గ్రహములు, ఇతర గ్రహములతో ఏర్ప రచు వీక్షణ.

2. గ్రహములు భావములతో ఏర్పరుచు వీక్షణలు.

3. పురోగమన జాతకములోని భావములతో జననకాల గ్రహములు రూపొందించు వీక్షణలు.

పైన ఇచ్చిన గ్రహమునసనుసరించి గ్రహప్రభావముల లోతు మనకు తెలియును. ఒక్కొక్కస్థాయి ననుసరించి గ్రహప్రభావములు ఎంతలోతుగా పాదుకొనిఉన్నవో, మనకు అవగతమగును. మొదట చెప్పిన గ్రహవీక్షణలు ప్రాణమయకోశముపై తమ ప్రభావమును నెరపును. రెండవరకమునకు చెందిన వీక్షణలు కాంతిమయ సూక్ష్మ శరీరముపై [Astral Body] తమ ప్రభావమును చూపును. మూడవది మనోమయ కోశముపై తమ ప్రభావమును నెరపుచున్నవి. ఈ మూడురకములకు చెందిన శక్తులు పూర్తిగా సాత్వికీకరణ మొందిన చో సాధకునిచే సాధించబడిన వ్యక్తిత్వము అంతమొందును. అతని హోదా, ఉద్యోగము, పరువు, ప్రతిష్ఠ— ఇవి అన్నియు తమ పట్టునువీడి జారిపోవును. అపుడు మానవుడు మొట్టమొదటగా

చుండును. ఈ స్థాయినుండి అతని జాతకచక్రము అప్రదక్షిణ క్రమములో కొనసాగి, ఆ క్రమములోనే గ్రహప్రభావములకు స్పందించుచుండును. తన జననకాల చంద్రుడు, మరియు, సూర్యుడు క్రమక్రమముగా కనుమరుగగుదురు. పురోగమన పద్ధతిలో ఆ గ్రహ ప్రభావములు తమ తమ ప్రభావములను కోల్పోవును. దేవమాన పద్ధతిలో అతని జన్మలగ్నము పురోగమించును. అట్లే దశమభావము కూడ పురోగమించును. వాసిని అప్రదక్షిణ క్రమములో పరిగణించి నపుడు, వాని ప్రభావము బృందస్థాయిపై ఎంతవరకు ప్రసరించునో మనము తెలిసికోగలము.

## [illegible]

అధోస్థాయి యందు తన ప్రజ్ఞను నిలుపగల్గిన మానవుడు [కేవలము అన్నమయకోశము వరకే పరిమితమైన ప్రజ్ఞాస్థాయి కలిగినవాడు] క్రమముతప్పిన తన జీవితమార్గమును అనుభూతికి తెచ్చుకొనును. తన జాతకచక్రమునకు సంబంధించిన ప్రతి ప్రభావమునకు అతడు గజిబిజిగా స్పందించుచుండును. ఈ క్రింది ఉదహరించిన సత్యములను పరికించినచో కారణములు మనకు అవగతము లగును.

1. అధోస్థాయియందున్న మానవుని [అనగా తన ఇల్లు, తన భార్య, తన బిడ్డలు, తన తిండితిప్పలు, తన బంధుమిత్రులు ఇంత వరకే పరిమితమై కుంచించుకుపోయిన మానవుడు. అతనిది చీకటి బ్రతుకు [జాతకచక్రములో, ద్వాదశ స్థానములు క్రమగతికి విరుద్ధముగా గుర్తింపబడుచున్నవి. వానిని కనిపెట్టుట మిక్కిలి కష్టము. జ్యోతిషవేత్తలు ద్వాదశభావములను గుణించి భావచక్రమును ఏర్పరిచెదరు. ఆ భావచక్రము ఇతని సందర్భమున క్రమమయిన

ఈ స్పందనములే అతని పూర్వగ్రస్తములయిన పశుప్రవృత్తులుగను [instincts], ఉద్వేగములుగను, ప్రవర్తనముగను వ్యక్తపడును. ఇది అంతయు ఆ దిగువశక్త్యులలో జరుగునాటకము.

2. చదువుసంధ్యలు నేర్చిన సామాన్య మానవుడుండును. అతడు క్రమశిక్షణను పొందును. అది నాగరిక జీవితమును కొనసాగించుటవరకే పనికివచ్చును. అటువంటి వాని జాతకములో పైన చెప్పబడిన పన్నెండు కేంద్రబిందువులు, క్రమమయిన ద్వాదశ భావములుగా గణన చేయబడును. అవి అతని జన్మలగ్నము నుండి లెక్కవేయుబడుచున్నవి. మరల అవి మూడుజతల భావములుగా ఈ సందర్భమున వర్గీకరించబడుచున్నవి.

a) చరభావములకు చెందిన మొదటి చతుర్భుజాత్మక చక్రము :— అనగా లగ్నభావము, చతుర్థభావము, సప్తమభావము, దశమభావము, వీటితో ఏర్పడు "శిలువ" చతుర్భుజాత్మక చిత్రమే పైన ఉదహరించిన చిత్రము. అనగా లగ్నభావము, సప్తమభావము, కలుపగా ఒక సరళరేఖ, అట్లే చతుర్థ, దశమభావములను కలుపగా

ఎట్లు ప్రవర్తించునో తెలియజేయును. ఆస్తిపాస్తులను కూడదీయు టలో అతడెట్లు మెలగునో ఈ భావచిత్రము మనకు తెలివిడి కలుగ జేయును. [అనగా కూడు, గుడ్డ, తలదాచుకొను ఇల్లు, కూడబెట్టు కొను ఆస్తిపాస్తులు, మొదలగు వానిపై ఈ చిత్రముయొక్క ప్రభావము మనకు అవగతమగునట్లు చేయును. ఈ చిత్రద్వారమున ఆ జాతకునియొక్క జీవనసరళి మనకు తెలివిడియగుచున్నది.]

c) తరువాత ద్విస్వభావ చిత్రము. దీనియందు తృతీయ భావము, షష్ఠభావము, నవమభావము, ద్వాదశభావము, ఇమిడి ఉన్నవి. ఇవి ఆ జాతకునియొక్క ధర్మనిర్వహణ సామర్థ్యము, ఓర్పు, నెమ్మదితనము, చట్టముయెడ విధేయత, ఉన్నతభావ పరంపరలను స్వీకరించుట, పుస్తకపఠనము, జీవితముయొక్క ఉన్నత పార్శ్వము కొరకు అతని అభిలాషను తెలియజేయుచున్నది.

8) ఇక మూడవదశను పరికించుదుము. ఇచ్చట మానవుడు తన సంపూర్ణ వ్యక్తిత్వమును దర్శించును. ప్రాపంచిక జీవితములోని ఉన్నత పార్శ్వమునకు అతడు స్పందించుట మొదలుపెట్టును. ఈ

నుండియే ప్రారంభించెదరు. రెండవదశలోని ద్వాదశ భావప్రభావ ములు క్రమముగా కనుపడుగును. భావముల స్థానములో రాశులు తమ ప్రభావమును చూపును. రాశుల ద్వారముననే గ్రహములు వర్తించును. అటువంటి మానవునకు [లేక జాతకునకు] మేషము నుండి భావములను లెక్కించవలెను. అప్పుడే మనకు సంతృప్తికరమైన ఫలితములు లభించును. మరల రాశులు మూడు విభాగములుగా వర్గీకరింపబడుచున్నవి.

1. చరరాశుల చతుర్భుజాత్మక చిత్రము. దీనియందు మేషము, కర్కాటకము, తుల, మకరరాశులు ఉండును.

2. రెండవది స్థిరరాశుల సంకేతచిత్రము ఈ చిత్రమునందు వృషభము, సింహము, వృశ్చికము, కుంభరాశులుండును.

3. ఇది ద్విస్వభావ చిత్రము. దీనిలో మిథునము, కన్య, ధనుస్సు, మీనము అనురాశులుండును.

ఈ మూడువర్గములు ఆ జాతకునియందు వరుసగా భౌతిక, ఆధ్యాత్మిక, మానసిక పార్శ్వములను వెల్లడించును. ఆ పార్శ్వము లకు సంబంధించిన సమస్యలుకూడ దర్శనీయములై జాతకుడు ఎట్లు

సమతూకముగా ప్రచోదించును. ఇట్టి సమస్థితిని గుర్తించుట క్రమ క్రమముగా అతనియందు తులారాశితత్వము నెలకొల్పునట్లు చేయును. పురోగమన ప్రభావములను ఇది తటస్థీకరించును. అప్పుడు చక్రభ్రమణము అప్రదక్షిణ క్రమములో తిరుగుట ఆగిపోవును. తదనంతరము సాధకుడు నాల్గవదశకు చేరును.

4. ఈ నాల్గవదశయందు సాధకునిలో బృందావన ప్రజ్ఞ వెలుగొందును. అంతట అతడు ఆత్మానుసంధాన మూలమున యోగసాధనా క్రమమునందలి రహస్యస్థితికి కొనసపోబడును. మరల ఇంకొక తడవ అతని జన్మలగ్నము ప్రాముఖ్యమును సంతరించు కొనును. సాధకుడు తన జన్మలగ్నమునుండి లెక్కించబడిన ద్వాదశ, ఏకాదశ, దశమరాశులకు సంబంధించిన అనుభూతులను తనయందు వికసింపజేసికొనును. ఈ స్థితి కొనసాగునపుడు అతడు తన పూర్వ జన్మలోని అనుభవములను తిరిగిపొందును. అది పన్నెండవ రాశి మూలమున జరుగును. పన్నెండవ భావమునందు మీనరాశి లక్షణములు ముద్రితములై భద్రపరుపబడియుండును. అవి పూర్వ జన్మల చిహ్నములై ఉండును. సాధకుని ప్రజ్ఞయందు లోన ఒక

గ్రుడ్డిబిడ్డడు". దీనికి కారణమిది. అతడింకను బాహ్యాభ్యంతర జగత్తుల మధ్యనున్న ముఖద్వారమును తన స్వాయత్తము చేసికొన లేదు. అతడింకను బాహ్యసాంసారిక జగత్తునందే బ్రతుకుచున్నాడు. దృశ్యమాన విషయజాలమంతయు యోగికి చీకటివంటిది. ఈ దశ వరకు అతడు మూడు దివ్యప్రచోదనములను గ్రహించును. తనకంటె పెద్దవారైన అంతేవాసుల నుండి అవి లభించును. ఇక నవమభావ మధ్య సంధి ఉన్నది. అచ్చట ఉన్నత దివ్యశక్త్యకు చెందిన మొదటి ప్రచోదనము గ్రహించును. అతడు ఒక నిర్మాణదక్షుడుగా పరిగణింపబడును. ఎందుకనగా అంతఃకరణ నిర్మాణక్రియను అతనికి అప్పజెప్పిరి. ఇక అష్టమభావము అతని అంతఃకరణను తన ఆధిపత్యము క్రిందకు తెచ్చుకొనును. అతని జన్మలగ్నము అష్టమ భావముగుండా అతిక్రమించి, సప్తమ భావమునందు ప్రవేశించును. అప్పటికి అంతఃకరణ నిర్మాణము పూర్తి అగును. ఇప్పుడు నూత్న మానవుని జన్మ ఆవిర్భవించినది. అనగా అతని జన్మలగ్న స్ఫుట భాగలు సప్తమభాగల గుండా పయనించి ఏడవరాశికి చేరును. ఇప్పటి వరకు అతని కన్నులుకప్పిన మాయ తొలగిపోవును. ఈ సాంసారిక

యానము కొనసాగి బ్రహ్మయొక్క అహోరాత్ర ప్రమాణకాలము వైపు అతని ప్రయాణము కొనసాగును. దీనియందు రెండుదశలున్నవి.

1) ఆయుర్దాయ రహస్యములన్నియూ, అహఃప్రమాణ కాలమునందు దాగియున్నవి. అది రాశిచక్రములోని రాశులయందు లేదు. అతని జన్మకాలమునుండి మొదలిడి ఆరుగంటల కాలప్రమాణమును గ్రహించినచో మనకు ఉన్నత గురుపరంపరల అనుసంధాన చిత్రము సమస్తము దర్శనీయమగును. గ్రహములను స్తంభన మొనర్చినచో, భూమియొక్క అక్షము ఆరుగంటల కాలములో 90 భాగల దూరము పరిభ్రమించును. ఈ సమయమునందు అతడు తన కాళ్ళపై తాను నిటారుగా నిలబడెనని చెప్పబడును. అతని జన్మలగ్నము దశమభావమును చేరుకొనును. ఇది ఆరుగంటలకాలములో జరుగుచున్న ఒక పరిణామప్రక్రియ. అప్పుడు జన్మలగ్నమును, భావములను సంవత్సరమునకు ఒక భాగచొప్పున పురోగమింపజేయుము. ఈ పద్ధతిలో కొన్ని వీక్షణలు రూపొందును. అవి ఆ కాలములో అతని జీవితసన్నివేశములను అధ్యయనము చేయు

గురుముఖమున గురుపరంపరల ఉన్నతప్రజ్ఞలు అందించిన దివ్యాజ్ఞలు. దీనివలన తరువాత దశను అందుకొను అర్హత ఆ సాధకునిలో పెంపొందగలదు. ఇపుడు మొదటి పురోగమనము పనిచేయజాలదు. అది విఫలమగును. చక్రభ్రమణదిశ అప్రదక్షిణముగా కొనసాగును. కాని యోగసాధనా పద్ధతిమాత్రము పైవిధముగనే ఉండును. జననకాల గ్రహములను స్తంభింపచేసి, జన్మలగ్నమును వ్యుత్క్రమదిశలో సంవత్సరమునకు ఒక భాగచొప్పున పురోగమింప జేయవలెను. అపుడు సాధకుని చేతలన్నియు గుర్తించవచ్చును. అతని విధ్యుక్తధర్మముల స్వభావముకూడ తెలివిడియగును.

ఇక తరువాతి దశయున్నది. ఇది ఆ సాధకుని అంతేవాసిత్వములోని మూడవదశ. దీనియందు చివరిమూడు దివ్యప్రచోదనములు ఇమిడిఉండును. అపుడు సాధకుడు సహస్రార కక్ష్యవరకు ఎదుగును. ఈ సందర్భమున శంబళకేంద్రముతో సూటిగా అతనికి సంబంధము ఏర్పడును. దీనితో అతని జాతకచక్ర పరిశీలన, మరియు దాని ప్రభావము అంతమగుచున్నవి. అపుడు అతడు భూగ్రహము

లన్నియు 'ఏలెన్‌లియో' అను జ్యోతిషవేత్త కూరుచించిన "Progressed Horoscope" అను గ్రంథమునందు వివరించియున్నాడు. కాని దానియందు అప్రదక్షిణ క్రమములో ఒక జాతకచక్రమును పరిశీలించు పద్ధతి వివరించబడలేదు. ఈ వ్యుత్క్రమ పద్ధతిలోని రహస్యమును పరమగురువులు మొదటిసారిగా ఆంగ్లభాషయందు అనుగ్రహించి ఉన్నారు. వారు తమ వాహికగా ఏలిస్. ఏ. బెయిలీని ఎన్నుకొనిరి. ప్రథమమున పరాశరమహర్షి దీనిని మనకు అనుగ్రహించినారు. ఏలిస్. ఏ. బెయిలీ ద్వారా టిబెట్ పరమగురువు ఈ పద్ధతిలో రహస్యములను సంపూర్ణముగా మనకు అందించినారు.

# 6. గ్రహస్పందనముల మూలమున యోగశిక్షణ

ఒక కాలక్రమానుగతిని అనుసరించి ఉన్నత దివ్యస్పందనములు మనలను ప్రభావితులను చేయును. వానికి అనుగుణ్యముగా మనము స్పందించవలెను. ప్రతిదినము ఈ దివ్యస్పందనములు మన వద్దకు ప్రయాణించివచ్చును. ఈ దివ్యయానము మన జన్మలగ్నము యొక్క పరిభ్రమణ ప్రభావద్వారమున జరుగుచుండును. అప్పుడు దినప్రమాణములోని నాలుగు మూలబిందువులను ఆ దివ్యస్పందనములు స్పృశించుచుండును. అంతేకాక ప్రతిదినము చంద్రుడు ప్రతి రాశిని అతిక్రమించుచు, కొన్ని స్పందనములను కలుగజేయును. ఇతర గ్రహములుకూడ వారమునకు, నెలకు, సంవత్సరమునకు తమ తమ స్పందన ప్రభావములను ప్రదర్శించుచుండును. సంవత్సరమునకు ఒకసారి లేక రెండు సంవత్సరములకు ఒకసారి లేక మూడు సంవత్సరములకొకసారి—ఇట్లు అనేక పర్యాయములు అత్యున్నతములయిన,

అనుగ్రహించుచున్నాడు. ఉన్నత నభోమూర్తులయిన ఈ బృహస్పతిగాని, శనైశ్చరుడుగాని, వరుణుడుగాని, ఇంద్రుడుగాని, మన జన్మకాల సూర్యుని, చంద్రుని, జన్మలగ్నమును అతిక్రమించుచు ఈ గొప్ప అవకాశమును మనకు అనుగ్రహించుచున్నారు. అనగా రవిచంద్ర జన్మలగ్నములతో ఆ గ్రహమూర్తులు సమాగమము చెందునపుడుగాని, 90 భాగల దూరమున ఉన్నప్పుడుగాని, సమసప్తక మందున్నప్పుడుగాని, $60^0$ శుభదృష్టిని ఏర్పరచునపుడు గాని, లేక $120^0$ సంపూర్ణ శుభ దృష్టిని కలిగినప్పుడుగాని పైన నుడివిన ఉన్నత దివ్యాశయములు మనకు అనుగ్రహించబడుచున్నవి. పైన చెప్పబడిన గ్రహదృష్టులలో $90^0$ వీక్షణ లేక సమసప్తక స్థితి ($180^0$) పాపవీక్షణలుగా పరిగణింపబడుచున్నవి. సామాన్యమానవుని పూర్వకర్మల పాపఫలితమును ఆ వీక్షణలు చోదనచేయును. ఇది ఏ రెండుగ్రహముల మధ్యనైనను జరుగవచ్చును. పాపగ్రహముల యుతి పాపఫలితముల నిచ్చుననియు, శుభగ్రహ యుతి శుభఫలదాయిని అనియు చెప్పుచున్నారు. ఇవి కూడ పూర్వజన్మలోని పుణ్యపాపఫలములకు అంకురార్పణ

అనుకూలస్పందనలు కలిగినపుడు మన ఆధ్యాత్మికశక్తి పురోగమించును. అననుకూల స్పందనములు కలిగినపుడు మనము ఈ సాంసారిక జగత్తువలన ఏర్పడిన భావసంఘర్షణలోని వైరుధ్యములను సాత్వికీకరణ మొనర్చుసాధన చేయవలెను. ఈ 24 దినముల ప్రమాణములో మనకు అనుకూలమయిన వ్యక్తుల సాన్నిధ్యము లభించును. మనస్సునందు దివ్యభావములు అంకురించును. ఉత్తమ గ్రంథపఠన మొనర్చుటకు మంచి అవకాశములు లభించును. ఇది అంతయు మన ఆధ్యాత్మిక సాధనలోని ప్రాథమిక సన్నివేశపరంపరలను సూచించును. అంతేకాక ఆ సాధకుని ఉత్సాహపూరితుని చేయును. సదవకాశమును జారవిడువకూడదు. దానినుండి సాధ్యమయినంత ఎక్కువ సత్ఫలితములను పొందుటకు ప్రయత్నించవలెను. అనుకూలకాలము తటస్థించినపుడు దానిని సాధకుడు వ్యర్థము చేయగూడదు. అట్టి కాలమున అతడు కాలుమీదకాలు వేసికొని హాయిని అనుభవించగలడు. అట్లు చేయరాదు. అట్లు చేసినచో పూర్వకర్మలోని పుణ్యఫలమంతయు బుగ్గిపాలగును. కనుక మంచి అవకాశమును జారవిడువక దానిని సత్కర్మాచరణకు వినియోగించవలెను. అననుకూల

ప్రదర్శించవలెను. అతడు తనకు తటస్థపడిన అననుకూల పరిస్థితులను సాత్వికీకరణమొనర్చి ఆధ్యాత్మికముగా తాను పెరుగవలెను.

ఆధ్యాత్మిక జీవనములోని ప్రాథమిక దశయందు సాధకునకు మొదట ఒక అశుభము కలుగును. తరువాత ఒక శుభము కలుగును. కనుక సాధకుడు ఆ దశలో దీనిని గ్రహించి ఆలోచించవలెనని మేము సలహా ఇచ్చుచున్నాము. ఏ సన్నివేశము జరిగిననూ, అతడు ఆశను విడువకూడదు. కొంత పురోగమించిన తరువాత ప్రతి అశుభము తరువాత ఒక శుభసన్నివేశము ప్రాప్తించునని గుర్తించు కొని, తన సాధనను కొనసాగించవలెను. కనుక అనుకూలకాలములో ఎక్కువ లాభమును పొందుటకు సాధకుడు ప్రయత్నించవలెను. తన జీవితమునందు కలుగు ఏ మార్పును చూచినను, అతడు భయపడకూడదు. అశుభస్పందనములని పిలువబడు శక్తులమూలమున మార్పులు సంభవించును. మార్పు అనునది ఒక అవకాశ వంటిది. ఆధ్యాత్మిక పురోభివృద్ధికి అది ఒక సూత్నావకాశము. ప్రదేశపుమార్పు, వృత్తిమార్పు, పరిసరములమార్పు, తనను పరి వేష్టించిన వ్యక్తుల సంభావములమార్పు ఇవి అన్నియు నూత్నాను

సహనశీలము, దానగుణము, సేవాపరాయణత్వము వీనిని సాధకుడు ఆచరించవలెను. అతని పూర్వజన్మలోని పాపకర్మానుభవములను సాత్వికీకరణమును ఒనర్చుటకు, పైన ఉదహరించిన లక్షణములే అతనికి ముఖ్య సాధనములగుచున్నవి. ఇతరులనుండి దేనినైనను ఆశించుట, భావిలో మంచి జరుగవలెనని మనసా ఎదురు చూచుట— ఇది యోగసాధన నిష్ఫలమగుటకు కారణములగును. సాధకునిలో నిరాశ చోటుచేసికొనును. అమగడుగునకు ఆటంకములు కలుగుచుండును. హృదయపూర్వకముగా ఇది మంచిది అని తోచినపుడు సాధకుడు ఆ పనిని నిర్వర్తించవలెను. కోరకుండవచ్చిన దానిని అతడు స్వీకరించవలెను. ఒక్కొక్కప్పుడు తనకు అసౌకర్యము కలిగించు పనులను చేయవలసివచ్చును. తనకు దుఃఖమును కలిగించు విధులను నిర్వర్తించవలసి వచ్చును. వానిని అతడు తప్పించుకొనకూడదు. తన భవితవ్యమునుగాని, ఇతరుల భవితవ్యమును గురించిగాని తెలిసికొనుటకు ప్రయత్నించుట అతడు మానవలెను. తన భవితవ్యము తనచేతనే రూపుదిద్దుకొనబడునని అతడు జ్ఞప్తియుందుంచుకొనవలెను. లేక ఒక రూపకల్పనాధి దేవతయే తన భవితవ్యమునకు రూపురేఖలు దిద్దునని అతడు గ్రహించవలెను.

యందు తమ విధిని నిర్వర్తించుచున్న అత్యున్నత దేవతాశక్తుల యొక్కయు, భూతభవిష్యద్వర్తమానములను మాత్రమే జ్యోతిశ్శాస్త్రము మనకు అనుగ్రహించును. ప్రకృతి గర్భమందు కొన్ని రహస్యకారకత్వములు దాగియున్నవి. ప్రకృతి వానిని తన గర్భమునందే దాచుకొనును. ఆ కారకత్వములు ఒకానొక దివ్యోన్నత ప్రణాళికకు అనుబంధములుగా వర్తించును. వానిని విశ్లేషించి వివరణములను తెలిసికొన ప్రయత్నించు మానవునకు ఎల్లవేళల వైవిధ్యమే దర్శనమగును. అనిశ్చితత్వమే ఎల్లవేళల కనబడును. ఈ భువిపై వర్ధిల్లుచున్న మానవుడు కేవలము అల్పజీవి. అతని మేధకు మరుగుజ్జుతనము ఎక్కువగా ఉండును. కనుక ప్రకృతి గర్భమందు దాగి ప్రాధాన్యము వహించుచున్నవాని, జీవన వివరణములను అతడు విశదీకరించును. కాని ఆ వివరణముల అంతర్యము మాత్రము అతనికి తెలివిడికాదు. ఫలనన విశ్లేషణాత్మకమైన అతని మేధకు మరుగుజ్జు తనముండుటయే కారణము.

భౌతికతత్త్వపై ఒక మంచి సన్నివేశము జరుగునని ఒక దైవజ్ఞుడు జోస్యము పలికెనని అనుకొనుము. అపుడు వెంటనే ఒక క్రొత్త

వ్యక్తమగుచుండును. తన మనస్సునకు, తన స్నేహితుల మనస్సునకు, అట్లే తన విరోధుల మనస్సునకు, బంధువుల మనస్సునకు, అను చరుల మనస్సునకు మధ్య ఒక నిస్తంత్రీవాహిక ఏర్పడి ఒక అను సంధానమును నెరపును. గూడుకట్టిన అతని భావరూపము అతని మనస్సుద్వారా ప్రత్యుత్పాద్యాత్మకములయిన ప్రతిచర్యలను ఉత్పన్నము చేయును. అప్పుడు పైవారి మనస్సులపై అది ప్రభావమును కలుగ జేయును. ఇట్లు తనను పరివేష్టించిన ఆ భావరూపసముదాయ మంతయూ గజిబిజియైన ఒక పెద్ద భావప్రపంచమును సృష్టించును. ఇంతలో దైవజ్ఞుడు పలికిన జోస్యమునుగూర్చి అతనికి అనుమానము రేకెత్తును. వెనువెంటనే అతడు అవాంఛనీయములయిన, అనిశ్చి తములయిన మానసిక స్పందనములను ఉత్పన్నము చేయును. పలుక బడిన జోస్యము ఫలించలేదే అని నిరాశకు లోనగును. చివరకు ఏడుపుముఖము పెట్టును. భవితవ్యము పంటకు వచ్చుచున్నదని చెప్పబడుసమయమునకు, పైన చెప్పబడిన అవాంఛనీయములయిన మనోవైఖరులన్నియు ఒకచోట కేంద్రీకరించబడును. అతడు నిర్ని రోధమైన కర్మఫలమును సృష్టించును. భౌతిక కత్యమైపై స్పందించు

కల్పన చేయును. దానికి దిశను ఏర్పరచును. ఈ సంకల్పశక్తి భావిలో సంభవించు సన్నివేశమునకు కావలసిన సన్నాహములను (ఊహాజనితములు మాత్రమే) చేయుచుండును. సామాన్య మానవునకు ఈ సంకల్పశక్తి లుప్తమయి ఉండును. ఇట్టి సందర్భమున వరాహ మిహిరులవారు ఈ విధముగా సెలవిచ్చుచున్నారు. "సాంసారిక జగత్తుయొక్క భౌతికతత్త్వపై గ్రహస్పందనములు పనిచేసి ఒక సన్నివేశమును సృష్టించును. భావిలో జరుగబోవు ఆ సన్నివేశమును గూర్చి తపన, ధ్యానము తీవ్రములగును. లేక బలహీనుడయిన జాతకుని సందర్భమున ఆ సన్నివేశము కేవలము స్వప్నముగా మిగిలిపోవును." ఒక భవిష్యత్సన్నివేశమును భావరూపములుగా అల్లుకొనబడుట నుండి (ఊహాగానములుగా) రక్షించవలెను. అనేకులలో అట్టి సంకల్పశక్తి లేదు. దీని ఫలితముగా భవిష్యత్ శుభసన్నివేశములు వాస్తవరూపమును ధరించుట లేదు. అట్లే అశుభసన్నివేశములు వాస్తవముగా జరుగుచున్నవి. జాతకుడుకాని, అతని శ్రేయోభిలాషులుగాని, ఒక అశుభసన్నివేశము జరుగకుండ కేవలము లోపలిభయముచే దానిని అడ్డుకొనుటకు కృత్రిమముగా ఆ జాతకుని

విశ్లేషణచే ఆ వ్యక్తి తెలిసికొనగలుగుచున్నాడు. జాతకచక్రము ద్వారా ఒకనిలోని బలాబలములు తెలివిడి అగుచున్నవి. కనుక సముచితములయిన, సమంజసములయిన, జ్యోతిశ్శాస్త్ర సంబంధములయిన సలహాలను పొందుట మంచిది. అంతేకాని ఏదియో ఎప్పుడో జరుగబోవు మంచినిగూర్చి తహతహపడుట సమంజసముకాదు. జ్యోతిశ్శాస్త్రము ద్వారా తగిన సూచనలు అందును. వానిని మనము శ్రద్ధతో గమనించవలెను. ఇట్టి సందర్భమున వరాహమిహిరుని ప్రవచనమును గుర్తుచేసికొనుట మిక్కిలి ఉపయోగకరమయినది. వారిట్లు చెప్పుచున్నారు. "జ్యోతిశ్శాస్త్రము కేవలము ఒక జ్యోతివంటిది. అది మన పూర్వకర్మను వెదకి మనలకు దర్శనీయమగునట్లు చేయుచున్నది." ఆచరణమార్గమును గూర్చి ఈ చిన్ని సూచనలతో స్వస్తిపలికి గ్రహవీక్షణలలోని సంకేతక్రమమును అధ్యయనము చేయుటకు మరలి పోవుదము.

# 1. గ్రహవీక్షణలు

మహానుభావులయిన జ్యోతిశ్శాస్త్రవేత్తలు గ్రహవీక్షణల ప్రభావమును గూర్చి ఇతఃపూర్వమే మనకు చాల వివరించిచెప్పి ఉన్నారు. ఆ వీక్షణములలో ఇమిడిఉన్న సంకేతములను మాత్రమే మనమిప్పుడు తెలిసికొనబోవుచున్నాము. గ్రహవీక్షణాలలో ఇమిడిన సంకేతరహస్యములు దివ్యపథానుగామి అయిన సాధకునకు మిక్కిలిగా ఉపయోగపడును. రెండు గ్రహముల మధ్యగల పరస్పర సంబంధమునే గ్రహవీక్షణ అని పిలుచుచున్నాము. ఆ రెండు గ్రహములలోని సమాహారశక్తినే (United effort) ఆ గ్రహవీక్షణ సూచించుచున్నది. గ్రహప్రభావము మానవుడు జన్మఎత్తగనే అతని స్వభావమునందు దాగియున్నది. ఆ ప్రభావము గ్రహముల పురోగతి ద్వారమున చక్కగా వ్యక్తపడును. మానవునిలో ప్రకృతిసిద్ధమైన ఒక సహజస్వభావముగా గ్రహవీక్షణ తన ఉనికిని తెలియచేయుచున్నది. మానవులలోని ఈ సహజప్రవృత్తి అతని పూర్వజన్మానుబంధముగా వెలువడుచున్నది. పూర్వకర్మ అనబడు విత్తనమే

ఇతరుల నుండి ఏదైననూ కావలెనని కోరుకొను భిక్షుక ప్రవృత్తి వంటిది.

జ్యోతిశ్శాస్త్రవేత్తలు అనేక గ్రహవీక్షణల గూర్చి వివరించి ఉన్నారు. వానిలో ముఖ్యమయిన వానినే మనము గ్రహించుదము. ముఖ్యమయినవి అనగా ఆధ్యాత్మిక శిక్షణలో అవి కొండగుర్తులుగా మనకు ఉపయోగపడును. ముఖ్యమయినవి 5 గ్రహవీక్షణలు ఉన్నవి. వానిలో చతుర్థదృష్టి, (గ్రహములమధ్య 90° భాగల దూరము. Square), సమసప్తకదృష్టి (opposition-180°), అశుభములుగా పరిగణింపబడుచున్నవి. తృతీయదృష్టి (Sextile 60°), పంచమకోణదృష్టి (Trine 120°), శుభదృష్టులుగా పరిగణింపబడు చున్నవి. రెండు శుభగ్రహముల మధ్యయుతి లేక సమాగమము (Conjunction) శుభఫలదాయిని అని అందురు. రెండు అశుభ గ్రహముల యుతి పాపఫలప్రదాయినిగా పరిగణింపబడుచున్నది. ఇచ్చట శుభాశుభములు అను ఈ పదములు సంప్రదాయ జ్యోతిష మునకు సంబంధించినట్టివి. అధ్యాత్మవిద్యలో చెడు అనునది ఏదియు లేదు. చెడుగాని, మంచిగాని చివరవరకు కొనసాగుచునే ఉండునని

లోబడునట్లు చేయును. కాని మానవుని స్వభావములో నిత్యవ్యాపక శీలమున్నది. అది అతని పూర్వబంధానురూపములో కనుమరుగై యుండును. మానవునియందున్న విశ్వవ్యాపక శీలమును ఈ గ్రహ వీక్షణ తన గర్భమందు దాచుకొనుచున్నది. "పరిమితత్వము నుండి మానవుని విశ్వవ్యాపక శీలము తొంగిచూచుచున్నను, ఈ అశుభ దృష్టి యొక్క ప్రభావము అంతటితో ఆగునట్టిది కాదు." ఈ దృష్టి తనకుతాను విధించుకొన్న పరిమితత్వముగా వర్తించును. అతనిని శాసనబద్ధునిగా జేయును. సమానత్వమునకు, న్యాయమునకు సంకేతముగా ఆ దృష్టి వర్తించును. ఈ చతుర్థదృష్టి ఒకని జాతకమునందు తన ప్రభావమును చూపునపుడు అచ్చట ఒక పరిమితత్వము గోచరించును. ఒక ఆటంకము మనకు ఆ జాతకునియందు నిల్పుకనబడును. అసలు పరిమితత్వమనగా వ్యాప్తిచెందుటకు గల మహావకాశముగా మనము అర్థము చేసికొనవలెను. ఈ చతుర్థదృష్టి మూలముగ మానవుడు మహోన్నతుడుగా ఎదుగును. ప్రపంచమందు వీరవరేణ్యులున్నారు, వీరులగుటకు ముందు వారు ఈ చతుర్థదృష్టులను అతిక్రమించి వచ్చినవారే. ఈ దృష్టిచే సృష్టించబడిన సన్నివేశము

వలెను. చతురస్రమును తీర్చిదిద్దకుండ ఎవడును సమఘనాకృతిని (Perfect cube) మలచలేడు.

2. సమసప్తకము :- (Opposition 180°)

ఇదికూడ మానవునియందు అవాంఛనీయమైన స్వభావమును గొనితెచ్చును. ఈ దృష్టి మానవుని దాంపత్యజీవనమునకు (కామ సమాగమము) సంబంధించినదిగా పరిగణించుచున్నాము. దీనియందు ఒక నిగూఢరహస్యము ఉన్నది. సమసప్తకములో ఉన్న రెండు రాశులను అనుసంధించునపుడు, అది సప్తమభావకారకత్వములను ప్రేరేపించును. ఇది స్థూలకక్ష్యపై మాత్రమే జరుగునని గుర్తించు కొనవలెను. భార్యాభర్తల దాంపత్యసంబంధమును గ్రహముల స్వభావములతో మిళితము చేయుచున్నాము. ఒక జాతకములో ఈ దృష్టికనబడినపుడు స్త్రీపురుష కామసంబంధమును తప్పనిసరిగా సాత్వీకీకరణ మొనర్చవలెను. సామాన్యముగా పాపవీక్షణలనన్నిటి యందును సాత్వీకీకరణ పద్ధతిని మనము అవలంబించవలెను. దీని యందు విచిత్రమయిన ఒక పద్ధతి ఇమిడిఉన్నది. దానినవలంబించి నచో సాత్వీకీకరణము సులభతరమగును. ఈ పద్ధతియందు ఒక

పొందునట్లు చేయగలము. శుక్రుడు కుజస్వభావములోని అల్పత్వ మును పూరించి, ఉన్నతస్థితిని చేకూర్చగల గ్రహము. అట్లే శనిలోని అల్పలక్షణములను పోగొట్టి, అత్యున్నతముగా అభివృద్ధిపరచగల శక్తిమంతుడు బృహస్పతి. లలితకళలు, ఆధ్యాత్మిక ప్రేమ, సేవా పరాయణత్వము అనునవి శుక్రునకు సంబంధించిన ఉన్నతబీజశక్తులు. ఆధ్యాత్మిక సారస్వతము, న్యాయశాస్త్రము, తర్కము అనునవి బృహస్పతికి చెందిన ఉన్నత దివ్యలక్షణములు. ఈ సుగుణములను పొందుటకు సాధనచేసినచో గురుశుక్రుల ప్రభావము క్రిందకు వచ్చు వ్యక్తుల సాన్నిధ్యముచే ఒకని నడవడిని అనుకొనిన రీతిలో తీర్చిదిద్ద గలము. వ్యక్తులయొక్క ఉన్నతభావములు ఈ పద్ధతిచే ప్రచోదనము చెంది కామప్రవృత్తి సులభముగా జయించబడును. ఒకదానికొకటి పూరకములుగా వర్తించు రెండు గ్రహముల మధ్య సమసప్తక స్థితి ఏర్పడినపుడు (ఉదాహరణకు శుక్ర కుజులకు, శని గురులమధ్య) ఇంకొక గ్రహమును ఎన్నుకొని అశుభంకరమయిన గ్రహస్పందనము లను, సాత్వికీకరణ మొందించగలము. పైన నుడివిన దేనితోనైననూ ఒక గ్రహము శుభవీక్షణను రూపొందించినపుడు ఈ పద్ధతి లాభ దాయకముగా నుండును. అట్టి గ్రహములేనిచో ఆ జాతకుని గుణ

ఏర్పడిన అభిప్రాయములు సామాన్యముగా సరియైనవి కావు. అవి తప్పుడు అభిప్రాయములు కనుక మొట్టమొదటి మనస్స్పందనము ననుసరించి అతడు ప్రవర్తించకూడదు. పరిస్థితులు అనుకూలించువరకు అతడు వేచిచూడవలెను. ఇతరులను తనతో కలిసిపనిచేయుటకు రమ్మని ఆహ్వానించకూడదు. ఇతరులతో చెలికలుపుటకు అతడు వేచిచూడవలెను. ఆ ఇతరులనబడువారు అంతకుముందే కార్య రంగమున ఉందురు. పిలువకనే కోపమువచ్చుట, విశ్వాసము సడలుట, నమ్మించి ద్రోహముచేయుట, మోసగించుట అనునవి అతని స్వభావలక్షణములు. ఇట్టి సంబంధములను నెలకొల్పుకొను టలో సహనము, ఆచితూచి అడుగువేయుట, వినినంతనే వేగపడ కుండుట, — ఈ దివ్యలక్షణములు సాధకునిలోని లోపములను పూరించి అతని దివ్యయాత్రను విజయవంతముగా కొనసాగింప చేయును. ఒక వ్యక్తి జీవితములో ఉక్కిరిబిక్కిరిచేయు క్షణములు తటస్థపడుచుండును. అవి అతనిని కార్యాచరణకు పురికొలుపును. అతడు చేపట్టిన పనులు విఫలములగును. తాను మానసికముగా ఉక్కిరిబిక్కిరి అగునపుడు, తన సహచరులనుండి తొలగి దూరముగా

### 3. సమాగమము లేక యుతి :- (Conjunction 0°)

రెండు పాపగ్రహములమధ్య సమాగమమున్నప్పుడు మనస్సునందు గజిబిజి, గందరగోళమేర్పడును. అపుడు గ్రహణశక్తి విశ్లేషణాశక్తి మధ్య అనుసంధానము తెగిపోవును. సమాగమము లేకుండుట, ఇతరులను సరిగా అర్థముచేసికొనలేకపోవుట, ఇతరులను తెలియజేయు విషయములను వక్రీకరించుట, తాను తెలిసికొన్న విషయములను కూడ వక్రీకరణ పద్ధతిలో భాగించుట— ఈ లక్షణములు రెండు పాపగ్రహముల మధ్య సమాగమము ఏర్పడినపుడు పొడసూపును. ఈ దౌర్బల్యములను సరిదిద్దుకొనుటకు ఏ విషయమునైనను (శాస్త్రమునుగాని, కావ్యమునుగాని, నవలగాని... చదువునపుడు) జాగ్రత్తగా అధ్యయనము చేయవలెను. చక్కగా అర్థము చేసికొనవలెను. ఆ గ్రంథములందు లేక ఆ విషయజాలమందు అనేక వివరణములయొక్క వర్గీకరణ ఉండును. ఆ వివరణములయొక్క పొందిక ఉండును. వానిని అధ్యయనముచేసి అర్థము చేసికొనినచో, అతని మనోదౌర్బల్యము సరిదిద్దబడి, అతనికి ఎక్కువగా సహాయపడును. ముఖ్యముగా గణితశాస్త్రము, తర్కము, ఖగోళశాస్త్రము,

## 4. పంచమదృష్టి లేక కోణదృష్టి :- (Trine 120°)

పూర్వజన్మలలోని పుణ్యకర్మానుభవమును ఈ దృష్టి ప్రచోదించును. అందుచే సంప్రదాయబద్ధముగా జ్యోతిషవేత్తలు దీనిని శుభదృష్టిగా పరిగణించుచున్నారు. ఇది ఆధ్యాత్మికముగా ఎప్పుడో ఒకప్పుడు శుభదాయకముగా పరిణమించును. జాతకములో పాప వీక్షణ లేనపుడు ఈ పంచమదృష్టి జాతకుని భోగలాలసునిగా మార్చును. ఈ దృష్టిని గూర్చి సులభముగా అర్థమగు ఒక విషయమున్నది. ఈ దృష్టియందున్న రెండు గ్రహములలో ఒకటి వేగవంతమయినది ఉన్నచో అది పురోగమించినపుడు, చతుర్థదృష్టిగాని, సమసప్తకదృష్టిగాని ఏర్పడును. సామాన్యమానవుడు ఒకశుభ సన్నివేశము తన జీవితమునందు కనబడినచో మంచి జరుగుటకు శుభారంభముగా దానిని స్వీకరించును. కాని ఆధ్యాత్మిక సాధకుడు దానిని ఒక మంచియొక్క అంత్యదశగా భావించును. ఇదియే దృక్పథములలోని తేడా. ఆధ్యాత్మిక సాధకుడు పంచమ శుభదృష్టిని మహావకాశముగా గ్రహించి తనకు లభించిన విశ్రాంతికాలమును సద్వినియోగము చేసికొనవలయును. తన మనస్సుకు లభించిన సమ [illegible]

ఉన్నది. దీనికంతయు సంబంధించిన బృందప్రజ్ఞ యున్నది. ఈ దృష్టి ఈ బృందప్రజ్ఞతో సాధకుని అనుసంధానము చేయును. మేషము నుండి మీనాంతమువరకు రాశిచక్రభ్రమణము ఉన్నది. మేషముతో ప్రారంభించి, రాశివిడిచి రాశిని కలిపినచో ఒక పవిత్రమైన. దివ్యమైన "క్రమషడ్భుజాకృతి" (Hexagon) ఏర్పడును. ఈ తృతీయ దృష్టి ఒక సంవత్సరకాలమును ఆరు విభాగములు చేయుచున్నది. ఒక్కొక్క విభాగము రెండు మాసములకాలము పర్యవసించును. దీనిని "ఋతువు" అని పిలిచెదము. ఒక్కొక్క ఋతువు మన భూమాతకు ఒక్కొక్క వైభవమును అనుగ్రహించుచున్నది. ఈ ఋతు చక్రభ్రమణమున భూమాత తన మేలిముసుగులను తొలగించుకొనుచు, మురిసిపోవుచుండును. ఈ జగత్తుయొక్క సృష్టికి ఐదు మూలపదార్థములున్నవని మన ప్రాచీనఋషులు దర్శించిరి. వానిని పంచభూతములందురు. రాశిచక్రము ఆకాశస్థితము కనుక ఆకాశభూతమును వదలివైచినచో నాలుగుభూతములు మిగులును. రాశులను ఈ నాలుగు మూలపదార్థములతో వర్గీకరించి చెప్పెదరు. మేషముతో అగ్నితత్వము ప్రారంభమగును. తర్వాత వరుసగా

అధిక సారవంతమగుచున్నది. ఈ అనుసంధాన ప్రక్రియలో తృతీయ దృష్టి ప్రాధాన్యము వహించుచున్నది. అంతేకాక మన బ్రహ్మ దండముపై (వెన్నుపూస) మనకు తెలియకుండఉన్న యోగశక్తి చక్ర కేంద్రములు ఈ తృతీయ దృష్టివలన మన వాంఛానుసారము సత్ఫలితములను వ్యక్తపరచుచున్నవి. అంతేకాక ఈ తృతీయ దృష్టి వలన మానవునిలోని అంతఃకరణము ఉన్నత యోగవారధి, యోగ పద్మవికాసము అనబడు ఉన్నత దివ్యతత్వములు నిర్మాణమగు చున్నవి. కుండలినీశక్తి, అనాహతము కలుపబడును. తర్వాత ఆజ్ఞా కేంద్రముతో అనుసంధానము ఏర్పడును. మరల ఈ సమాహార యోగశక్తి, అనాహతమునకు అవరోహణము జరుగును. అపుడు పవిత్ర జ్ఞానములో యోగించబడిన పవిత్ర ప్రేమకు ఒక సంపూర్ణ వ్యక్తీకరణ లభించును. ఇది అంతయు తృతీయదృష్టి కారకత్వము వలననే జరుగుచున్నది. రెండు గ్రహస్వభావములను బహిర్గత మొనర్చుటకు ఈ తృతీయదృష్టి తోడ్పడుచున్నది.

విభిన్న గ్రహ వీక్షణలను, వాని ప్రభావమును అధ్యయనము చేసితిమి. ఇప్పుడు మనకు ముఖ్యములయిన రెండు విషయములు

ఆధ్యాత్మిక తేజస్సు బహిర్గతమై దర్శనీయమగును. ముఖ్యముగా అట్లుగాక ఆ వ్యక్తియొక్క జననకాలము చతుర్థ, సప్తమదృష్టుల యందు ప్రభావితమైయుండి, తాను స్నేహము చేయదలచిన వ్యక్తి యొక్క గ్రహముతో శుభవీక్షణ కలిగినపుడు పైన నుడివిన శుభ ఫలితము లభించును. ఆ ఇద్దరి జాతకములలో స్థితిచెందిన గ్రహముల మధ్య తృతీయదృష్టి ఉన్నపుడు వారి మధ్యగల సమాకర్షణము మిక్కిలి శక్తివంతమగును. తరచుగా ఆ ఇద్దరి వ్యక్తులమధ్యగల సంబంధము మరియు సమాకర్షణము స్నేహబంధముద్వారాకాని, ప్రేమబంధము ద్వారాకాని వ్యక్తమగును. ఈ సందర్భమున మన విచారణలో దర్శనీయమగుచున్న రెండు గ్రహములు శుభవీక్షణ కలిగిఉన్నపుడు పైసత్ఫలితము కల్గును. ఆ గ్రహవీక్షణలును ఆకాశ మందేర్పడిన క్రాంతిచక్రము ననుసరించి ఉండవలయును. అనగా క్రాంతికోణమును మనము గమనములోనికి తీసికొనవలెను. (Declanation) ఈ సూత్రము ననుసరించి వివాహము జరిగినచో ఆ జీవితభాగస్వాముల మధ్య శక్తివంతమైన ఆధ్యాత్మిక సమా కర్షణము వృద్ధిచెందును. వారి ఆధ్యాత్మికయానము కూడ వేగవంత

విశ్వకక్ష్యయందు మనుగడ సాగించు జీవులకును మధ్య 'వివాహ' బంధమున్నది. ఉన్నత దివ్యదార్శనికులున్నారు. వారు గ్రహములకు కూడ వివాహములున్నవని తెలిసికొన్నారు. ఇతర సౌర వ్యవస్థలలోని గ్రహములకును, మన సౌరమండలములోని గ్రహములకును మధ్య వివాహబంధమేర్పడినదని వారు తెలిసికొనిరి. అంతేకాక సూర్యులకు, సౌరవ్యవస్థలకు మధ్య వివాహబంధమున్నదని కూడ దర్శించిరి. ఇది ఉన్నత దివ్యకక్ష్యయందు జరిగిన పవిత్ర యజ్ఞక్రియ. ఈ భూమిపై మానవుడు అల్పజీవి. మహావిశ్వముతో పోల్చినపుడు సూది మొనకంటె ఇతడు మిక్కిలిఅల్పజీవి. అయిననూ అతడు శక్తివంతమయిన ఒక సౌరవ్యవస్థ (Potential solar system) వంటివాడు. పరమేశ్వరుని వరప్రసాదముగా, ఈ భువిపై మానవుడవతరించుచున్నాడు. సౌరకక్ష్యపై వివాహకాండను నిర్వహించు పురోహితుడు ఒకడున్నాడు. అతడే ఇంద్రగ్రహదేవుడు (Neptune). మహోన్నత దివ్యకక్ష్యపై సౌరవ్యవస్థలమధ్య వివాహములను జరుపు పురోహితులు ఇద్దరున్నారు. అందొకరు "విశ్వావసువు". రెండవవాడు "పేరుడ"నబడు గంధర్వుడు. స్వర్గధామమందు కల్యాణలక్ష్మి, మరియు సుందరనభోమార్గుల వివాహము

సంప్రదాయ జ్యోతిషద్వారమున మనకు తెలిసిన విషయమే. కారణ మేమనగా పంచమదృష్టి ($120^\circ$) పంచమభావ కారకత్వములను తెలియజేయును. (పంచమదృష్టియందు ఒకగ్రహమున్న స్థానము నుండి ఐదవరాశియందున్న వేరొగ్రహమునకు మధ్యగల దూరము ఈ దృష్టికి వ్యక్తీకరించును.) అది పంచమభావమును కూడ సూచించును. ప్రేమకలాపములు, బంధువుల అపేక్షలు, సంతానోత్పత్తి— ఇవి పంచమభావ కారకత్వపరిధికి చెందినట్టివి. ఇట్లుకాక ఇంకనూ క్రింది కక్ష్యలలో జరుగు వివాహములు సప్తమదృష్టి ప్రభావముచే జరుగుచున్నవి. ఈ కారణముచే సప్తమభావము వివాహముపై ఆధిపత్యము వహించుచున్నదని చెప్పుచున్నాము. అంతేకాక తత్సంబంధ విషయములన్నియు ఆ సప్తమభావమునకు చెందినట్టివే అగుచున్నవి. ఇది అనేకుల జాతకముల విషయములలో మనకు స్పష్టమగుచున్నది.

మహోన్నత దివ్యకక్ష్యయందు కొన్ని జీవప్రజ్ఞలున్నవి. వారికి వివాహము లేదు. వారు సృష్టిక్రియ యందు పాల్గొనరు. (అనగా సంతానోత్పత్తి ప్రక్రియయందు వారు పాల్గొనరనిఅర్థము.) వారు సంకల్పజగత్తునకు సంబంధించినవారు. అచ్చట సృష్టి సంకల్ప సృష్టి. అప్పుడప్పుడు వారు భౌతికజగత్తుకు పంపబడుదురు. ఉన్నతమయిన జీవసముదాయావతరణకుగాని లేక ఉన్నత ప్రజ్ఞావతరణము

# ద్వితీయ భాగము

## ద్వితీయాధ్యాయము

[ గ్రహముల దినభాగకణములు ]

# 1. సూర్యుడు (SUN)

ఒక కేంద్రబిందువు ఉన్నదనుకొనుడు. దానిని పరివేష్టించి విభిన్న వ్యాసరేఖలతో 7* వలయములున్న వనుకొనుము. ప్రతి వలయమందునూ సప్త ఆవరణములున్నవనియూ, ప్రతి ఆవరణ యందునూ అసంఖ్యాకములయిన ఉపవిభాగములున్నవనియూ అనుకొనుము. ఇచ్చట X అను అవ్యక్తరాశి అసంఖ్యాకములయిన ఆ ఉపవిభాగములను సూచించునని ఊహించుము. అట్లూహించినపుడు అనేక వలయాకారము లేర్పడునని తెలియును. ఈ వలయమును ఉపాధిగా చేసికొని ఒక గోళాకృతిని ఊహించుము. ఇప్పుడు సూర్యుడు అను పదములోని మహిమాన్విత దివ్యార్థము మీకు దర్శనము కాగలదు. మన చుట్టునూ ఉన్న ఆకాశమునకు అవధులు లేవు. అందొక బ్రహ్మాండలోకము ఉన్నదనుకొనిన, దాని కేంద్రమును సూర్యుడని యందుము. ఇది బ్రహ్మాండస్థాయి యందు సూర్యుని గురించి వ్యవహరించు తీరును తెలియజేయుచున్నది. అట్టి బ్రహ్మాండగోళమందు అసంఖ్యాకములయిన తారకలున్నవి. అవి

స్థాయియందునూ, గ్రహస్థాయియందునూ, పరివ్యాప్తమయినందున, సూర్యదేవుడు త్రయీవిద్యాస్వరూపుడై ఉన్నాడు. బ్రహ్మాండ సౌరదేవుడు కాలక్రమానుగతిలో 'అ'కార ధ్వన్యుచ్చారణ ద్వారమున స్వయంభువై వ్యక్తమగును. అతడే 'ఉ'కార ధ్వన్యుచ్చారణ ద్వారమున సౌరస్థాయి యందవతరించుచు గోళాకృతులను దాల్చును. "మ" కారోచ్చారణ ద్వారమున చక్షుర్గోచరమయిన జ్యోతిర్గోళము అతనిని ఆచ్ఛాదించి గ్రహస్థాయికి తోడ్కొని వచ్చుచున్నది. ఈ మూడు ధ్వనులునూ ఒక పవిత్రమంత్రములోని బీజవిభాగములుగా రూపొందుచున్నవి. అదియే పవిత్ర మంత్ర వాక్కుగా, పరమేశ్వరుని దివ్యనామమగుచున్నది. [ఓం]. అందు మొదటి అకారధ్వని సాక్షాత్తు పరమేశ్వర తత్త్వమే అగుచున్నది. రెండవదిఅగు ఉకారధ్వని సౌరమయము. మూడవది చంద్రసంబంధి. మొదటిదానిని "అగ్ని" అనియూ [స్వయంప్రకాశము], రెండవదానిని సవితఅనియూ [సృష్టితత్త్వము లేక ఉద్గమనశీల జ్యోతిస్తత్త్వము] [radiating principle], మూడవదానిని "సోముడు" అనియూ [ప్రతిబింబించు తత్త్వము-reflecting principle] వ్యవహ

ఋగ్వేదము ఇట్లు పలుకుచున్నది "సప్తాస్యాసన్ పరిధయః, త్రిస్సప్త స్సమిధః కృతాః......" అనగా యజ్ఞపురుషునకు 7 ఆవరణములు కలవు. అతనిని ఆహుతి ఒనర్చుటకు ఇరువదిఒక్క సమిధలు హోమమునందు ఉంచిరి. ఇప్పుడు ఆపై మంత్రమును సౌరతత్త్వమునకు సమన్వయించుకొనుము. సమస్తమునకాత్మయైన బ్రహ్మాండ సౌరదేవుడు ఆధ్యాత్మిక సూర్యుడు. అతడు చర్మచక్షువులకు కనబడడు. మన మేధ అతనిని అందుకొనలేదు. సౌరస్థాయి సూర్యుడు, (భౌతిక) సూర్యునకు ఆత్మ. గ్రహరూపమొందిన సూర్యగోళము సూర్యునియొక్క భౌతిక దేహము మాత్రమే. ఒకానొక భాషలో సౌరస్థాయినందున్న సూర్యుడు (SOL) అని వ్యవహరింపబడుచున్నాడు. మరియొక భాషలో ఆధ్యాత్మికసూర్యుడు "ఓం" (OM) అని వ్యవహరింపబడుచున్నాడు. ఇంకనూ మరియొక భాషలో భౌతికసూర్యుని [AAN] అని పిలుచుచున్నారు. త్రయీమూర్తి అయిన ఈ సూర్యుడే సోలమన్ [SOL-OM-AAN] అను మహారాజు.

ఈ భూమికి సంబంధించిన 4 దిక్బిందువులున్నవి. ఇవి చర

గూర్చి తాను ఎవరు? అని అర్థవాదముగా ప్రశ్నించుకొనెను. యజ్ఞ స్వరూపుడు, జ్ఞానస్వరూపుడు అయిన ఇంద్రుడు అతనిని నాలుగు దిశలందు చూపెను." [మంత్రపుష్పము] ఆ సూక్తమునందే ఇట్లున్నది. పురుషుడయిన 'అతనిని' నేనెరుగుదును అని అతనిని గూర్చి ఉచ్చరింపగలవాడు పరమాత్మయొక్క స్థితిని పొందును. పరమాత్మయే ఈ ఉచ్చరించు వాని ద్వారమున "అతనిని పురుషునిగా ఎరుగుదును" అని పలుకుచున్నాడు. ఇంతకన్న భగవత్ప్రాప్తికి వేరుమార్గము లేదు.

అన్ని మతములలోనూ అంతర్యామియగు దేవుడు సూర్య దేవుని ద్వారా ఆరాధించబడుచున్నాడు. అన్ని భాషలలోను "నేను నేనే" అని కీర్తించబడుచున్నాడు. ఈ అర్చనావిభాగమును తెలుపు ఒక వేదమంత్రమున్నది. ఇదియే ఆదిత్యవర్ణము. ["వేదాహమేతం పురుషం మహాన్తమ్। ఆదిత్యవర్ణమ్ తమసస్తుపారే। సర్వాణి రూపాణి విచిత్యధీరః। నామాని కృత్వా అభివదన్ యదాస్తే। ధాతా పురస్తాద్య ముదాజహార। శక్రః ప్రవిద్వాన్ ప్రదిశశ్చతస్రః। తమేవంవిద్వానమృత ఇహభవతి। నాన్యః పన్థా అయనాయ విద్యతే।"] వర్ణము అనగా

ఆ ఏకాకృతిని పరివేష్టించి ఒక పూర్ణస్వరూపము మనకు సాక్షాత్కరించును. [సున్న, గోళము] ఆ రెండుతత్త్వముల నుండి లేక రెండుగా కన్పడుచున్న ఏకప్రజ్ఞామయ ధారావాహికనుండి త్రిగుణాత్మకుడు ఉద్భవించుచున్నాడు. ఆ త్రయీమూర్తి నుండి చతుర్ముఖుడు, చతుర్గుణాత్మకుడు బహిర్గమించుచున్నాడు. పై మూర్తిద్వయపు యోగముచే సప్తస్వరూపములు ఏర్పడుచున్నవి. [4+3=7] ఆ త్రిగుణ, చతుర్గుణ గుణీకరణచే ద్వాదశరూపాత్ముడు ఉద్భవించుచున్నాడు. [4×3=12]

సూర్యుడీ భూమిపై నాలుగు దివ్యస్థితులను [దైవతత్త్వవిలసితములైన నాలుగు ప్రధాన బిందుస్వరూపములను] కల్పించుచున్నాడు. తత్కారణముగా అతడు దివ్యతత్త్వములకు నమూనాలయిన నాలుగు వృత్తపాదములను [Sectors] సృష్టించుచున్నాడు. ఈ మహాసృష్టి ధారాపాతముగా అతనినుండి భువిపైకి అవతరించుచున్నది. క్షేత్రగణిత లక్షణసమన్వితమయిన [Geometry] బిందువు, వృత్తము, లంబము, చతురస్రము, త్రిభుజము [., ○, ⊥, □, △] మొదలైనవి ఈ భూలోకమున దివ్యతత్త్వములకు ప్రతి

పరమసత్యములు దివ్యజ్యోతిష్కిరణములు. అవి అమరములు. ఇప్పటికిని ఆ సంప్రదాయములుగాని, మూఢవిశ్వాసములు అని మనచే అపహాసించబడుచున్నవిగాని, ఇప్పటికిని బ్రతికి బట్టకట్టియే ఉన్నవి. ఈ జిల్లేడువేరు మానవుని అంతరాంతరములలో అతి నిగూఢముగానున్న సారతత్వములను వెన్నుతట్టి మేల్కొలుపును. అప్పుడు మానవుని ప్రజ్ఞ సూర్యదేవుని మౌలికప్రజ్ఞను పుణికిపుచ్చుకొని, ఈ అనంతసృష్టి వైవిధ్యములలోని ఏకత్వమును దర్శించును. నిత్యార్చనకు ఉపయోగపడు స్వామి అర్చామూర్తిని ఈ ఓషధితో తీర్చిదిద్దుదురు.

ఇక భూమికిగల పరమేశ్వరదత్తమైన రెండు అయస్కాంత ధ్రువములను గూర్చి తెలిసికొందము. ఇవి సౌరశక్తి నుండి పుట్టుకొని వచ్చినవి. విశ్వపరివ్యాప్తమైన సౌరశక్తికి రెండు భిన్నప్రకంపములున్నవి. అవి ప్రాణశక్తి సమన్వితములు. అందొకటి ధ్రువతారకనుండి వెలువడును. రెండవది చక్షుర్గోచరమగు మన సూర్యునినుండి వెలువడును. అవి మన భూకేంద్రమువద్ద లంబమానముగా సమాగమము చెందును. ఈ సంగమకేంద్రమునే ఊర్ధ్వగత దివ్య

ప్రవాహములను తంత్రీవలయముల ద్వారా ప్రసరింపజేయు చుండును. ఇదియే మన భూమికి సంబంధించిన ప్రాణమయకోశముగా వ్యక్తమగుచున్నది. ఆకోశమునుండియే ప్రాణశక్తి జీవులలోనికి ప్రసరించుచున్నది. ఈ విధముగా పరమేశ్వరుడు తనకు సమకూర్చి పెట్టిన ప్రాణశక్తిని తన సంతతికి పంచిపెట్టుచున్నాడు. [అనగా జీవుల ప్రాణశక్తిగా ఈ భువిపైగల జీవులయందు పరమేశ్వరుడు పరివ్యాప్తమగుచున్నాడని అర్థము.] జీవులనగా అమరులైన దేవతా ప్రజ్ఞాస్వరూపులు. [వారే సంకల్పజీవులు] వారు ఒక్కొక్క మహా యుగమునందు భూమిని చూచిపోవుటకు దివినుంచి అవతరించెదరు. అప్పుడు భూమి వారికి తగిన ఉపాధులను [దేహరూపములను] సమాయత్తపరచును. ఇది ఒక అంతరనుసంధాన ప్రక్రియ. దీనిని కర్మసిద్ధాంతము నిబద్ధీకరించుచున్నది. అప్పుడు సూర్యమండలాంత ర్వర్తి అయిన పరమేశ్వరుడు ఈ భూమియొక్క కర్మకు పరిశీలకుడు గను, దాని పర్యవేక్షకుడుగను, దానికి భౌతికరూపకల్పనా దక్షుడు గనూ వర్తించుచున్నాడు.

భౌతిక గ్రహస్థాయిలో సూర్యుడొక గ్రహముగావర్తించునో ఆ సంపర్కమున ఇతడు జీవుల ప్రజపై అధిపత్యము వహించు

ప్రత్యక్షమగును. ఆ ప్రజ్ఞ తిరిగి సూక్ష్మలోకములలోనికి ప్రత్యాహ
రించబడును. గ్రహము చివరకు లయమొంది పారస్థాయిలో అంత
ర్లీనమగును. దీనికిముందు పైవిధానము ఏడుపర్యాయములుగా
జరుగును. మానవశరీరము కూడ సప్తధాతువులచే కూడియున్నది.
ఈ విధమయిన సాప్తికవిధానము [Septenary scale] విశ్వమంతయు
వ్యాపించిఉన్నది. దీనికి కారణము హిరదేవుని ప్రభావమే అగు
చున్నది. వివిధ గ్రహములపైఉన్న జీవులకు సూర్యుడు ఒక ముఖ
ద్వారము వంటివాడు. ఆ ద్వారముననే గ్రహజీవులు బ్రహ్మాండ
ప్రజ్ఞలతో సంబంధమును నెలకొల్పుకొనగలరు. మహోన్నత దివ్య
తత్త్వాభిముఖముగా వికాసమొందుటకు, యోగియైనవాడు సూర్య
కేంద్రద్వారముగుండా అధిగమించవలసి ఉండును. మన భూగ్రహ
ముపై ఒకసౌర కేంద్రమున్నది. దానికి "శంబళ" అను నామము
కలదు. పరమ గురుపరంపర యొక్క అనుగ్రహబలముతో, యోగి
యైనవాడు శంబళతో సంబంధమును నెలకొల్పుకొనవలెను. ఈ దివ్య
సంబంధము సహస్రార కేంద్రమునుండి నెలకొనును. అందువలన
సహస్రార కేంద్రమును సూర్యుని ఉచ్చకేంద్రముగా వ్యవహరించు

ఒకదానికొకటి పూరణార్థములుగా వర్తించుచుండును. అవి వృత్త రేఖనియందలి రెండు ముళ్ళవలె ఉండును. ప్రతి వ్యక్తియందునూ, దైనందిన సూర్యోచ్ఛదశతో ప్రారంభమయి, ముఖ్యమయిన నాలుగు దైనందిన దశాకేంద్రములతో అనుసంధింపబడినపుడు ఏర్పడిన చతురస్రమునందు అనగా చతుర్థదృష్టియందు, [90°] పైరెండు మహాకేంద్రములును అంతర్గర్భితములుగా ఉన్నవి. జీవి జన్మించగనే బంధములు, అనుబంధములు అనబడు పరిమితులకు లోబడుచున్నాడు. అనగా చతుర్థవీక్షణకు—90° అశుభవీక్షణకు పరిమితుడగుచున్నాడు. జీవి బొడ్డుకోసుకొని భూమిపై పడగనే, ఈ చతుర్థ వీక్షణాపరిధియందు ఇమిడిపోవుచున్నాడు. జీవి చతురావరణ కేంద్రమధ్యమందున్నాడు. తనకుతాను విశ్వమును సూచించు వృత్తముయొక్క కేంద్రమందున్నానని తెలిసికొనినపుడు, తనను పరిమితులకు లోబరచిన చతుర్థ వీక్షణప్రభావమును సాత్వికీకరణమొనర్పగలడు. ఈ సాత్వికీకరణ ప్రక్రియకు ముందుగా, ఈ ప్రపంచమున ప్రాచుర్యము వహించిన సమస్తశాస్త్రములను, కళలను కైవసము ఒనర్చుకొనవలెను. అంతేకాక ఈ విశ్వమునకు సంబం

బింబములుగా భద్రము చేయబడుచున్నవి. ఈ ప్రక్రియ చంద్రాధి దేవతచే నిర్వహించబడుచున్నది. అవి మన మనస్సులలో అత్యల్ప రహస్యశ్రేణులుగా రూపొందుచున్నవి. ఇవి ఉన్నత దేవరహస్యము లకు ప్రతిరూపములు తప్ప వేరు కావు.

సూర్యచంద్రులు శ్రీమహా విష్ణువునకు కుడి, ఎడమ కండ్లు. ఈ ప్రవచనము గంభీరార్థ సమన్వితము. యోగానుష్ఠాన సాధకునకు, అవి అనేక దివ్యరహస్యములను విప్పిచెప్పును. మానవుని రెండు కనులతీరు ఒకేవిధముగా ఉన్నట్లు మనకు కనబడును. అవి పనిచేయు తీరుకూడ ఒకేవిధముగా ఉన్నట్లు మనము అర్థము చేసికొను చున్నాము. కాని ఆధ్యాత్మిక సంబంధమైన శరీరనిర్మాణ శాస్త్ర మును [Spiritual Anatomy] అధ్యయనమొనర్చు సాధకుని దృష్టిలో, ఆ రెండు కండ్లయందు ఎన్నియో వైవిధ్యములు కనబడును. మానవునిలో రెండు శక్తివాహక నాడీతంత్రులు ఉన్నవి. అందొ కటి సూర్యప్రజ్ఞావాహకము. దీనికి పింగళనాడి అని పేరు. రెండవది చంద్రప్రజ్ఞావాహకము. దీనికి ఇడానాడి అని పేరు. పింగళనాడి యందు సౌరప్రజ్ఞా తరంగములు స్పందించుచుండును. ఇది కుడి

గంగానది ప్రతీక. లక్ష్మియగు 'పింగళ'కు 'యమున' ప్రతీక. కావుననే గౌరి చంద్రకళావతంసగా, యమున సూర్యపుత్రికగా కీర్తింపబడిరి. సుషుమ్న సహస్రారమునుండి మూలాధారమునరకు నిట్రనిలువుగా కొనసాగుచున్నది సూర్యప్రజ్ఞా ప్రవాహము సహస్రారము నుండి ప్రారంభమయి సుషుమ్నా ద్వారమున ప్రవహించుచు, ఎడమనైపునకు మరలును. చంద్రప్రజ్ఞా ప్రవాహము కుడి వైపునకు మరలును. అవి మరల ఆజ్ఞాచక్రమువద్ద సంగమించి, సుషుమ్నయందు పరస్పరము అతిక్రమించి, మొట్టమొదటి కుడిఎడమ దిక్కులకు మరలును. ఇది విలోమక్రమమున జరుగుచున్నది. అవి తిరిగి విశుద్ధి కేంద్రమందు [Throat Centre] పరస్పరము అతిక్రమించి రెండవ విలోమక్రమమునకు లోనగును. హృదయకేంద్రమందు [అనాహతకేంద్రము—Heart Centre] మరియొక విలోమక్రమమునకు లోనై, చివరకు మూలాధారమువద్ద సంగమించుచున్నవి. ఈ సమస్తము జ్ఞానోపదేశదండముగా రూపొందుచున్నది. దాని అగ్రభాగమందు [సహస్రారమందు] దివ్యోపదేశాత్మక కేంద్రమున్నది. ఈ కారణమువలననే శ్రీమహావిష్ణువుయొక్క

మనకంటికి చూచెడుశక్తి ఉన్నది. దానిని కంటిచూపు అని అందుము. దీనిని పరిగణించినపుడు, మానవుని రెండు కండ్లపై హెచ్చుతగ్గులు లేని సూర్యాధిపత్యము ఉన్నదని చెప్పుదుము. కంటి చూపు అనగా అది వెలుగుయొక్క భౌతిక లక్షణమగుచున్నది. వెలుగుమొత్తమునకు మూలమగు దేవుడు సూర్యుడు. జాతకమందు సూర్యునకు పాపగ్రహ సంబంధమేర్పడినపుడు, కంటిచూపు దెబ్బ తినును. జాతకమునందు ద్వితీయభావము కుడికన్నును, ద్వాదశ భావము ఎడమకన్నును సూచించును. ఇది మిక్కిలి ఆసక్తిదాయక మయిన విషయము. ద్వితీయభావమందు సూర్యునకు పాపగ్రహ సంబంధమేర్పడినపుడు కుడికంటి చూపుచెడును. ద్వాదశభావమందు చంద్రునకు పాపగ్రహ సంబంధమేర్పడినపుడు ఎడమకంటి చూపు మందగించును. వృషభ, మీనములకు, క్రమమున ద్వితీయ, ద్వాదశ భావములతో అనుగుణ్యము కలదుకదా. ఈ యంశమును జ్ఞప్తి యందుంచుకొనినట్లైతే, పై జ్యోతిష సూత్రము చక్కగా బోధ పడును. ఆధ్యాత్మికముగా వృషభ, మీనములకు తృతీయ వీక్షణ ఉన్నది. [Sextile 60°] మీనము పాదములను సూచించును.

ఈ విశ్వమునకు మహోన్నతుడైన వాస్తుశిల్పి ఒకడున్నాడు. అతని పేరు విశ్వకర్మ. ఒక సౌరమండలమునకు చెందిన సూర్యుడు అతని అల్లుడుగా ఆలంకారికముగా నుతింపబడెను. దీనిని గురించి పురాణమునందు ఒక ఐతిహ్యము కలదు. మామగారైన విశ్వకర్మ అల్లుడయిన సూర్యునకు శిరోముండనమును కల్పించెను. అతని కూతురైన సంజ్ఞాదేవిని అల్లుడు సరిగ్గా చూచుటలేదని కోపగించి, అల్లునకు ఈ శిక్ష నొసంగెను. అయిననూ కరుణించి, సూర్యుని తలపై ఏడుపిలకలు మిగులునట్లు క్షురకర్మ చేయించెను. ఈ కథ యందు అర్థవాద గాంభీర్యమున్నది. విశ్వాత్మకుడైన సూర్యదేవునకు సృష్టి సమస్తమును అంతర్లీనమొనర్చుకొను తేజస్సు ఉన్నది. ఆ మహాతేజస్సు భౌతిక గ్రహస్థాయికి చేరుకొనగా 7 కిరణములతోనే పరిమితమైనది. ఈ కథాగర్భమందున్న వ్యంగ్యవైభవమును దైవదత్త జ్ఞానముతో దర్శించి యోగసాధకుడు దివ్యార్థములను గ్రహించుగాక.

సూర్యునకు సంజ్ఞ, ఛాయ అను ఇద్దరు భార్యలు కలరు. సంజ్ఞయనగా సంకేతము. ఛాయ అనగా నీడ లేక ప్రతిబింబము.

నిలబడిన చతురస్రముగా కనబడను. భూమిని పరివేష్టించిన ఈ చతురస్ర సంకేతచిత్రమునే సూర్యరథమని వ్యవహరించుచున్నాము. ఇది ఒక ప్రమాణమునకు చెందినది. ఇది ఒకే చక్రముపై నడుచును. [ఏకచక్రరథము] ఏడు గుర్రములు ఈ రథమును లాగుచుండును. పాఠకుడీ సంకేతచిత్రముపై మనస్సును నిలిపి ధ్యానించవలెనని మా హితబోధ. ఈ రథమే సమస్త సౌరయజ్ఞములకు ఆధారము. ఇదియే సమస్త దివ్యోపదేశములకు మూలకందము. అనూరుడైన [తొడలు లేనివాడు] అరుణుడు ఈ సూర్యరథసారథి. సూర్యోదయ కాలమందు భూమిని స్పృశించుచున్న ప్రప్రథమ ఆధ్యాత్మిక కిరణమే ఈ అరుణుడు. శిలువనెక్కి తన ప్రాణమును పరమేశ్వరునకు నైవేద్యముగా సమర్పించిన ఆ జగద్రక్షకుని నుండి చిందిన నెత్తురుబొట్టే ఈ ఆధ్యాత్మిక కిరణము. సాంవత్సరిక సూర్యుడు చరరాశి అయిన మకరముగుండా దాటునపుడు, ఈ నెత్తురుబొట్టు చిందినది. ఈ భువిపైనున్న సమస్తజీవులకు ఇది ఆధ్యాత్మిక మధురాసవము. సూర్యోదయముతో ప్రారంభమయిన దినప్రమాణకాలమును అరువదివేల విభాగములు చేయగా వీనిని అధిష్ఠించి అరువదివేల దేవతలున్నారు. వారు [illegible]

ముఖుడగును. తత్ కారణమున భౌతికధర్మముగల పదార్థము పవిత్రీకరించబడును. అది ఊర్ధ్వలోకములకు దేవయానమొనర్చి, చైతన్యముగా సూక్ష్మరూపమునందును. దక్షిణాయనమున సూర్యకిరణములకు వాడి తగ్గును. పదార్థము మరల క్రిందికి దిగివచ్చును. ఇది అవరోహణ పథము దీనిని పితృయానమని పిలిచెదము. దేవయానము ఆరోహణపథము. సంవత్సర కాలప్రమాణమందు శక్తి సమస్తము గూడుకట్టుకొని ఉండును. అది సూర్యునిచుట్టునూ పరిభ్రమిస్తూ ఉన్నది. ఇది కంటికి కన్పడని పరమరహస్యము. ఈ రహస్యమే మరియొక రూపములో భూగర్భమున దాగిఉన్నది. అహోరాత్ర ప్రమాణమునకు [అనగా దినప్రమాణమునకు] "మొదట ఎచ్చట నుండి?" అను జిజ్ఞాస మానవునకు అనేక శక్తుల నొసగును. అహః ప్రమాణము సూర్యోదయముతో ప్రారంభమయి రాత్రితో అంతమగునని కొందరందురు. రాత్రి ప్రమాణము సాయంసంధ్యతో ప్రారంభమయి, ప్రాతఃసంధ్యతో అంతమగునని కొందరందురు. "పైన", "క్రింద" అను పదములవలెనే, పగలు, రాత్రి అను ద్వంద్వ పదములు ద్రష్టతోను, సూర్యుని గూర్చిన అతని అవగాహనతోనూ ముడిపడి, సాపేక్షములయి ఉన్నవి. ఋగ్వేదమందు మహాకీవంత

ణము చెందునపుడు, ఆ పరమాత్మయే ఆదిస్థానము. వాస్తవమయిన సమారంభస్థితి ఆధ్యాత్మిక సూర్యునియందున్నది. ద్రష్టలయిన మహామహులు భౌతికద్రవ్యమును గూర్చి ఇట్లు అవగాహన చేసికొనిరి. ఇది అనంతమయిన ఆకాశమందు తకు.కునిచే త్రవ్వబడిన ఒక గర్తము లేక గుంట. ఈ గుంటను త్రవ్వుటయే సృష్టియొక్క సమారంభస్థితి. భౌతిక ద్రవ్యము పరమాత్మను చేరుటకు ఏర్పడిన రాచబాటయే అనంతముగా పరివ్యాప్తమైఉన్న ఈ ఆకాశము అగుచున్నది. అనగా ద్రవ్యమునకు, పరమాత్మ చైతన్యమునకును నడుమస్థితియే ఆకాశము. ముందువెనుకలు చూడలేని అంధులు కొందరు ఈ ఆకాశమును శూన్యమని చెప్పుచున్నారు. [ఆకాశం, గగనం, శూన్యం] ప్రజ్ఞలో ఉన్న ఈ ద్వంద్వచర్య ఆధ్యాత్మిక సూర్యుని నుండి వెలుపలకు వచ్చుచున్నది. సున్నకు [zero], ఒకటికి [one] మధ్య నెలకొనిఉన్న సాంఖ్యకరూపమే 'తత్' అనబడు సంఖ్యారూపము. ఆధ్యాత్మిక సూర్యుడు 'తత్' అనబడు సంఖ్యకు, అధిష్ఠానమై ఉన్నాడు. జ్ఞానద్రష్టలైన మహర్షులు, సూర్యదేవునియందు దాగియున్న అనేక రహస్యములను దర్శించి

# 2. చంద్రుడు (MOON)

రష్యన్ సిద్ధురాలైన బ్లావెట్‌స్కీగారు సరస్వతీమూర్తిఅయి "సీక్రెట్ డాక్ట్రిన్" అను [గుప్తవిద్య] గ్రంథమునందు చంద్రుని గూర్చిన గుప్తమయిన ఆధ్యాత్మిక జ్ఞానమును గూర్చి మనకు వివరణాత్మకముగా అనుగ్రహించి ఉన్నారు. అయినను కొందరు ఆధ్యాత్మిక ప్రచోదనతత్వములో చంద్రునిపాత్ర ఏమియూ లేదని ఇంకనూ అభిప్రాయపడుచునే ఉన్నారు. భూమిచుట్టును తిరుగు ఒక తెల ఉపగ్రహముగా చంద్రుని గూర్చి చాలమంది వాదించుచున్నారు. కాని ఈ విశ్వసృష్టిలో చంద్రునియొక్క మౌలికతత్వమును, అతడు నిర్వహించు భూమికను, మన పూర్వఋషులు ఉత్రించినారు. చంద్రుడను ఈ ఉపగ్రహము విశ్వసృష్టిలోని చంద్ర మౌలిక తత్వమునకు దర్పణమువంటిది. విశ్వపరివ్యాప్తుడయిన ఒక అధిదేవుడు ఈ మౌలికప్రజ్ఞపై అధిష్ఠించి ఉన్నాడు. అతని నుండి జ్ఞానకిరణములు నిరంతరము వెలువడుచుండును. కాని మన భూమి మానివన్నింటిని గ్రహించగలిగిన పరిణామదశకు ఇంకనూ చేరుకొన

కన్పడు ఈ సూర్యగ్రహము ఆధ్యాత్మిక సూర్యుని కేవలము తన నుండి ప్రతిఫలింప చేయుచున్నది. కనుక మనకు కనబడుచున్న సూర్యగ్రహము ఆధ్యాత్మిక సూర్యుని ప్రతిబింబము మాత్రమే అగుచున్నది. ఈ ప్రతిఫలనచర్య చంద్రుని మూలముననే సాధ్యమగుచున్నది.

భూమికి ఉపగ్రహముగానున్న ఈ గ్రహమూర్తిని చంద్రుడు అని మనము వ్యవహరించుచున్నాము. దీని నధిష్ఠించిన విశ్వస్థాయి దేవతను సోముడు అని వేదద్రష్టలు పరిగణించుచున్నారు. ఈ సోముడు మన సౌరకుటుంబమునకు మనస్సుగా వర్తించుచున్నాడు. ఈ మనోమయ కోశమునుండి చంద్రప్రజ్ఞ ఉద్భవించినది. ఐననూ మన భూమియొక్క మనస్సునకు అధివాసముగా చంద్రుడు ఉపకరించుచున్నాడు. అతని ప్రజ్ఞవలననే మన భూమికి సంబంధించిన పదార్థము జీవకణములుగ రూపొందుచున్నది. అంతేకాక భూమికి సూక్ష్మమైన కాంతిమయకోశము (astral body) కూడ ఉన్నది. దీనికి తోడుగా అథోస్థాయికి చెందిన మనోమయకోశము కూడ ఉన్నది. ఇవి చంద్రప్రభావమువలననే రూపొందుచున్నవి.

జ్యోతిశ్శాస్త్ర రహస్యమునే చంద్రునకు పుట్టిన బిడ్డగా బుధుని జన్మ వృత్తాంతమును గూర్చి పురాణములు వర్ణించి చెప్పుచున్నవి. వాస్తవమునకు బుధుడు సోముని బిడ్డడు. ఈ భూమిపై జన్మించిన ప్రతి జీవియందు మనస్సు ఉండును. అది దిగువకక్ష్యలో తన పాత్రను తాను నిర్వహించుచు, క్రమక్రమముగా ఉన్నత మనో మయతత్వమును జనింపచేయుచున్నది. ఈ తత్వమే మానవుని యందు చెల్లాచెదురుగా ఉన్న దివ్యతత్వముల ముద్రలనుస్వీకరించి, వానియందు అంతర్గర్భితమైన ఏకత్వసూత్రమును దర్శింపచేయును. అదియే విజ్ఞానమయ కోశమునకు జన్మకారణమగుచున్నది. విజ్ఞాన మయకోశము అనగా మానవుని విచక్షణాజ్ఞానము. ఇది మంచి, ఇది చెడు, ఇది దివ్యము, ఇది దివ్యముకానిది అని వివేచించు శక్తిని విచక్షణాజ్ఞానమని అందుము. ఇదియే బుధప్రజ్ఞలోని ప్రధా నాంశము. ప్రతి మానవునిలో పెరిగి పెద్దకావలెనను కోరిక ఉండును ఇది అధోకక్ష్యకుచెందిన మానవ స్వభావమును వ్యక్తీక రించును. అది పెరిగి పెద్దదయి పరిణతిచెంది బుద్ధియొక్క చైతన్య స్థాయిని అందుకొనును. ఈ స్థాయినుండి మానవప్రజ్ఞ దివ్యస్థాయికి

[అందువలననే బుధుడు మానవుని విజ్ఞానమయకోశమును ప్రతి బింబించుచున్నాడు] బుధుని జన్మవృత్తాంతమును గూర్చిన కథ యొకటి ఉన్నది. ఒక శిష్యునిగా చంద్రుడు బృహస్పతివద్దకు వచ్చి చేరెను. బృహస్పతి భార్యయైన తారవలన చంద్రునకు బుధుడను కుమారుడు జన్మించెను. ఈ కథయందలి జ్యోతిషార్థమును పైన వివరించితిమి. ఈ కథలో ఇమిడిన జ్యోతిషరహస్యము మనకు దృగ్గోచరముకాకుండా చంద్రగ్రహము ఒక అడ్డుతెరగా పనిచేసెను. అనగా మన మనస్సులోని అశోభస్థాయి దీనిని తప్పుగా అర్థము చేసి కొనెనని మనము అర్థము చేసికొనవలెను.

వర్తమాన పరిణామదశలో సోముడు తన కారకత్వములను రెండు విధములుగ నెరవుచున్నాడు. చంద్రుడనబడు ఈ ఉపగ్రహ ద్వారమున భూమికి సంబంధించిన అల్పవిధులను నిర్వర్తించుట మొదటి చర్య. అటులనే ఇంద్రగ్రహ ద్వారమున [Neptune] సౌర కుటుంబము మొత్తమునకు సంబంధించిన బృహత్తర దివ్యకార్యములు నిర్వర్తించుట రెండవది. యోగసాధకులకునూ, ఆధ్యాత్మ సంకేతాల అధ్యయనపరులకును ఎదురగుచున్న జ్యోతిశ్శాస్త్ర

సోముని క్రియాశీలత్వములోని ఈ రెండు విభాగములను అనుసంధానము చేసినపుడు, "ముద్రాభిజ్ఞత" అనబడు వేదవిద్యా స్వరూపము మనకు దర్శనము ఇచ్చును. ఇట్టి విద్యవలన ఆత్మజ్ఞానము సుశిక్షితమై పూర్ణజ్ఞానలబ్ధికి చక్కని రాచబాట ఏర్పడుచున్నది. "ముద్రాభిజ్ఞత" అనునది విద్యాస్వరూపములలో అత్యున్నత స్థాయికి చెందిన విద్య అగుచున్నది. ఈ విద్యావిధానమునందు శిష్యత్వము లభించవలెనన్న ఇంద్రిచంద్రుల మధ్య శుభవీక్షణ ఉండవలసిన అవసరము ఎంతయో ఉన్నది.

చంద్రునితో నిమిత్తము లేకుండగనే జీవికి ఆధ్యాత్మికపథము ఏమియూ కనబడదు. చంద్రుడు ప్రకృతిని తన తల్లిగా ఆదరించుచున్నాడు. ప్రారంభదశలో మానవుడు జంతువులవలెనే తన సహజ ప్రవృత్తులవలననే [instincts]నడిపించబడుచున్నాడు. అతనిదైనందిన చర్యలలో ఎక్కువభాగము అప్రయత్నముగా కొనసాగును. ఈ సహజ ప్రవృత్తులకు, సహజ మానస చర్యలకు, సరియైన మార్గదర్శనము అవసరమగుచున్నది. ఏలనన్న అత్యున్నతమైన మానసిక

తల్లి. తల్లి యనబడు చంద్రుని పొత్తిళ్ళలో పసికందయిన మానవుడు పెరిగి పెద్దవాడగుచున్నాడు.

జాతకచక్రమందు ఆధానలగ్నము అని ఒకటి ఉండును. [Pre-natal ascendent]. అది జన్మఎత్తబోవు జీవుని ప్రజ్ఞను సూచించును. జననకాలమందు చంద్రుడు ఆధానలగ్నముతో సమాగమమునొందిగాని, సమసప్తక స్థితిలో ఉండిగాని ఆ పసికందును తన స్వాయత్తము చేసికొనును. ఆధానలగ్న స్ఫుటభాగలతో చంద్రుని యుతిననుసరించిగాని, సమసప్తక స్థితిననుసరించిగాని, జన్మ లగ్న స్ఫుటభాగలను, గణనము చేయగల్గుదుము. ఆధానలగ్నమందు అంతర్గర్భితమయిన పరిణామము జన్మలగ్నముయొక్క రెండుదిశ లను [ప్రదక్షిణ, అప్రదక్షిణ దిశలు] చెక్కు చెదరనీయదు. చంద్రుడు ఆధానలగ్నమందు స్థితిచెందుట, జన్మలగ్నమందు స్థితి చెందుట, లేక సమసప్తక స్థితియందుండుట — ఈ స్థితివిన్యాసము చంద్రుని ఆధిపత్యము క్రింద జరుగుచున్నది. ఈ కారణమువలననే సామాన్యుని జాతకమందు జననకాల చంద్రుడు తన గోచార ప్రభావమునకును, రాశుల సంభావమునకును మిక్కిలిగా స్పందిం

వరమునకు చిహ్నముగ దివ్యలాంఛనములతో చంద్రుడు వెల్ల గొడుగై ఒప్పారుచున్నాడు అని చెప్పుటలో అతిశయోక్తి ఏమియూ లేదు. అతడు ఒక దేవతార్చన పేటిక. అది ఒక పవిత్ర దేవాలయ గర్భమువలె మానవునకు దివ్యోపకరణముగ వర్తించు సాధనమై ఉన్నది. మానవునియందు ప్రతిబింబించు భగవంతునివలె చంద్రుడు ఉపయుక్తుడగుచున్నాడు. పవిత్ర దేవాలయమునందు మూలవిరాట్టునకు తిరస్కరణ వేయుదురు [తెర]. ఆ తెరను తనంత తానుగా మానవుడే తొలగించుకొనవలయును. అంతవరకు స్వామి తెర వెనుకనే యుండును. దీనికి కారణము అతిరహస్యముగా ఉన్నది. ఈ కారణమును పురస్కరించుకొనియే అనేక మతసంప్రదాయములు దేవాలయ నిర్మాణముగావించి అందలి శిల్పసంకేతములు, గర్భధారణ యంత్రమునకు, మానవుని ఉద్గమనపథమునకు పోలికగా ఉండునట్లు తీర్చిదిద్దుచున్నవి. పైలోకములందు సూర్యుడు సృష్టి క్రియను నెరవుచున్నాడు. భూమిపై జరుగు సంతానోత్పత్తి క్రమము బింబప్రతిబింబ ప్రాయముగా చంద్రునిచే నిర్వర్తించబడుచున్నది.

సూర్యుడహః ప్రమాణమునకు అధిపతి. అట్లే చంద్రునకు

అందువలననే అతడు రోగస్థితి నుండి త్వరగా కోలుకొనుచున్నాడు. ముఖ్యముగా అంతరాయములేని రోగనివారణ కారకమగు ఆకర్షణ శక్తి సారశక్తి నుండి ప్రవహించుచున్నది. తనను పరివేష్టించిన మనుజులను గూర్చియూ, పరిసర వాతావరణమును గూర్చియూ, అతనికి సహజసిద్ధమయిన భావన ఏర్పడును. ఆ భావన సరియైనదిగా ఉండును. యోగసాధకుడైనచో, అతనికి సమాహార బృందప్రజ్ఞతో అతి సులభముగా, అనుబంధమేర్పడును. అట్లుకాక జననకాల చంద్రుడు దుస్థానస్థితి చెందిననూ, నీచచెందిననూ, అశుభదృష్టులతో దెబ్బతిన్ననూ అతని గ్రహణశక్తి లోపభూయిష్ఠముగా నుండును. రోగగ్రస్త స్పందనములను అతడు అతి సులభముగా ఆకర్షించును. రోగజీవుల మధ్య కలిగిపోవుచూ త్వరలో శక్తిహీనుడగును. యోగసాధకుని విషయమున అతడు కోరగాని సంధాన కర్తలకు ఎరయగు అవకాశము కలదు.

చీకటిలో వెన్నెల మెరసిపోవును. కనుక అది చీకటిలోని వెలుగును సూచించును. ఇంద్రచంద్రుల మధ్య ఏర్పడిన శుభవీక్షణ ఫలితముగా జాతకుడు చీకటిలో దాగిన వెలుగును తన అనుభూతికి

గలడు. నిద్రమూలమున ఆధ్యాత్మిక శిక్షణ, ముద్రాభిజ్ఞత ద్వారమున విద్యలు గ్రహించుట యనునది అతనికి సులభముగా పట్టువడును. స్ఫూర్తిప్రదాయకమగు రచనా సామర్థ్యము అతి సులభముగా అతని కైవసమంది అభివృద్ధియగును. ఏది ఏమయిననూ దృఢమయిన ఆత్మశక్తి చేయూతనీయనిదే అతడు అభివృద్ధి గాంచనేరడు. అత్యంత సూక్ష్మలోకములతో సంబంధము నెరపవలెనన్న పురుషునకు స్త్రీల సాన్నిధ్యము అత్యంతావశ్యకము అగుచున్నది. జగన్మాతయొక్క మూర్తులగు దేవతలను ధ్యానించుటచే, అతనికి ఆ శక్తి లభించును. అది మిక్కిలి సహాయమొనర్చును. జగన్మాతను గూర్చి దివ్యభావన చేసినచో, అతి త్వరలో సాధకుడు ఆమె అనుగ్రహమునకు పాత్రుడగును. ఆ అనుగ్రహబలమే అతనిని స్వామికతకు చేర్చును.

ఒక పురాణగాథ ఉన్నది. అది ఒక సంకేతము. దక్షప్రజాపతికి చంద్రునిపై కోపము వచ్చెను. అంతట అతడు చంద్రుని ఖతికించి "నీవు శుష్కించి చనిపోదువుగాక" అని శపించెను. అప్పుడు శివుడు చంద్రుని దయతో చూచెను. ఆ శాపమునుండి అతనిని

పాలకేగి, వాని ప్రభావములవలన విశ్వవ్యాప్తమయిన సోముని ప్రజ్ఞ వ్యక్తపడెను. ఈ భావనను అవగాహన చేసికొనుట చాల కష్టము. అర్థము కానప్పటికిని ఒక విషయము మాత్రము సుస్పష్టము. ఉన్నత దివ్యప్రయోజనమును పొందుటకై మానవుని మనస్సు ఊర్ధ్వోన్ముఖముగా ఉన్నత పథమును అధిగమించును. మొట్టమొదట మనస్సు అధోస్థాయి యందుండును. ధ్యానమునందు, అనగా అంతర్యామి ప్రజ్ఞలోనికి గాఢనిద్రావస్థ యందువలె సంలీనము చేయబడును. అనంతరము ఆ మనస్సుయొక్క స్థానమును ఆత్మచైతన్యము ఆక్రమించును. అపుడు మనస్సు నిర్మలమై ఉండును. తన ఉన్నత దివ్యకార్యక్రమములను అది నిర్వర్తించును. అట్టి నిర్వహణాసమయమందు మనస్సు దివ్యోన్ముఖము అగును. అంతట నిర్మలమైన అంతరంగము ఉద్బుద్ధమగును. తదుపరి దివ్యప్రయోజనములను సాధించును.

జాతకచక్రములో ఒక జీవియొక్క జననకాలము రాత్రి సమయమైనచో, చంద్రుడు దిక్చక్రముపై దర్శనీయుడగును. అట్టిస్థితి


మొక్క పెరుగవలెనన్న చంద్రగ్రహ సహకారము మిక్కిలి అవసరమగుచున్నది. తన కిరణముల ద్వారా సూర్యుడు వృక్షసంతతికి ఆహారమును సమకూర్చుచున్నాడు. మొక్కలో కంటికి అగపడు పెరుగుదల, అగపడని పెరుగుదల ఉన్నవి. మాసమునకొకపర్యాయము చంద్రబింబమునకు దృశ్యాదృశ్య స్థితులు కలుగుచుండును. చంద్రునిలోని ఈ స్థితులకునూ, మొక్కలలోని పైరెండు విధములైన పెరుగుదలలకును సంబంధము ఉన్నది. శుక్లపక్షమందు మొక్కలలోని ఆకులు, కొమ్మలు, పువ్వులు, కాయలకు; కృష్ణపక్షమందు మొక్కలలోని వేళ్ళకు ప్రచోదనము కలుగును. అందు మొదటివి కంటికి కనబడు పెరుగుదల, రెండవది కనపడనట్టి పెరుగుదల. రైతులు ఈ కారణమువలననే శుక్లపక్షమందు వెలుపలకు పెరుగు సస్యజాతుల విత్తనములను వెదజల్లుదురు. కృష్ణపక్ష ప్రారంభమున దుంపజాతులకు చెందిన మొక్కలను నాటెదరు. కృష్ణపక్ష ప్రారంభమున విత్తులను వెదజల్లినప్పుడు మాత్రమే వేరుశనగ, బంగాళదుంప, కారెట్ దుంప, బీట్‌రూట్, చిలకడదుంప మొదలగునవి ఏపుగా పెరుగును.

భావించెదరు. కాని మార్జాల సన్నిధి మన మనస్సులోని కొన్ని అంతస్థులను మాత్రమే చోదించి స్పృశించగలుగును. కాని ఆధ్యాత్మిక జ్ఞానమును అది ఏమాత్రము ప్రచోదింపలేదు. పిల్లుల కండ్లు చంద్రకళలన్నింటిని ప్రదర్శించగలవన్న విషయము మిక్కిలి ఆసక్తిదాయకమైనది.

జననకాలమందు సూర్యచంద్రుల మధ్య ఏర్పడు పంచమ, తృతీయ వీక్షణలు యోగసాధనకు మిక్కిలి ఉపయుక్తములైనట్టివి. ఈ రెండు జ్యోతిర్గోళముల మధ్య చతుర్థవీక్షణ ఏర్పడినపుడు [$90^0$] మనస్సు మిక్కిలి సుతిమెత్తనగును. ప్రశాంతత కోల్పోవును. చంచల చిత్తమేర్పడును. ఏడుదినముల కొకపరి చిత్తప్రవృత్తులలో కొట్టవచ్చినమార్పు గోచరించుచుండును. ఇట్టి సందర్భమున ఆ జాతకుని జననకాలచంద్రునితో పంచమవీక్షణగాని, తృతీయ వీక్షణగాని నెరపుచున్న జననకాల సూర్యుడు కలిగిన మరియొకవ్యక్తి సాన్నిధ్య సహాయములు అతనికి తప్పనిసరి. ఆ తోడ్పడు వ్యక్తియొక్క సంకల్పబలము, ఇతని జాతకమున చంద్రుని పాపవీక్షణలోని దుష్ఫలితములను తొలగింపజేయును. స్థిరచిత్తము కోల్పోయిన వ్యక్తిని

కూలము. అట్టివారు వేదములను అధ్యయనముచేసి అందలి దివ్యార్థ ములను వివరించగలరు. విభిన్నములైన రహస్య శాస్త్రములున్నవి. అట్టి శాస్త్రములను మననము చేసికొని వారు అధ్యాత్మవిద్యను సరియైన బాటను తీర్చిదిద్దగలుగుచున్నారు. ఇచ్చట బుధవీక్షణ విషయజాలమును హేతుయుక్తముగా విశ్లేషించి చెప్పుట అనునది వారి సందర్భమున అతిక్లిష్టమయిన విధానమగుచున్నది. జననకాల మందు వరుణగ్రహముతో [uranus] చంద్రునకు శుభవీక్షణ ఉన్నప్పుడు, ఆ జాతకునకు ఆ జన్మలో ఆధ్యాత్మిక వికాసము కల్గుట నిశ్చయమైన విషయము. అట్టి జాతకునకు పురోగామి దృక్పథము ఉండును. అతని భావములు సంకుచిత[illegible]యిన కట్టుబాట్లను మన్నించనవిగా కన్పడును. అందుచే అ[illegible]తరాధిగా పరిగణించ బడును. తనకు సాక్షాత్కా[illegible] అతడు సులభ ముగ అవగాహన చేసికొనగలడు. దా[illegible] అభివందించగలడు. దానికి చక్కని సమన్వయమును కూర్చి[illegible]. ఇది వరుణగ్రహ-

తృతీయ లేక పంచమ వీక్షణ నెరవుచున్నదనుకొనుము. అప్పుడా
శక్తి అతనిని ప్రచోదించి అతనిని అంతర్యామి ప్రజ్ఞయందు
ఉద్బుద్ధుని గావించినచో, అంతఃకరణమనబడు ఉన్నత యోగ
సారథి అతనియందు నెలకొని దాని నిర్మాణ మిక్కిలి వేగవంత
మగును. ఈ ప్రక్రియ విశేష సౌలభ్యముతోను, కౌశలముతోను
నిర్వహించబడును.



# 3. కుజుడు (MARS)

సౌరకుటుంబ సమస్తములో, సూర్య వరుణగ్రహముల తరువాత మిక్కిలి శక్తివంతమైన గ్రహము కుజుడు. వ్యావహారిక జగత్తునందు యుద్ధములపై ఇతడు ఆధిపత్యము వహించును. అట్లే ఈ గ్రహము ఆధ్యాత్మిక సాధనాక్రమమున వాటిల్లు జీవితసమరముపై అధిష్ఠించి ఉండును. అందువలననే ఉన్నతమగు ఆధ్యాత్మిక పథమును తీర్చిదిద్దుటలో ఈ కుజగ్రహ ప్రభావము ఏమాత్రము లేదని కొందరు జ్యోతిర్వేత్తలు నమ్ముచున్నారు. ఇదిసత్యదూరమైన అభిప్రాయము. ఏలననగా, కుజుడు శక్తివంతమైన ప్రాణచలనశక్తిని అనుగ్రహించును. ఇది యోగవిద్యాసాధనకు ప్రాథమికావసరమై యున్నదిగదా. కొుక్కవోని ధైర్యము, ఏ సన్నివేశమునైననూ, ఎదుర్కొని దానిని స్వాయత్తము చేసికొనగల శక్తి "ఇది నాది, ఇది నీది" అను అథోస్థాయికి చెందిన ప్రజ్ఞను ఆత్మసమర్పణము చేయగల త్యాగమున దృఢదీక్ష— ఇవి అన్నియు కుజగ్రహమను గ్రహించు ఉదాత్త దివ్యలక్షణములు. వాసవమునకు కుజుడు

చేయును. స్పష్టమైన స్వీయవ్యక్తీకరణ శక్తిని కూడ ఇతడు అను గ్రహించుచున్నాడు. దేనినైనను తక్షణమాత్రముగనే మోమాటము లేకుండ, వదులుకోగల వైరాగ్యమును శుభుడైన కుజుడు తన ప్రజ్ఞాఫలముగ అనుగ్రహించుచున్నాడు. వీనినన్నింటిని మించి కుజుడు త్యాగబుద్ధిని కలుగజేయుచున్నాడు. జయాపజయములతో నిమిత్తములేకుండ, ఒక మంచికొరకు నడుముకట్టి పోరాడుట అనునది కుజానుగ్రహము గలవానికి సహజసిద్ధమైన స్వభావము. ఒక సైనికునియందు మహోన్నత త్యాగలక్షణముండును. శ్రీకృష్ణ భగవానుడు గీతలో ఇట్లు ఉద్బోధించుచున్నాడు "అర్జునా! యుద్ధమునందు మరణించువేని స్వర్గద్వారములు అపావృతములగును." కుజునియందు నిక్షిప్తమైన దైవీగుణసంపద సుబ్రహ్మణ్యేశ్వర స్వామియందు చిత్రీకరించబడినది. ఆత్మవ్యక్తీకరణలో ఆ స్వామి నిరంతరం పెరిగి పెద్దవాడగుచుండును. అతడెన్నడునూ ఓటమి యనునది ఎరుగడు. పుట్టిన మరుక్షణమే ఆ స్వామి రాక్షసుల పీచమడచెను. శ్రీ కృష్ణ భగవానుడిట్లు సెలవిచ్చుచున్నాడు. "నియంతట నీవే ఆత్మోద్ధారణను సాధింపవలెను" [ఉద్ధరేత్
[illegible]

వైపునకు ఆకర్షితులగుదురు. వారు వెంటనే మళ్లు అవతలి వైపు మొగ్గ చూపగా, వారిలో అత్యధికము మనకు పరమ భక్తాగ్రేసరులుగా దర్శనమిచ్చెదరు. వారిచే మహత్తరములైన దివ్యకార్యములు సాధించబడును. వారియందు విశాల దృక్పథముండును. కరుణార్ద్రదృష్టి యుండును. త్యాగనిరతి యుండును. ఈ దివ్యలక్షణముల ద్వారా వారు ఆధ్యాత్మికాభ్యున్నతిని పొందగలరు. ఏ మేధాశక్తియూ, ఏ హేతువాదశక్తియూ వారియందు వికసించి వారు అనుసరించు దివ్యసాధనకు చేయూతనీయవలసిన అవసరములేదు. [మేధతో నిమిత్తములేకయే వారియందు ఆధ్యాత్మిక పురోగతి సూటిగా సాధ్యమగుచున్నది.]

యోగసాధనలో మొదటి దశయందు పరమగురువుల దివ్య ప్రబోధములను అందుకొనుటకై సాధకుడు సముచితమగు సందర్భముండును. ఈ విధానములో కుజుడు ప్రధాన భూమికను నిర్వహించుచున్నాడు. సాధారణమయిన మహాజన సమూహము ననుసరించు స్థాయిలో ప్రజ్ఞగల మానవుడు ద్వంద్వవైరుధ్యములచే చుట్టుముట్టబడును. [వ్యక్తియందు సగభాగముగానుండు స్థూల

చుండును. కాని బహిర్ముఖమయిన వ్యక్తిత్వ స్థాయినికూడ దాటి, ఆత్మస్థాయిలో అడుగుపెట్టిన వారిలో ఇట్టి స్పందనములు వ్యక్త పడవు. ఇక క్రిందదశలలో మాత్రమే కొట్టుమిట్టాడు వ్యక్తులందు స్పందనశక్తి వారి జీవశక్తిని ప్రేరేపించి కార్యరంగమునందు దుముకునట్లు చేయును. అప్పుడది సాంఘిక రాజకీయ సంఘర్షణలకు ప్రోవతీయును. జాతులమధ్య, దేశములమధ్య, వ్యక్తులమధ్య, వారి సిద్ధాంతములమధ్య ఘర్షణలు చెలరేగును. వానికి సంబంధించిన స్పందన, ప్రతి స్పందనములన్నియూ వ్యక్తియందు ద్యోతకము లగును. ఇది కుజునిచే నిర్వహించబడుచున్న నాటకములోని ఒక అంకము మాత్రమే అగుచున్నది. కాని మానవునిలోనున్న పాశవిక ప్రవృత్తులను క్షాళనమొనర్చి, అతనిలోని అధోస్థాయిని పవిత్రీకరించి ద్వంద్వములు కల్పించు వైరుధ్యములయొక్క అగ్ని పరీక్షలన్నింటిని అతిక్రమింపజేయుగల శక్తి కుజునిచే కల్పించబడు చున్నది. ఈ సందర్భమున ఈ గ్రహమునకు, అతని గురునకు శుభ వీక్షణ అత్యంత ఆవశ్యకమగుచున్నది.

ఈ వ్యావహారిక జగత్తు ద్వంద్వ వైరుధ్యవిలసితమైనట్టిది.

రక్తవర్ణము చక్షురింద్రియమునకు ప్రచోదనము కలిగించును. తత్ ఫలితముగ మనస్సునందు తీవ్రస్పందనములు కలుగును. రక్తమునందు ఇనుపధాతువు మిళితమై ఉన్నది. పైన చెప్పబడినవన్నియూ కుజుని ఆధిపత్యమునందు కలవు. రక్తమునందు కొన్ని రసాయనిక చర్యలు జరుగుటచే బలీయమైన కామోద్వేగములు ఉత్పన్నములగుచున్నవి. రక్తమునుండి సంతానోత్పత్తికి అనుకూలపడు జీవరసములు సముద్భవమగు ఒక జీవరసాయన ప్రక్రియ ఉన్నది. ఆ ప్రక్రియపై కుజుడు ఆధిపత్యము వహించుచున్నాడు. అన్నమయ కోశమునకు, మనోమయకోశమునకు మధ్య ఒక అనుసంధానకర్తగా ప్రాణమయకోశము వర్తించుచున్నది. ఇది కుజగ్రహ స్పందనములచే ఏర్పడిన పాంచజన్యము వంటిది. [గట్టిపెంకు, a shell] ప్రాణశక్తిని స్వాయత్తమొనర్చుకొనగల జవసత్వములను కుజుడు మనకు గ్రహించుచున్నాడు. కనుక మనలో కాముకమనబడుపశువువిచ్చలవిడిగా సంచరించుచుండును. దానిని మచ్చిక చేసికొనవలయును. మానవుడు కండరములను పెంచి భీమబలుడగుచున్నాడు. ఆ భీమబలము అనేకములయిన అగ్నిపరీక్షలకు లోనగును. వానిని తట్టుకొని

నమ్ముదురు. మూలాధారము పైననూ, స్వాధిష్ఠాన కేంద్రముపైననూ కుజుని ఆధిపత్యమున్నది. ఈ రెండు కేంద్రములు భౌతిక చర్యలను ప్రేరేపించును. వానికి సత్వశుద్ధిని చేకూర్చు యోగసాధనా క్రమమున్నది. మూలాధార కేంద్రమునకు చెందిన సమున్నత దివ్యకారకత్వములను ప్రచోదించుట, స్వాధిష్ఠాన కేంద్రములోని పాపాగ్ని నుండి కుండలినీ శక్తిని ఉద్బోధించుట— ఈ సమస్తము కుజుని ఆధిపత్యము క్రిందికి వచ్చుచున్నది.

ఉన్నత దివ్యస్థాయిలో ఉన్న పరమగురు పరంపరను, వారి శిష్యపరంపరను మానవునితో అనుసంధానము చేయించునది భూమి పుత్రుడైన ఈ కుజుడే అగుచున్నాడు. మరల వంతెనంటి సమున్నత స్థాయియందు సహస్రార కేంద్రపు దివ్యకార్యక్రమములు, దానితో సంబంధించిన దివ్యప్రబోధములు కుజాధిపత్యము క్రిందికి వచ్చుచున్నవి. మీనరాశిపై వరుణునకు [Uranus] కొంత ఆధిపత్యమున్నది. ఆ రాశి కుజునకు స్వక్షేత్రము కనుక దానిపై అతనికి ఆధిపత్యమున్నది. ఆ వరుణదేవునితో చేయిచేయి కలిపి కుజుడు మహోన్నత దివ్యకారకత్వముల సమస్తమును నిర్వహించు

మొదటి ఫలితము ఇట్లుండును. శక్తివంతుడైన పురుషుడు తన కోరికలను తృప్తిపరుచుకొనుటకై స్త్రీ సౌందర్యమును స్వాయత్తము చేసికొన ప్రయత్నించును. వాస్తవమునకు స్త్రీయందు సహితమైన సహజ స్వభావము ఏది? స్వీయరక్షణకై పురుషశక్తిని ఆశ్రయించుటయే ఆమె సహజప్రవృత్తి. తత్ ఫలితముగ ప్రాథమికస్థాయి మానవుడు శారీరక శిక్షాస్మృతి రూపమున [భౌతిక శిక్షాస్మృతి], స్త్రీకి అనేక కష్టపరంపరలను సకల మానసిక శారీరక వేదనలను మాత్రమే వరప్రసాదములుగా అనుగ్రహించి ఉన్నాడు. స్త్రీ వీని నన్నింటిని ఓర్పుతో భరించవలసి వచ్చెను. ఆమెయందు మూర్తీభవించిన ఆత్మసంయమము, సహిష్ణుత, క్షమాగుణము అను దివ్యలక్షణములు పురుషుని పశుశక్తికి కోమలత్వము చేకూర్చిపెట్టినవి. ఇప్పుడిక ఆశించిన ఫలితము మరొక విధముగా ఉండును. ఈసందర్భమున లలితలలితములయిన రూపముల ద్వారమున సౌందర్య వ్యక్తీకరణ జరుగుటయే ఆ ఫలితము. ఉగ్రరాక్షస ప్రవృత్తికలిగిన ప్రాథమికస్థాయి మానవజాతి ఒకానొక దివ్యసౌందర్య జగత్తునకు పరివర్తన చెందెను. చివరకు మానవ రూపములో శక్తిసౌందర్యముల

షణ్మాత్రోచ్చారణ సామర్థ్యము గల మంత్రముతో ఆ స్వామిని ఆవాహనచేసినచో సాధకుడు అరిషడ్వర్గమును, ద్వంద్వములను అతిక్రమించి ఆరు దివ్యలక్షణములను స్వాయత్తమొనర్చుకొన గలడు. ఈ ఆరు లక్షణములు ఆరు రీతులుగానున్న ఆత్మ వ్యక్తీకరణలుగా వర్తించుచున్నవి. అవి షట్చక్రముల ద్వారమున పని చేయుచున్నవి. అవి రాశిచక్రములోని ద్వాదశరాశులను 6 జతలుగా పునర్వర్గీకరించి తమ ప్రభావమును నెరపుచున్నవి. ప్రతి ఒకరాశి తనకు సమసప్తకమందున్న మరియొక రాశితో సంలీనమొందు చున్నది. అంతట అవి రెండునూకలిసి పరస్పర పూరణములుగా వర్తించుచున్నవి. అదియే ఆ జతలరాశులుగా వర్గీకరించబడిన 12 రాశులయొక్క ప్రభావము. పైన చెప్పబడిన ఆ షడక్షర మంత్రము ఇది. "శ-ర-వ-ణ-భ-వ". ప్రాచీన ఋషిపుంగవులు అనుగ్రహించిన మహాశక్తిమంతములయిన మంత్రములలో ఇది ఒకటి. ఈ మంత్ర ద్రష్ట అగస్త్యమహర్షి. ఈ మంత్రముయొక్క మంత్రతరంగ ప్రభావ ముచే తన శిష్యులలో అనేకులను ఈయన ఆత్మప్రబోధితులను గావించి మార్గదర్శనము గావించెను. ఈ మహర్షి గాథను ఒక

త్రించినట్టి దైవకార్యము సుబోధకమగును. వారు కుంభరాశికి అధిపతియైన వరుణుని ఆధిపత్యము క్రిందకువచ్చునట్లు మేషరాశిని సముద్ధరించెను. [కుజవరుణుల మధ్య 60° శుభవీక్షణయొక్క-ఫలితము]. కుంభరాశియూ దానికి సంబంధించిన గురుపరంపరయూ, సింహారాశి సహాయమున ఆధ్యాత్మికముగా పురోగమించు మానవ జాతిని ఉత్పన్నమొనర్చుచున్నారు. ఇది ఒక దివ్యసృష్టి అను విషయమును కూడ మనము గుర్తుంచుకొనవలెను. ఇకపైన నుడివిన మంత్రములోని బీజాక్షర ధ్వనులపై మిథున, వృషభ, తులా, సింహా, మేషరాశుల ఆధిపత్యమున్నది. ఈ మేషరాశి పైన నుడివిన రాశులన్నిటిని అనుసంధానము గావించుచున్నది. అంతేకాక కుంభ రాశి మిథునములో పంచమ శుభవీక్షణను, అట్లే వృషభ, కన్యా రాశులునూ, తులా, కుంభములునూ, పంచమవీక్షణ కలిగిఉన్నవి. కుంభ, సింహారాశులు సమసప్తక స్థితిని నెరవుచున్నవను విషయమును గూఢ మనము గుర్తుంచుకొనవలయును. ఈ కుమారస్వామిపై ధ్యానము నిలువుటకు పవిత్రమైన ఒక సంకేతమున్నది. అది ఒకే బిందువు ఆధారముగా పైకి మొనదేలిన షట్భుజాకృతి. ఇది

ఈ కుమారస్వామి అవతరణగాథ సమస్తము దివ్యతత్వ సమన్విత మయిన జ్యోతిష్కరణము. మానవుని "అహం"కారము [నేను అను పరిమితత్వము] కూడ దేవునియుండి ఆవిర్భవించినదే. అందులోనికి దివ్యతత్వము ఒక మెఱుపువలె ప్రవేశించి, మానవుని ఉద్ధరించును. మహత్తరమైన ఆ దివ్యావతరణమునే ఒక దివ్యోపదేశముగా ఈ [గ]థ ఆవిష్కరించుచున్నది. ఇందొక విషయమును మనము గ్రహించ వలెను. ఈ కుమారస్వామి మంత్రమునందు రెండు బీజాక్షరములను [క]లిపినచో "శివ" అను తారకనామము మనకు లభ్యమగును.

కుజుని కారకత్వములు ప్రవర్తించుమార్గము ఇట్లుండును. జడ పదార్థము ఘనీభవించి గురుతరభారముతో నిండిఉండును. అది [వా]హనలు తేలి ప్రాణశక్తియొక్క తళతళల పదనుటంచుగా రూపొందు [న]దే ఆ మార్గము. భారవహమై ఆపదనుటంచులు తేలిన ఆయుధ ములపై కుజాధిపత్యమున్నదని చెప్పుటలోని పరమార్థమిదియే. [శ]ూలాగ్రము యొక్క ఆకారములు, త్రిముఖాకృతిలో తీర్చిదిద్ద

ఉన్నత దివ్యలోకములకును అధోజగత్తునకును మధ్య అనుసంధానమును నెరపు ప్రజ్ఞయే బుధుడు. ఈ కారణముచే ఇతడు దేవదూతయని వ్యవహరింపబడుచున్నాడు. అంతేకాక ఇతడు దేవతల వాక్స్వరూపము కూడ అగుచున్నాడు. దేవతా స్వరూపులయిన కొందరికి, ఇతడు మధ్యవర్తిగా కూడ వర్తించుచున్నాడు. ఈ బుధుడు దేవలోకమునకు చెందిన రసవాద విద్యారహస్యవేత్త. మానవునియందు అధోస్థాయికి చెందిన త్రిభుజ సంకేతమొకటి ఉన్నది. మూలాధార కేంద్రము, స్వాధిష్ఠాన కేంద్రము, మణిపూరక కేంద్రము కలుపగా ఇది ఏర్పడును. దానికి చెందిన నీచ ధాతువులు మూడున్నవి. వానిని పరివర్తన మొనర్చి, లోహరాజముగా రూపొందించగల ప్రజ్ఞావంతుడే బుధుడు. తదనంతరము ఈ లోహరాజములో దివ్యస్థాయికి చెందిన త్రిభుజసంకేతము మరొకటి మానవునిలో రూపుదాల్చును. అది ఉన్నతమైన దివ్యస్థాయికి చెందినట్టిది. ఈ సంకేతచిత్రములో సహస్రారము, ఆజ్ఞా

యొక్క జన్మస్థానము. హృదయాంతరమున "నేను" అనబడు అంతర్యామి ప్రజ్ఞ ఉండును. మానవుడుచ్చరించు వాక్కు అక్కడినుండి ప్రాదుర్భవించును. అది ఆజ్ఞాచక్రమునకు చేరుకొని అచ్చట "భావ ముద్రగా" పరివర్తన చెందును. అచ్చట మరల బుధుని శక్తివలన, భావముద్ర మరల కేవలభావముగా, పరివర్తనము చెంది చివరకు భాషారూపముగా వెలువడును. అప్పుడు నాదతంత్రుల ద్వారమున బహిర్గతమగును. సామాన్య మానవునిలో వాగుచ్చారణ పద్ధతి ఈ విధముగా ఉండును. జ్యోతిశ్శాస్త్రవేత్తలు బుధుని భాషాధిపతిగా సంభావించుటలో అతి గంభీరమైన సత్యమున్నది. జాతక చక్రములో బుధునకు పాపసంబంధమున్నప్పుడు, ఆ జాతకుని స్వీయ వ్యక్తీకరణ లోపించుచున్నది. అతని వాక్కు ఇతరులకు ఆదేశముగా లేదు. అట్లే ఇతరుల మనస్సులను ఆకట్టుకొనలేదు.

మానవుడుచ్చరించునప్పుడు, అతని నిశ్వాస నాభిస్థానము నుండి ఊర్ధ్వముఖమైన ఒకానొక శక్తిని ప్రసరింపజేయును. దీనిని అధోస్థాయియందున్న త్రిగుణాత్మక సంకేతముతో బుధునకేర్పడిన అనుసంధానమని చెప్పవచ్చును. తాను భాషించు వాక్కుమూలాలను

సోపానము వహించుటయు అతి ప్రముఖమైన ప్రప్రథమ యోగ సాధనా ప్రక్రియయగుచున్నది. వాగ్రూపములోని భావవక్రీకరణను నిరోధించుట తరువాతి మెట్టు. ఇక దీనితరువాత మెట్టు మనస్సునందును, వాక్కునందును ఇతరులను సరితూచెడు వాక్కును సర్వసమర్పణచేయుట అనగా ఇతరులను గూర్చి తన అభిప్రాయములను సర్వసమర్పణచేయుట, అని అర్థము. జాగ్రత్తతో కూడిన భావ విశ్లేషణ, భావముయొక్క మూలము ననుభూతినందుట, దీనికి సరిగా ఒదిగిపోవు పదజాలమును ఎన్నుకొనుట, ఆ పదజాలపు అర్హతను గుర్తించుట ఆ పదజాలము తన హృదయమునుండి వెల్లుబుకుట తర్వాతి సోపానము. ఇట్లు పైసోపానముల మీదుగా, యోగసాధనను నిర్వర్తించునపుడు ఈ వాక్కులు మంత్రరూపమగును. అప్పుడు మాత్రమే జీవి జననకాల బుధుడు దేవతల ఉచ్చారణ సామర్థ్యమై, దేవవాణియై తన ధర్మమును నిర్వర్తించువాడగుచున్నాడు. అప్పుడే ప్రజ్ఞాఘనులైన దేవతల సృష్టికర్మ నిర్వాహణమును ఆ సాధకునకు వ్యక్తపడును. అప్పుడతడు దానిని భాషారూపములో వ్యక్తపరచగల సమర్థుడగుచున్నాడు. మన ముచ్చరించు ప్రతివాక్కు విశ్వరూప

ఆ వాక్కును గ్రహించును. ఇంతకు పూర్వమే శ్వాసప్రక్రియ చేతనూ, నాదతంత్రులచేతనూ ఉత్పన్నమయిన వాగ్రూపమును బుధుడు పరివర్తనముగావించి అంతఃప్రయత్న ద్వారమున, వెలువరించును. ఆ విధముగా మానవునిలో జనింపించిన వాక్పరిణామమునకు మానవునకున్నటులే రెండు దశలున్నవి. బుద్ధికి క్రిందిస్థాయిలో ఉన్న వాగుచ్చారణచర్య బుధాధిపత్యము లోనిది. దివ్యస్థాయిలో ఉన్న ప్రణవవాక్కు సూటిగా, క్రిందికి అవతరించు వాక్కుయొక్క ముద్రాంచిత రూపమును ధరించును. ఉన్నత దివ్యరూపమెత్తిన ఈ వాక్కు బృహస్పతియొక్క ఆధిపత్యములోనిది. వాక్సంబంధముగా బుధ, గురుల మధ్యనున్న ఈ బంధము మిథున, ధనూరాశుల సమసప్తక స్థితిచే సూచించబడుచున్నది.

బుధునితో దీటుగా విశ్వోన్నతస్థాయియందు ప్రవర్తించుచున్న దివ్యప్రజ్ఞ ఒకటి కలదు. అది నారదునిగా వ్యక్తీకరణ చెందుచున్నది. మానవునిలోని అథోస్థాయీ త్రిపుటికిని, ఉన్నత స్థాయి త్రిపుటికిని అనుసంధానము నెరవుచున్న రెండుముడులున్నవి. అవియే సమగ్రమయిన వాగ్యంత్రముగా రూపొందుచున్నవి.దానిని

ప్రత్యక్షసంబంధము కలవాడే మన నారదుడు. ఆ వైకుంఠలోకము నుండి నారదుడు వెడలివచ్చును. అంతట అతడు భూలోకమునకు దిగివచ్చును. తాను మెట్టిన ప్రతిలోకమును నారాయణమయముగా తీర్చిదిద్దును. సామాన్యమానవునిలో క్రిందిస్థాయికి చెందిన ప్రజ్ఞ యందు వాక్క్రియాశీలత్వము తన క్రీడను నెరపును. అప్పుడది చర్చలకు, భేదాభిప్రాయములకు, వ్యక్తిగతభావనలకు, త్రోవ తీయును. ఈ దశయందు ఆ వాక్కు తీవ్రవైఫల్యము చెంది పరస్పరావగాహనకు సాధనముగా ఉపయోగపడుటలేదు. ప్రతి మానవుడు ఒక్కొక్క వాక్కునకు తనకు తోచినరీతిలో స్పందించుచున్నాడు. ఈ స్పందనరీతి అతని పూర్వజన్మ కర్మానుబంధములపై, సంస్కారములపై ఆధారపడిఉన్నది. వాక్ప్రయోగము సూక్ష్మతరమయినంత కొలది, అర్థ వైవిధ్యము కొండంతలగుచుండును. అప్పుడు మానవు లుపయోగించు పదములు సుస్పష్టమైన అర్థమునిచ్చు సామర్థ్యమును కోల్పోవుచున్నవి. ఈకారణముచేతనే నారదుడు "కలహాశనుడుగా" వర్ణించబడుచున్నాడు. ఆత్మజ్ఞానోపదేశమునకు, వాక్కుయొక్క వ్యక్తీకరణ పద్ధతి ఒకటి ఉన్నది. దానిని "చిన్మయవాఙ్ముద్ర" అని [illegible]

జేశముల మూలమునను, దివ్యప్రబోధముల చేతను, బృహద్రక్షా స్థాయియందుండు ఆధ్యాత్మిక శిక్షణముల మూలమునను, ఉన్నత లోకములకు చెందిన జ్ఞానమును తన సహచరులకు ప్రసరింపచేయుచున్నాడు. ఇతరులను కూడగట్టుకొనివచ్చు కుశాగ్రబుద్ధి అతని యందుండును. కాని క్రిందిలోకములవరకే తన ప్రజ్ఞను పరిమితము చేసికొనిన జాతకుడు బుధాధిపత్య పరిధిక్రిందకు వచ్చినయెడల, అతనియందు ధ్యేయనిష్ఠ లేమి, నిష్ప్రయోజకత్వము మూర్తీభవించి యుండును. అతని జీవితమందు ఏ ఉన్నతాదర్శము ఐనను కన్పడదు. అతడు ఏ ధర్మమును నిర్వహించలేడు. అతని లక్షణము చాల విచిత్రముగా నుండును. అతడు ప్రయోజనశూన్యమైన అనేక సమస్యలను సృష్టించుచుండును. విషయములను వక్రీకరించును. "శేవషజము" బలిసిన వేదాంతివలె, గొప్ప ఆలోచనాశీలివలె, మాటలగారడీలోని ఉడువులు చూపుచూ, ఇతరులను గందరగోళపరచును. ఈ విధముగా అతడు మేధాసంబంధమయిన తళుకుబెళుకు తనమును ప్రదర్శించుటలో ఎదుగుచుండును. వ్యావహారిక జగత్తునందు బుధుడు క్రయవిక్రయకారకత్వమును నెరపును. ఆధ్యాత్మిక

లుప్తమగుచున్నవి. ఇంక కొందరున్నారు. కొందరేమి! అనేకులు అట్టివారే. వారు ఇతరుల భావపరంపరను ప్రోగుచేయుదురు. వానిని ప్రదర్శించి ప్రతిభావంతులైన మననశీలురుగా ఈ ప్రపంచమున చలామణి అగుచున్నారు. ఇది అంతయూ మానవుని మేధాసంపదకు సంబంధించిన క్రయవిక్రయ వాణిజ్యమగుచున్నది. ఇదియే బుధుని క్రయవిక్రయ కారకత్వపు వైఖరీవిన్యాసము.

బుధునితో శుభవీక్షణ నెరపు ఏ గ్రహమయిననూ తన ప్రభావముచే మానవుని వ్యక్తిత్వమునకు మంచి లక్షణములను సమకూర్చిపెట్టును. అట్టి శుభవీక్షణ నెరపుచున్న గ్రహము ఆ జాతకుని జీవితమునందును, అతని భావమునందునూ, వాక్కునందునూ సమగ్ర వ్యాఖ్యానరూపమొందును. మిథునరాశిలో రెండవ అర్థభాగము "వీణాపాణి అయిన స్త్రీ" సంకేతచిత్రము కలది. బుధుడు ఆ రాశియందు ఆ అర్థభాగమున స్థితిచెంది, ఇంద్రగ్రహముతో శుభవీక్షణఅగు కోణదృష్టి నెరపుచున్నప్పుడు, అపురూపమైన సంగీత నాదఝురి ఉరకలెత్తును. మిథునరాశిలో ఆ సంకేతచిత్రము మధ్య, వీణాపాణి అయిన ఆ తల్లివద్ద బుధుడు స్థితిచెంది ఇంద్ర

ద్వారా అతడు చదువగలడు. అందలి రహస్యములను విప్పిచెప్పగలడు. ఆ భాషయందు అతి నిగూఢముగానున్న దివ్యతత్వమును అతడు ఆవిష్కరించగలడు. సరియైన దివ్యోపదేశముల ద్వారమున, అశ్వినీదేవతలయొక్కయూ, మిత్రావరుణులయొక్కయూ, ప్రభావమునకు అతడు దివ్యస్పందనములను పొందును. కుంభరాశియొక్క సాంఖ్యక బీజశక్తిని అతడు గుర్తించగలడు. సకల లోకములకు చెందిన సూక్ష్మపరమాణువులను, జీవకణములను అతడు సృష్టించగలడు. పైన నుడివిన బుధుడు, శనితో పంచమ, తృతీయ శుభ వీక్షణ నెరవునపుడు ఇతరుల అల్పత్వమును, ఇతరుల లోపములను అతడు తెలిసికొనగలడు. ఇది అప్రయత్నముగా అతనియందు జరుగును. లోపములు, బలహీనతలుగల ఇతరులను అనతికాలములోనే ఉద్ధరించి, వారికి సరియైన మార్గములను చూపగలడు. వారిని ఆ మార్గమువెంట శీఘ్రముగా నడిపించగలడు. అతడు అతి కఠినమైన క్రమశిక్షణ నొసంగు వ్యక్తియగును. ఒక మంచి కార్యకర్తగా అతడు రూపొందును. జనులను సమీకరించును. ఇతరులయందలి గుణవిశేషములను వెలికిగొనివచ్చి, ప్రదర్శింపజేయును. ఆ బుధుడే

మయిన జగత్తుకు చెందిన సప్తమ కక్ష్యకును అనుసంధానము ఏర్పడు చున్నది. ఆ ఉన్నత దివ్యలోకమే శ్రీమన్నారాయణుని వైకుంఠ ధామము. ఆ వైకుంఠధామములో, ధ్రువతారకా కుటుంబమునకు ఏర్పడు అనుసంధానము నారదమునియొక్క దివ్యప్రబోధము ద్వారా సంభవించెను.

గర్భస్థ జీవియొక్క ప్రజ్ఞపై, బుధుని ఆధిపత్యమున్నది. ధ్రువ తారయొక్క పర్యవేక్షణలో, మాతృగర్భమందున్న జీవి తన సహస్రార కేంద్రమును నిర్మించుకొన గలుగును. ఆ ధ్రువతారయే బుధ ప్రభావముచే, విశుద్ధికేంద్రమును నిర్మించుకొనగలుగును. క్రమ క్రమముగా బుధగ్రహ పురోగమనము, ఆధాన జన్మచక్రము నుండి (Prenatal Chart) నిరాటంకముగా ముందుకుసాగి, విశుద్ధికేంద్రము సమగ్రరూపము ధరించును. గర్భవతి అయిన శ్రీ వేదపురాణేతి హాసములను చదువుట మూలమునగాని, ఒక మహానుభావుని బోధల ద్వారాగాని అనుకోకుండా దివ్యోపదేశములను గ్రహించును. అట్టి గ్రహణశక్తి ఆధాన జన్మచక్రముపై బుధునియొక్క గోచారవశమున జరుగుచున్నది. గర్భస్థశిశువు వేదవేదాంగ విజ్ఞానమును గ్రహించి.

# 5. బృహస్పతి [JUPITER]

మనకు కనబడు సృష్టిఅంతయు క్రమబద్ధమైన ఒకానొక కూర్పును, లేక అమరికను కలిగిఉన్నది. సృష్టియందలి వస్తుజాలమును క్రమముగా అమర్చినపుడు, ఆ అమరికలో అంతర్లీనముగా ఒక శక్తి దాగిఉండును. దృశ్యమానమగుచున్న ఈ మహావిశ్వమునందు ఒకానొక యోగశక్తి ఉన్నది. అది ఈ విశ్వమును సమస్థితియందు ఉంచును. అది ఒక సమతూకము. అది విచ్ఛిన్నమైనచో, ఈ విశ్వమంతయూ ఏమియూలేనట్టి గగనములోనికి ప్రత్యాహరించబడును. లేక సంలీనమగును. మరల ఈ సంలీనము తరువాత, ఈ సమస్త విశ్వము యథాపూర్వముగా తిరిగి అమర్చబడును. [ధాతా యథా పూర్వమకల్పయన్."] దానివలన సృష్టికి సమస్థితి తీసికొనిరాబడును. క్రమబద్ధమైన కూర్పులో ఒక శక్తి దాగిఉన్నదని చెప్పితిమికదా! దానిని ఒక ఘటములోని విద్యుచ్ఛక్తితో పోల్చవచ్చును. విద్యుత్ ఘటములోని ఏ విడిభాగములోనూ విద్యుత్ ఉండదు. ఆ ఘటములోని విడిన భాగములను ఒక క్రమపద్ధతిలో అమరించినపుడు మనము

అగుచున్నది. విశ్వాకర్ష్యలో బృహస్పతికి సంబంధించిన ఒకానొక ఉన్నత దివ్యోన్నత ప్రజ్ఞకలదు. దానికి "శక్రుడు" అని పేరు. శక్రుడు అనగా గభీర దివ్యజ్ఞానమునకు ప్రభువు అని అర్థము. ఈ వ్యావహారిక జగత్తునందు అనేకములైన మతవిషయిక కార్యక్రమములున్నవి. అనేకమయిన అర్చనాపద్ధతులున్నవి. వివిధములైన దేవాలయ వాస్తుశాస్త్రములున్నవి. ఇవి అన్నియు బృహస్పతి అధిపత్యము క్రిందికి వచ్చును.

భౌతిక ప్రపంచముయొక్క నిలకడకు డబ్బు అనునది ఒక సాధనమగుచున్నది. సామాజిక జీవనమును కొనసాగించుటకు, ఆ జీవనమునందు ఒక క్రమపద్ధతిని నెలకొల్పుటకు మానవుడు ధనమును ఉపయోగించుచున్నాడు. తన ఆస్తిపాస్తుల యొక్క సమస్థితిని నిలబెట్టుట కొరకు డబ్బు ఉపయోగపడుచున్నది. ఈ కారణముచే బృహస్పతికి భాగ్యకారకత్వము లభించినది. అంతేకాక ప్రభుత్వమునకు చెందిన కోశాగారములపై బృహస్పతి ఆధిపత్యమున్నది. దీనికి తోడుగా ఆర్థిక విషయజాలముపై బృహస్పతి తన కారకత్వమును నెరపుచున్నాడు. ప్రపంచముయొక్క భౌతికస్థితి రూపొందు

భగవానుడు తనచేత ఖడ్గము దాల్చి, తెల్లగుర్రముపై స్వారీ చేయుచూ, న్యాయ, ధర్మసంస్థాపనకొరకు ఈ భూమిపై అవతరించబోవుచున్నాడు. ఈ అవతరణము "తిష్య" అనబడు నక్షత్రమండలమందు ఎక్కువ గ్రహములకూటమి ఏర్పడినపుడు జరుగబోవుచున్నది. ఈ అవతరణదినమునే "తీర్పుదినము" అని కూడ పెద్దలు ప్రవచించిరి. ఈ నక్షత్రమండలము బృహస్పతియొక్క ఉచ్చరాశియైన కర్కాటకమందున్నది. దీనినే పుష్యమీ, నక్షత్రమండలమని అందురు.

విశ్వాతీత కక్ష్యయందు చోటు అనబడు ఆకాశము ఉద్భవించును. అది ప్రతి విశ్వగోళమును పరివేష్టించి ఉండును. ఈ ఆకాశతత్వము బృహస్పతి కారణముగా గుర్తించబడుచున్నది. ఈ గురుగ్రహము నాదశక్తిద్వారా ఆకాశమును సృష్టించును. అతడు "ఖం" అను నాదమును ఉచ్చరించగా, అంతర్గర్భితమైన ప్రజ్ఞ, ఆకాశమందు మేల్కొనును. ఆ నాదముయొక్క స్పందనములు ఆ ప్రజ్ఞకు ఒక మేలుకొలుపు వంటిది. జాతకములో వ్యక్తి శ్రవణశక్తిపై బృహస్పతి ఆధిపత్యము వహించుచున్నాడు.

ష్టగా జరుగును. ఇది బృహస్పతిచే ఉత్పన్నమగుచున్నది. నాదము లను ఒక క్రమపద్ధతిలో వర్గీకరించినపుడు, అవి వాక్కులుగనూ, వాక్యములుగనూ అమరిక చెందును. ఈ కూర్పు 'హస్త' అను తారకనందున్న మరియొక విశ్వప్రజ్ఞచే నిర్వహించబడి, అతని ఆధి పత్యపరిధికి ఒదిగిపోవుచున్నది. ఈ విశ్వప్రజ్ఞను "గణపతి" అని వ్యవహరించుచున్నాము. గణపతి యనగా వాక్కులయొక్క గణము లకు అధిపతియని అర్థము. ఈ హస్తాతారక స్వరూపము ఏనుగు తల వలె రూపొందుచున్నది. గజముఖునినే భాగ్యప్రదాతగనూ, జ్ఞాన ప్రదాతగనూ, మనము అర్చించుచున్నాము. అతడు బృహస్పతి ద్వారా మన భూమిపై ప్రభావమును ప్రదర్శించుచున్నాడు. జాతక చక్రములోగాని, దేవమాన జాతకచక్రములోగాని బృహస్పతికి పాపసంబంధమేర్పడినపుడు ఆ జాతకుడు గణపతిని ధ్యానించినచో ఆ పాపఫలములు తొలగిపోవును. ఇతడే గజముఖుడు. ఏనుగు బృహస్పతి ఆధిపత్యము క్రిందకు వచ్చు జంతువు. ఇది చాలా ఆసక్తి కరమైన విషయము.

త్రిభుజాకృతి సంకేతభావన బృహస్పతి ప్రభావమువలనే

హిందువులు పవిత్రముగా భావించు రావిచెట్టు [అశ్వత్థ వృక్షము] బృహస్పతికి చెందినట్టిది. ఒక జాతకునకు బృహస్పతి పాప వీక్షణ కలిగిఉన్నచో, ఆ పాపఫలితము తొలగిపోవుటకు, అతడు రావిచెట్టుక్రింద శయనించి, అన్నపానీయములను అచ్చటనే సేవించవలెను. అతడు ఆ అశ్వత్థవృక్షమును పూజించవలెను. లేక, దాని వ్రేళ్ళను, ఆకులను యజ్ఞాహుతిగా సమర్పించవలెను. శ్రద్ధాభక్తులతో హోమమాచరించువాడు ఈ అశ్వత్థ మూలములను పూజించును. గురువారములందు ఈ వ్రేళ్ళను నీటిలోనానబెట్టి పావనతీర్థమును సేకరించి, స్వీకరించును.

కొన్ని భావములను ఒక ప్రత్యేక క్రమములో ఉత్పన్నము చేసినపుడుకాని, కొన్ని వాస్తవములను మనస్సునకు ఎరుకపరచినపుడుకాని, కొన్ని సన్నివేశములను ఒక కథగా కూర్చినపుడుగాని, అమోఘములైన శక్తులు ఉత్పన్నములగును. అవి మానవుని సంపూర్ణముగా పరివర్తన పొందించు సామర్థ్యముకలవై యుండును. ఈ ప్రభావముచే మానవుడు ఒక కక్ష్యనుండి, మరొక కక్ష్యకు పరివర్తనపొంది మహోన్నతుడుగా వ్యక్తమగును. అర్థవాదద్వారము

నిత్యవర్తమానములుగనే భాసించుచున్నవి. యుగయుగాంతరముల, కల్పాంతముల, కల్పాంతరముల సృష్టి విన్యాసమంతయూ ఆ పర్వ స్కంధ నిర్వహణలో ఇమిడియున్నది. ఉదాహరణకు, రామాయణము ఇరువదినాలుగు వేల శ్లోకములతో నిబద్ధము చేయబడినది. ఇది గాయత్రీ మంత్రము ననుసరించి బహిర్గతమైన సరస్వతీ వాగ్ఝరియే. గాయత్రీ ఛందస్సునకు ఇరువదినాలుగు వర్ణములుండును. చాంద్ర మాన సంవత్సరములో ఇరువదినాలుగు పర్వదినములున్నవి. [12 పూర్ణిమలు+12 అమావాస్యలు]. అట్లే భాగవతము ద్వాదశ స్కంధనిర్వహణలో కొనసాగినది. ఈ కూర్పునందు 12 అనబడు సంఖ్య, రాశులతో కూడిన సంవత్సర కాలమానములోని 12 మాసములకు సంకేతముగా నిలబడియున్నది. కనుక స్కంధముల కూర్పు, పర్వనిర్వహణము, వాని నిర్దిష్ట సంఖ్యాక్రమము — ఇవి అన్నియూ సృష్టి రహస్యములను, ప్రకృతి సత్యములను, శాశ్వత ధర్మములను, జ్యోతిషార్థములను జ్ఞానదీపికలను— ఇంకనూ అనేకానేక జగద్రహస్యములను వెలువరించుచున్నవి. భారతము నందు పదునెనిమిది అనుసంఖ్య, భారతయుద్ధమందు పాల్గొనిన

ఖుండు ప్రాదుర్భవించును. అది అతని ఉచ్చరాశి అగుచున్నది. అతని కాలచక్రము ఉత్తరాయణ పుణ్యకాలముతో అంతమగును. అదియే సౌరసంవత్సరము యొక్క మొట్టమొదటిరాశి యగుచున్నది. కనుక వేదములయందు గాని, పురాణములందు గాని, ఇతిహాసములందుగాని, విన్యాసము చేయబడిన సాంఖ్యకబీజశక్తులందు అవతార పురుషుల జన్మరహస్యములు, విశ్వసృష్టియొక్క విన్యాసక్రమము ఇమిడిఉన్నవి. అవి అన్నియు జ్యోతిషార్థ సమన్వితములయి మనకు దర్శనీయములు అగుచున్నవి.

మనలోని మణిపూరక చక్రచర్యల ద్వారా నిర్వహించబడుచున్న దివ్యప్రచోదనములపై బృహస్పతి ఆధిపత్యమున్నది. అట్లే విశుద్ధికేంద్రము, ఇంద్రయోని, అందించుచున్న దివ్యోపదేశములపై బృహస్పతి తన ఆధిపత్యమును నెరపుచున్నాడు. విశ్వోన్నత కక్ష్యలో వాగ్గర్భితమైన స్వరశక్తిలేక నాదశక్తి ఇమిడిఉన్నది. దాని మూలమున ఉన్నత యోగవారధి నిర్మాణము కొనసాగుచున్నది. ఈ సందర్భమున బృహస్పతిచే నిర్వహించబడు దివ్య కారకత్వము ఒకటి కలదు. అది నాదగర్భితముగా నుండును. వేద

రాశ్యాధిపత్యముండును. [ఈ యోగపద్మము ఆజ్ఞాచక్రమునకు కొంచెము దిగువన కలదు.] తదుపరి బృహస్పతి ఆ రాశిపై తన ప్రభావమును కోల్పోవును. అంతట ఇంద్రగ్రహము మీనరాశిపై తన ఆధిపత్యమును నిర్వహించును.

మూలాధారకేంద్రమందు బృహస్పతిచే నిర్వహించబడు ద్విముఖ చర్యలలో ఒక దివ్యప్రయోజనమున్నది. ఇంతకుముందే, మూలాధారమునకు ద్విముఖ కారకత్వములున్నవని వివరించితిని. అధోకక్ష్యకు చెందిన త్రిపుటినిర్మాణము రూపొందునంతవరకు, భౌతికకక్ష్యపై భాగ్యకారకత్వమును బృహస్పతి చేపట్టును. అట్టి జాతకములో బృహస్పతి వీక్షణలు కేవల ధనసంపదను ప్రోగు చేయుటవరకే పరిమితమగుచున్నవి. అంతేకాక జాతకుని తిండితిప్పల పైననూ, భోగభాగ్యముల పైననూ, సామాజిక కార్యక్రమముల పైననూ బృహస్పతి తన ప్రభావమును తన వీక్షణల ద్వారా అందించుచున్నాడు. దిగువ కక్ష్యనుండి ప్రజ్ఞ దివ్యోన్ముఖమగు నపుడు, మూలాధారములోని అత్యున్నత దివ్యకారకత్వము పని చేయుట మొదలగును. బ్రహ్మాండము పైన వ్యాపించియున్న

కానుగా సాధకునియందు మొలకెత్తును. యోగశాస్త్రములో 'ఋతంభరత్వము" అను పదమున్నది. ["తత్ర ఋతంభరా"— అని పతంజలి] అనగా ఇది బైబిలులో చెప్పబడిన సప్తన్యాయాధిపతులయొక్క అవతరణమును సూచించును. ఈ ఋతంభర వివేకముద్వారా పూవువలె వికసించును. ఇట్టి సందర్భమున కృష్ణ భగవానుడు చెప్పుమాటలు ఇట్లున్నవి. "సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ" "సర్వధర్మములకు అతీతుడవుకమ్ము. సర్వస్వముగా నాకు శరణుపొందుము" ఈ గీతావాక్యము బృహస్పతియొక్క దివ్యకారత్వమును క్షప్తిచేయుచున్నది. ప్రత్యాహార, ధారణలద్వారా, మానవుని పరిమిత జీవప్రజ్ఞలోని [లేక సాధకుని] వైవిధ్యమును, అపౌరుషేయమైన ఏకత్వము తానే అయిన అంతర్యామి ప్రజ్ఞలో అనుసంధానము చేయగలశక్తి ఒక్క బృహస్పతికే ఉన్నది. పరిణామ పథమునందు రెండు దశలున్నవని ఈ మొత్తము పద్ధతి మనకు బోధచేయుచున్నది. ఈ రెండుదశలతో కూడిన పద్ధతికి బృహస్పతి దివ్యకారకత్వములు ఆవశ్యకములై యున్నవి. ఏలిస్. ఏ. బెయిలీ అను సిద్ధురాలు ఈ రెండు కక్ష్యలను

పార్శ్వము లేర్పడుటయే. బృహస్పతి అనుగ్రహించు దివ్యప్రేమ, దివ్యకారకత్వములను ప్రేరేపించును. అది ఇతరులపై దివ్యప్రభావము నెరపును. ఆశే శుక్రుడనుగ్రహించు ప్రేమ కేవలము క్రియాశీలము కలదిగాదు. అది వెలుపలి నుండి లోనికి గ్రహించుటవరకే నిబద్ధమై ఉన్నది. కనుక ఆ ప్రేమ పరిమితులకు లోబడినట్టిది. ఉద్వేగప్రభావముల నుండి బృహస్పతి ద్వారా ప్రేమ పవిత్రీకరించబడుచున్నది. పరిమితత్వము యొక్క ప్రభావము నుండి, భావప్రవాహములతో, ప్రేమ శుక్రునిచే వడియగట్టబడి స్వచ్ఛరూపము నందును.



## [illegible]

ఈ భూమిపై ప్రేమ, సౌందర్యము, సమస్థితి అనులక్షణములు వర్ధిల్లుచున్నవి. వీనిపై శుక్రగ్రహము ఆధిపత్యము వహించుచున్నది. అతి సామాన్య భౌతిక శక్త్యలో మనము సౌందర్యమును రూపముల ద్వారా అర్థము చేసికొనుచున్నాము. అంతేకాక దానిని ఆ విధముగనే మనము వ్యక్తీకరించుచున్నాము. శనైశ్చరుని లక్షణము ఒకటి ఉన్నది. అది రూపము లేక పరిమితి అని వ్యవహరించబడుచున్నది. అధోస్థాయికి చెందిన ఈ లక్షణముచే శుక్రుడు నిబద్ధుడగుచున్నాడు. కుజాధిపత్యమున ఒక మనోవైఖరి మనకు వ్యక్తమగుచున్నది. అది రూపజగత్తును ధ్వంసము చేయుశక్తి. కుజుడు ఐహిక రూపములను ధ్వంసనమొనర్చి, రూపజగత్తును విస్తృపరచుచున్నాడు. ఈ విధ్వంసనశక్తి మానవుని ఉద్వేగములద్వారా బహిర్గతమగుచున్నది. ఈ మనోద్వేగముచే శుక్రుడు మసకబారుచున్నాడు. విధ్వంసమయిన రూపజగత్తుకు వరుణుడు మరల రూపకల్పన చేయుచున్నాడు. కనుక అత్యుత్తమ రూపసంపదను ఏర్పరుచుటలో శుక్ర

ఈ భువిపై ప్రాణుల పరిణామక్రమములో శుక్రుడు ఒక శక్తివంత మయిన భూమికను నిర్వహించుచున్నాడు. ఈ భూమియొక్క పరిణామక్రమముపై అధివసించుచున్న గ్రహమూర్తులలో సూర్యుడు మొట్టమొదటివాడు. తరువాత శుక్రుడు రెండవస్థానమునకు వచ్చును. అప్పుడప్పుడు శుక్రగ్రహాధి దేవతలు తమ లోకవాసులను ఈ భూమిమీదకు పంపుచున్నారు. వారు సహాయకులుగనూ, మార్గదర్శకులుగనూ, గురువరేణ్యులుగనూ మనకు దర్శనీయులగు చున్నారు.

ఈ వర్తమాన పరిణామదశలో కుజోద్వేగములనుండి విముక్తి నంది శుక్రుడు తన ప్రభావమును చూపుట అపురూపమై ఉన్నది. ఈ కలికాలపులోకము, ఆ విధముగా తన విన్యాసమును ప్రదర్శించు చున్నది. రూపజగత్తు ద్వారమున, సౌందర్యము వ్యక్తమగునని ఈ నరజాతిలో ఎక్కువభాగము అర్థము చేసికొనుచున్నది. ఆ సౌంద ర్యమునకు ప్రతిస్పందనముగా కామమయ, మనోమయ కోశముల ద్వారా ప్రేమతత్వము ఉద్బుద్ధమగుచున్నదని కూడ ఈ నరజాతి నమ్ముచున్నది. ఒక వ్యక్తియెడ చూపు ప్రేమగా లేక ఆపేక్షగా

రయవును. అధఃప్రజ్ఞా వాహికలలోని విభిన్న భాగములు ఆ సంచలన
మును గ్రహించును. ఇట్టి సంచలన గ్రాహకశక్తి కొంతవరకు పని
చేయును. ఈ మహాసృష్టియొక్క కల్పనద్వారా వ్యక్తమగుచున్న
శక్తిని, మానవుడు గుర్తించువరకు, ఈ రూపజగత్తుయొక్క
ప్రభావము అతనిపై పడును. అంతట అతడు రూపదర్శనాభిలాష
వలననే ఉన్నత దివ్యస్థితికి చేరుకొనును. ఒకానొక మహోన్నత
సౌందర్యరూపము మానవునకు సాక్షాత్కరించినపుడు ఆ సాక్షా
త్కారము (లేక ఆ సాన్నిధ్యము,) అతని మనోమయ శక్తులకు
నూత్నకల్పనమును కలుగజేయును. దివ్యమయిన ఈ మార్పునకు
ఒక పోలికను చెప్పుకొందము. అది ఒక ఇనుపకడ్డీ అయస్కాంత
ముగా పరివర్తన చెందుటలో ఒక పోలికను కలిగిఉన్నది. అధో
ష్యకు చెందిన ఇనుపముక్కలోని అణువులు, పరమాణువులు ఒక
క్రొత్త అమరికను పొందుటచే, ఆ ఇనుమునందు గర్భీకృతమయిన
అయస్కాంతశక్తి మనకు వ్యక్తమగుచున్నది. అప్పుడు మాత్రమే
ఒక పవిత్రప్రేమ, విభిన్న అయస్కాంతశక్తి ప్రవాహముల మధ్య,
కేవలము తటస్థబిందువుగా, ఏ శక్తి ప్రేరణలేకుండా ఉన్నటువంటి

ఘాతస ఘర్షణయొక్క అంత్యదశను సూచించును. అంతటరూపము వందు బాధించబడిన సౌందర్యమునకు విముక్తి లభించును.

1. మన గ్రహాధిదేవత యొక్క వ్యక్తిత్వములో త్రిమూర్త్యాత్మక శక్తి ఇమిడిఉన్నది. అందు మన భూమి ప్రాణమయకోశము నకు సంబంధించిన శక్తిగా వర్తించుచున్నది. 2. మన బుధుడు మనోమయకోశమును రూపొందించుచున్నాడు. 3. మన శుక్రుడు ఆవ్యక్తిత్వములోని సూక్ష్మకాంతిమయ కోశమునకు [Astral body] రూపురేఖలు దిద్దుచున్నాడు. ఈ మూడిటియొక్క సమాహార రూపమే మన సౌరవ్యవస్థకు చెందిన గ్రహాధిదేవతల వ్యక్తిత్వమును నిర్మించుచున్నది. ఈ కారణమువలన, మన భూగ్రహము తన ధ్రువ కారకత్వముల మూలమున, మిథున, ధనూరాశుల క్రియాశీలత్వమును నెరవుచున్నది. మన శుక్రుడు ఒకవైపున వృషభ మిథునముల యొక్క ద్విముఖ కారకత్వముల పైననూ ఆధిపత్యము వహించుచున్నాడు. ఈ రెండుజగముల చర్యలమధ్య అనుసంధానకర్తగా బుధుడు వర్తించుచున్నాడు. మన భూపరిణామముపైననూ, దానిపై నున్న జీవుల పరిణామముపైనను ఎంతటి విస్తృతదివ్యకారకత్వమును

మొదటగా భౌతిక సౌందర్యరూపములు అవసరమగుచున్నవి. తదుపరి అతడు రూపరహితముగనే సౌందర్యారాధన చేయగలడు. దేవాలయములందు దేవతా ప్రతిమలున్నవి. మనము మృణ్మయ ప్రతిమలను చూచుచున్నాము. వీని దర్శనమువలన, మానవునకు పైన చెప్పబడిన మొట్టమొదటి ప్రయోజనము చేకూరును. దేవాలయములోనిస్వామియొక్క శిలావిగ్రహమును పూజించుటవలన, మానవునకు మొట్టమొదటి భౌతికబంధము విడిపోవును. అంతట శుక్రుడు ఉన్నత దివ్యశక్త్యలలో ఈ రూపరహిత సౌందర్యభావనను త్వరితగతిలో పెంపొందింప జేయును. సృష్టి విధానముభావరూపమునుండి భౌతికరూపమునకు కొనసాగును. దానికి విలోమముగా మోక్షపథము భౌతికరూపము నుండి భావరూపమునకు [భావనా రూపమునకు] కొనసాగును. భావరూపము సౌందర్యశక్తిని మనస్సునందు నిక్షిప్తము చేయును. క్రమక్రమముగా ఇది రూపబంధమునుండి భావనాదశ వరకు కొనసాగి ఉన్నతస్థితికి చేరును. ఈ అంతస్థున, రూపబంధము నుండి సౌందర్యశక్తి విముక్తినంది, ఉన్నత దివ్యస్థితికి చేరును. తరువాత దశలో ప్రజ్ఞయొక్క సమస్థితిగా, ఈ

అవతరించుచున్నారు. వారు ఈ శుక్రకణమును తమ వాహనముగా ఉపయోగించుకొందురు. ఇది చంద్రకిరణ ప్రభావమువలన జరుగును. వారి అవతరణ కుజాధిపత్యము క్రిందకు వచ్చును. ఈ కుజుడు స్త్రీ పురుషులలో క్రిందిస్థాయి ఆకర్షణను ప్రేరేపించును. భౌతిక భూమిక నుండి, మనోమయ భూమికను ధరించినపుడు ఈ సౌందర్యభావన ఒక ఉన్నత దివ్యస్థితికి చేరుకొనును. అపుడు జీవుల అవరోహణ వాహికలపై క్రమక్రమముగా కుజుడు తన పట్టును సడలింపచేసి కొనును. అంతట ఈ శుక్రధాతు కణములు తత్ఫలితముగా ఈ మహాయజ్ఞమందు తమంతటాము ఆహుతిఅయి, తమ తేజఃకణ పుంజముతో ఒక శక్తిగా పరివర్తనము చెందును. ఈ స్థితిలోని శుక్రకణ శక్తి మూలాధారమునకు ఒక కదలికను కలుగజేయును. దీనిననుసరించి అనాహత కేంద్రమందు మరియొక కదలిక కలుగును. అక్కడ సౌందర్యము దివ్యప్రేమగా వ్యక్తీకరణను పొందును. స్వాధిష్ఠాన ప్రభావమునుండి అనాహత కేంద్ర కారకత్వములకు, విముక్తి లభించుట బహుకాలమునకు గాని సంభవించదు. శుక్ర ధాతుకణములు కుజప్రభావము క్రిందనున్నప్పుడు, అవి స్వాధిష్ఠాన కేంద్రముయొక్క అధీనములో ఉండును. సాధకుడు మూపరహిత

స్థాయిలలో] తన కర్తవ్యమును నిర్వహించును. మొదట సౌందర్య పటాటోపముగా [లేక సౌందర్యమునకు జరుగు వెంపర్లాటగా] వ్యక్తపడును. ఇది భౌతిక కక్ష్యకు సంబంధించినది. ఇక మానసిక కక్ష్యలో ఈ శుక్ర కారకత్వము సౌందర్యము యొక్క ఆరాధనగా వ్యక్తపడును. ఆత్మస్థాయిలో, సౌందర్య రూపమెత్తిన దివ్యప్రేమగా భాసించును. ఈ కారణముచే శుక్రుడు అసురగురువుగా పిలువబడుచున్నాడు. అసురులకు "మృతసంజీవనీ" మంత్రవిద్యను అనుగ్రహించి దాని మూలమున అసురులకు ప్రాణభిక్షను ఒసగెను. ఇది మహాభారతమందు అర్థవాదముతో కూడిన ఒక కథ. అది శుక్రుని యొక్క కారకత్వమును వివరించుచున్నది. ఈ శుక్రుడు మానవుని లోని ఉన్నత దివ్యతత్వములను గ్రహించును. అధోతత్వములందు వారిని పునరుజ్జీవితులను చేసి పౌనఃపున్యజన్మ పరంపరలను అనుగ్రహించుటలో, తనవంతు కర్తవ్యమును శుక్రుడు నిర్వహించుచున్నాడు. ఈ మహాసృష్టియందు ఒక ధర్మమున్నది. అధోవాహికల మూలమున తప్ప, ఉన్నత దివ్యతత్వములు మఱియొక విధముగా వ్యక్తపడవు అనునది ఆ సృష్టిధర్మము: బ్రహ్మ సాక్షాత్కారమనగా

దివ్యార్థములీ విధముగా విన్యాసమొందుచున్నవి. ఇచ్చట ఉన్నత దివ్యత్వము అధోతత్వముకు అవరోహణము జరుగును. దీనివలన దివ్యత్వమునకు వ్యక్తత కలుగుచున్నది. దివ్యత్వమే అధోరూపమున సాక్షాత్కరించుచున్నది. మరొక విధముగా ఒక అధోజీవి ఉన్నత దివ్యపథముపై ఆరోహణ జరుగును. అధఃస్థాయితత్వము పరిణామమున ఉన్నత దివ్యత్వముగా సాక్షాత్కరించును. శుక్రగ్రహాధిదేవుడైన శుక్రాచార్యులు అసురగురువుగా వర్ణించబడుచున్నాడు. బృహస్పతి దేవగురువుగా పరిగణించబడినాడు. శుక్రుడు అసురులకు మార్గదర్శి. కాని తనకు తాను మాత్రము బృహస్పతివలెనే దివ్యుడు. శుక్రునియొక్క మార్గమునకు ఒక పేరు కలదు. ఆ మార్గము స్త్రీమార్గమునకు సంబంధించినది. శుక్రునకు దేవయాని అనబడు ఒక కుమార్తె కలదు. తనధిరోహించు దివ్యపథమునకు శుక్రుడు తన కూతురుపేరునే పెట్టినాడు. దానిని "దేవయానమని" పిలిచెదము. ఆమె యయాతిని వివాహమాడును. యయాతి అనగా ఒక ఐహికుడు. అతడు మానవునిలోని దివ్యజ్యోతిష్కణము. అతడు కర్మభూమికి రాజు. కర్మభూమి అనగా కార్యకారణ జగత్తు. ఈమెకు

కన్న సంతానము కర్మభూమినేలు రాజ్యార్హతను పొందినారు. ఒక్క విషయమును మనము గుర్తుంచుకొనవలయును. ఈ రెండు వంశములకు మూలపురుషుడు యయాతియే. అతడు దివ్య జ్యోతిష్కణము. ఈ రెండు వంశములకు రెండు సృష్టిపథము లేర్పడినవి. అందొకటి దేవయానము. ఇది దివ్యసృష్టిని సూచించును. రెండవది పితృయానము. ఇది పరసృష్టిని సూచించును. అతి గభీర మయిన దీని ప్రాముఖ్యమును గూర్చి ఇంకను వివరించవలసిన అవస రమున్నదా? ఈ రెండుమార్గముల పోలిక మూలాధారమందు మనకు కనబడును. మూలాధారము యొక్క ద్విముఖ కారకత్వమును మనము గుర్తించవలెను. అందొక ముఖము స్వాధిష్ఠాన కేంద్రమునకు ఉన్ముఖముగా ఉన్నది. ఈ స్వాధిష్ఠాన కేంద్రము సంతానోత్పత్తికి కావలసిన జీవరసములను ఉత్పత్తిచేయును. ఇక మూలాధారము యొక్క రెండవ ముఖము కుండలినీశక్తి యొక్క ప్రచోదనము ద్వారా ఉన్నత దివ్యపథమునను సంబంధించినదగును. పైన నుడివిన దేవయాన పితృయానములను దీనితో అనుసంధించి దర్శనముచేసి నచో, మనకు సృష్టిపథములు దృగ్గోచరములగును.

క్షీరవర్ణమగుచున్నది. మానవుడు క్షీరవర్ణమునకు ప్రతిస్పందించగా అది నీలవర్ణముగా దర్శనమగును. మనచే రంగులని పిలువబడు ఈ వర్ణములు మన మనోమయకోశమందు రంగుయొక్క ప్రభావము తప్ప వేరు కాదు. ఈ క్షీరవర్ణమును నీలవర్ణముగా మనము గ్రహించుచున్నాము. కనుక వృషభరాశి వర్ణము నీలవర్ణముగా వర్ణించబడినది. కృష్ణభగవానుడు నీలవర్ణుడుగా మన మనస్సులందు నిలబడి ఉన్నాడు. కనుకనే ఆ స్వామి, రంగువెనుక దాగిన వెలుగు అని వర్ణించబడుచున్నాడు. మానవునిలో రంగును గురించిన జ్ఞానమున్నది. మానవునిలో వెలుగును గూర్చిన జ్ఞానముకూడ ఉన్నది. ఈ రెండునూ విభిన్నములయినవి. ఈ విచక్షణ స్పష్టముగా ఏర్పడవలెను. రంగును గురించిన జ్ఞానము శుక్రాధిపత్యము క్రిందకువచ్చును. వెలుగును గురించిన ఉన్నతమైన జ్ఞానము సూర్యాధిపత్యము క్రిందకు వచ్చును. నాదమును గూర్చిన జ్ఞానము బృహస్పతియొక్క ఆధిపత్యమున ఉన్నది. స్పర్శజ్ఞానముపై కుజాధిపత్యమున్నది. ఆఘ్రాణశక్తిపై [వాసనచూచెడు శక్తి] బుధాధిపత్యమున్నది. వీటి అన్నిటియొక్క ప్రభావములు వాటివాటి పేర్లను కలిగియున్నవి. ఈ ప్రభావములన్నియూ చంద్రాధిపత్యము క్రిందకు వచ్చును.

యొక్క వికాసదశను కంఠధ్వనిగను, మృదుమధుర సంగీతముగను పరివర్తనముచేసి ఆ పరివర్తనకు అతడు కారణభూతుడగుచున్నాడు. 12 రాశులలో వృషభము కంఠధ్వనిపై ఆధిపత్యము వహించుచున్నది. కంఠధ్వనియొక్క వికాసరూపమున్నది. నాదమున్నది. ఆ నాదముయొక్క అవతరణమున్నది. కంఠధ్వనియొక్క వికాసము వీనికి భిన్నముగా ఉండును. నాదము, నాదావతరణము, బృహస్పతి యొక్క ఆధిపత్యము క్రిందకు వచ్చును. వాక్కులయొక్క అర్థ తాత్పర్యములు బుధాధిపత్యము క్రిందకు వచ్చును. ఈ ప్రక్రియలో మాట్లాడవలెనను ప్రేరణపై కుజాధిపత్యమున్నది. దీనియందలి శ్వాసప్రక్రియ చంద్రాధిపత్యము క్రిందకు వచ్చుచున్నది. [ఉచ్చారణకు అవసరమైన శ్వాసప్రక్రియ] ఈ విధముగా శుక్రునియొక్క బహుముఖతత్వము, సృష్టిలో అతడు నిర్వహించుపాత్ర మిక్కిలి ప్రాధాన్యము వహించుచున్నవి.

కేవలము భౌతికస్థాయి వరకే తమ ప్రజ్ఞను పరిమితము చేసికొనిన జాతకులు ఉన్నారు. కంటి రెపరెప్పల ఉచ్చులో వారి సౌందర్యభావన బిగిసియుండును. వారికి స్త్రీకండూతి మెండుగా

కొనిపోగలిగిన జాతకులున్నారు. వీరికి కవితామతల్లి చేయూత నొసగి, సౌందర్యముపై గల ప్రేమానుభూతిని అనుగ్రహించును. వీలనవ కవిత్వము ఒకానొక సూక్ష్మ మనోవాహికకు అనుబంధముగా ప్రవహించు జీవనది వంటిది. ఇది సరస్వతీదేవివలె అతః స్రోతస్విని. పాఠకునకు దివ్యప్రేమను అనుగ్రహించి సౌందర్యభావనలోని ఉన్నత పార్శ్వమును దర్శింపజేయును. ఇక దీనితరువాత మహోన్నత దివ్యస్థాయి కలదు. దీనియందు సాధకుని ప్రజ్ఞ ఆత్మైక్యస్థాయిలలో మేల్కాంచును. ఈ స్థితిని అందుకొనిన సాధకునిలో సౌందర్యముపై గల ప్రేమానుభూతి శుక్రకారకత్వముచే ఉన్నత దివ్యశక్త్వముగా పరివర్తన చెందును. ఇచ్చట ప్రేమయే సౌందర్యస్వరూపముగా సాక్షాత్కరించును. సౌందర్యమువలె భాసించుచున్న ఈ దివ్యప్రేమయే ప్రకృతి సత్యమును గూర్చిన ప్రప్రథమ దివ్యానుభూతియగుచున్నది. సౌందర్యభావనా గర్భితమైన ఈ పరిణామక్రమమును సనాతన ఋషిపుంగవులు "సత్యమ్, శివమ్, సుందరమ్" అని దర్శించి చెప్పిరి.

శ్రద్ధాభక్తులతో ఉపాసించబడు మంత్రము సాధకుని ఉన్నత

లోని అర్థగాంభీర్యమును ఈ మంత్రము మూలమున సాధకుడు గుర్తించగలడు. నాదగర్భితమైన రహస్యమును, రూపగర్భమందు దాగిన పరమరహస్యమును, సనాతన ఋషిపుంగవులైన ద్రష్టలు మనకు అనుగ్రహించియున్నారు. దివ్యరహస్యములను దాచుకొనిన ఆ పేటికలను తెరచుటకు ఉపయోగపడు తాళపుచెవిని వారు అనుగ్రహించినారని అర్థము. ఈ తాళపుచెవిని ఉపయోగించు సాధకుడు ఒక ప్రయోజనమును సాధించగలడు. భౌతికస్థాయి యందు గ్రహములు విధించు పరిమితులనుండి, సాధకుడు విముక్తిని సాధించగలడు. ఇక బృహస్పతి "హంసశ్శివసోఽహం" అను మంత్రమును, సూర్యుడు "ఘృణి" యను మంత్రమును, బుధుడు "సకల" మంత్రమును, ఇంద్రుడు "ఐంద్రీమ్", మంత్రమును అనుగ్రహించుచున్నారు. ఆయా మంత్రములను శ్రద్ధాభక్తులతో ధ్యానించినపుడు, గ్రహములయొక్క భౌతిక దుష్ప్రభావజనిత పరిమితులనుండి, సాధకుడు బయటపడగలడు.

శుక్రగ్రహ సంకేతచిత్రమును దర్శించినచో, దానియందలి సమస్త వైశిష్ట్యము, అందలి వైభవము మనకు బోధపడగలదు. అది

గురువు.) అధోశక్తికి చెందిన ఈ తమోమయజగత్తుపై, వెలుగుల దివ్యజగత్తు స్వామిత్వము వహించుట మిక్కిలి హర్షదాయకము. జగదాచార్యుడయిన, విశ్వస్థాయిలోని శుక్రునకును, మన భూమికిని మధ్య పొసగిన దివ్యానుబంధమును ఇది సూచించుచున్నది. కావ్య పరిభాషలో చెప్పినపుడు, ఇది పృథ్వీశుక్రుల మధ్య నెలకొనిన పవిత్ర వివాహబంధమగుచున్నది. ఈ సృష్టియందనేక తత్త్వము లున్నవి. వానిలో విశ్వస్థాయికి చెందిన శుక్రప్రజ్ఞాతత్త్వము అత్యున్నతమయినది. ఆ ప్రజ్ఞామయస్పందనములు శుక్రగ్రహము ద్వారా మన భూమిని చేరుచున్నది. దీనికి దగ్గర త్రోవ సనత్కుమారుని ప్రేమతత్త్వము. శుక్రుడు మీనరాశిద్వారా పయనించునపుడు, ఈ దివ్యప్రేమతత్త్వము దివ్యారోహణమునకు సమాయత్తమగుచున్న జీవాత్మలను మేలుకొలుపును.

## [illegible]

ఈ సమస్త విశ్వసృష్టి కర్మమయమై ఉన్నది. అది మానవుని మనస్సునందు ద్విముఖమయిన శాస్త్రీయ జిజ్ఞాసను రేకెత్తించుచున్నది. అందొకటి ఈ విశ్వమెట్లు (నిలిచి) ఉన్నది? అను జిజ్ఞాసయు, రెండవది ఇది ఎట్లు అగుచున్నది? అను జిజ్ఞాసయు కలిసి ఒకే ఒక విచారధారగా కొనసాగించుచున్నది. మొదటిది సృష్టియొక్క అస్తిత్వమును గూర్చినది. రెండవది సృష్టియొక్క పరిణామమును గూర్చినది. అందు మొదటిదానినుండి రెండవది ఒక కాలక్రమానుగతిలో వేరై మరియొక మార్గము పట్టుచున్నది. ఆ రెండవ జిజ్ఞాస మొదటిదానిని ఎల్లప్పుడు పొరకమ్మినట్లు చేయుచున్నది. అనగా రెండవదాని నీలినీడలు మొదటిదానిపై ముసుకుకొనుచున్నవని అర్థము. మొట్టమొదటి పార్శ్వము ఎప్పటికిని మానవుని అవగాహనకు లోబడదు. రెండవ పార్శ్వములోని కర్మమార్గమునుండి మన మనస్సు మొదటిదశకు ప్రత్యాహరించబడినపుడు మాత్రమే, ఈ సృష్టి ఎట్లుద్భవించుచున్నదో [illegible] దర్శనీయమగును. సృష్టిలోని

ఈ శనైశ్చర విశ్వప్రజ్ఞ, శనిగ్రహమందు గుర్తించబడుచున్నది. మానవుడు తన అనుభూతులను గూర్చి ఇతరులకు చెప్పునపుడు "నాకిట్లు అనిపించుచున్నది" అని చెప్పును. ఆ చెప్పుట ఈ పరిమితి యొక్క ప్రభావఫలితముగనే జరుగుచున్నది. మనకు ఒక సన్నివేశముగాని, ఒక వైజ్ఞానిక విన్యాసముగాని, జీవనసరళిగాని, పరమ సత్యముగా బోధపడుచున్నది. అది సత్యమునుగూర్చి మనము ఏర్పరుచుకొన్న స్వీయదృక్పథము. ఈ విషయమున సృష్టి జీవు లెల్లరు చేయూతనెరగని నిస్సహాయ జీవులే అగుచున్నారు. కాని ఒక దివ్యప్రయోజనమును నెరవేర్చుటకుకూడ, అట్టి నిస్సహాయులై, ఈ జీవకోటి బ్రతుకుచున్నది. అనగా ఈ పరిమితత్వమున జీవించుటయు, ఒక పవిత్ర లక్ష్యసిద్ధికి సోపానముగనే భావింపనగును. శనైశ్చరుడు అనుగ్రహించుచున్న ఈ పరిమితి వాస్తవముయిన ఒక రక్షణ కవచము. అది అధోకక్ష్యయందున్న జీవులయెడ పరమ సత్యము. కాని మానవ పరిణామము లేక జీవపరిణామము అంతటితో ఆగిపోదు. ఉన్నత దివ్యదశను అందుకొనుటకు అర్హమైన, అనుకూలమయిన కాలము కలిసివచ్చును. అంతవరకు ఆరక్షణ

భూమిపై నిలబడి చూచునపుడు మనచుట్టును ఒక దిక్చక్రము పరివేష్టించి ఉన్నట్లు గమనించెదము. అది ద్రష్టకును, దృశ్యమాన కును మధ్య సంబంధమును ఏర్పరుచు ఒక పరిమితిమాత్రమే అగు చున్నది. ఈ దిక్చక్రముపై [లేక భ్రాంతి చక్రముపై] శనియొక్క ఆధిపత్యమున్నది. ఇది మానవుని మనస్సునందు స్థిరముగా ముద్రింప బడిఉండును. అది తనచుట్టు తాను స్వయముగా విధించుకొనిన ఒక పరిమితవలయము. శని దానికి చెరిగిపోని ముద్రను కల్పించు చున్నాడు. వాస్తవమునకు మానవప్రజ్ఞ ఈ వలయము మధ్యనే [అనగా ఈ అడ్డుగోడల మధ్యనే] పొదగబడుచున్నది. కాని ఈ పరిమితవలయమునకు విలక్షణమైన ఒక గుణమున్నది. అది మానవుని దివ్యవికాస పరిణామమును తప్పనిసరి గావించుచున్నది. ఇదియు శని కారకత్వము వలననే జరుగుచున్నది. దైవసృష్టి చక్కగా అర్థము చేసికొనుటమూలముననే మానవుడా పరిమితవలయమును అతిక్రమించగలడు. "ఈ విశ్వమెట్లు అస్తిత్వముతో నున్నది?" అను జిజ్ఞాసకూడ మానవునకు చక్కగా అనుభూతమగును. సృష్టి జీవి యందు శని స్వభావము ముద్రించబడి ఉండును. సృష్టియందు

భావించును. దీర్ఘీకరణమొందిన ఈ కాలమునే విలంబనము అని పిలిచెదము. ఆశించినది ఫలించకపోవుటచే నిరాశ జనించుచున్నది. ఒక బాహ్యశక్తి యొక్క ప్రభావము మానవుని మనస్సుపై తనకు తానుగా ముద్రితమగుచున్నది. ఈ బాహ్యశక్తిని గూర్చి తానేర్పరుచుకొనిన ముద్రయే విఘ్నమని పిలువబడును. ఇది పురోగమనము అని తాను భావించిన విషయమునకు, విఘ్నము అనునది అటంకములు కలుగజేయును. అంతట పురోగమన శీలముగల కర్మను ఆపుచేయును. విఘ్నము జరిగినదని సాకుగా చెప్పును. పైన నుడివిన మనో వైఖరిచే, మానవుడు అనుభవమును గడించును. వేచియుండుట నేర్చుకొనును. తాను చేయదలచిన పనులన్నియూ అంతర్యామి తత్వముననుసరించి ఉండలేదని చివరకు గుర్తించును. జయాపజయముల మధ్య ఏర్పడిన ఈ అగాధము తాను సృష్టించుకొన్నదే అని తెలిసికొనును. ఈ శని ప్రభావము ఒక పరిమితకాలమును నిర్ణయించును. అది ఎప్పుడును ఆశించిన సత్ఫలితములను ఈయదు. రైతు పొలములో విత్తనములు జల్లునట్లు మానవుని కార్యోన్ముఖుని చేయును. కని, చల్లిన విత్తనములు

మనస్సునందు జరుగును. ఈ కాలచక్రభ్రమణములను గూర్చిన భావన క్రమక్రమముగా మానవునియందు ఘనీభవించును. కాని జగత్తునుండి తానాశించిన దానికొరకు మానవుడు కనురెప్పవేయక నిరీక్షించుచుండును. ఇంతలో ఆ కాలచక్రగమనములు అతని మనస్సులో గడ్డగట్టి, మంచుగడ్డవలె పైన తేలుచుండును. మానవునిలోని కాలమును గూర్చిన ఈ జ్ఞానవిభాగము శంఖావృతరేఖలవలె, మెలితిరిగి ఒక కేంద్రమువద్ద కట్టుబడి ఉండును. ఈ రేఖావలయములు అతని మనస్సునుండి బయలుదేరి మానవుని చుట్టుముట్టును. ఒక గిజిగానిగూడువలె అతని చుట్టునూ అల్లుకొనును. అంతట అతడు "నేనొంటరివాడను, నిస్సహాయుడను, నాకు చేయూతనిచ్చువారెవ్వరును లేరు" అని తలపోయును. చివరికతడు వెనుదిరుగును. అతని మనస్సు ప్రత్యాహరించబడును. సృష్టి ఆరంభదశవరకు తన మానసప్రయాణము కొనసాగును. ఈ ప్రయత్నము కొనసాగునంతవరకు, అతడా పరిమితవలయముల మధ్యనే కొట్టుమిట్టాడుచుండును. ఈ ప్రత్యాహరణ మార్గము పట్టినపుడు మానవుడు విశ్వవ్యాప్తుడగును. ముక్తుడగును, మానవుని మొదలువంచి తననుతాను గుర్తించు

మార్గము ఒక్కటే ఉన్నది. తనపై విధించబడుచున్న పరిమితులను ఎదుర్కొని వానిని అతిక్రమించు ధైర్యమును వహించుటయే దివ్య మార్గమగుచున్నది. కనుక శని మానవునకు కావలసిన అనుభవమును సమకూర్చిపెట్టి, అది మంచిదయినను చెడ్డదయినను, దానియందతడు కూరుకొనిపోవునట్లు చేయును. యోగసాధకుడు తన కర్మ మార్గమున వెనుదిరిగి వచ్చుచు, దివ్యపథానుగామి యగుటకు ప్రారంభవిన్యాసము చేయును. అప్పుడు అతనికి అవసరమైన అనుభవశ్రేణులు దరిదాపగును. అప్పుడు ఆ సాధకుని అధోకక్ష్యపై తాను నిర్వహించు పాత్రను శని అంతటితో నిలిపివేయును. ఈ పరిపక్వదశ వచ్చునంతవరకు అవసరమైనంత విధ్వంసనమును శని కొనసాగించుచునే ఉండును. సామాన్య మానవునకు శని అనేక కష్టపరంపరలను సృష్టించును. ఆ కష్టపరంపరలుగాని, దుఃఖానుభూతులుగాని అతని జీవితములో ఎదురై ఆ జాతకుని మరింత క్రుంగదీయును. అతడే యనుభూతులకు క్రుంగునో, అతడే అనుభవములకు కంటతడిపెట్టునో అట్టివానినే సామాన్య మానవునకు కలుగజేయును. డబ్బును గూర్చి అతిజాగ్రత్త తీసికొనినాడనుకొనుము.

భునే ఉండును. చివరకు ఆ సాధకుని యొక్క మనస్సునందు భునీభ వించిన "చేదు అనుభవములన్నియు" కరగిపోయి పోవును. అంతట అతడు పరిశుద్ధుడై, అంతర్యామియొక్క దివ్యానుభూతికి అర్హుడగును. మన పురాణములలో యముడున్నాడు. ఇతడు దక్షిణదిక్కుకు ప్రభువు. అతడు మృత్యువుపై ఆధిపత్యము వహించుచున్నాడు. శనైశ్చరుడు అతనికి ప్రాతినిధ్యరూపముగా పరిఢవిల్లుచున్నాడు. ఈ యముడు పాపులపాలిట భయంకరమూర్తి. పుణ్యవంతులకు ఇతడు మోదానువర్తి. నైతిక సూత్రములు బృహస్పతిచే రూపొం దించబడును. శని వానిని అవసరమగునట్లు చేయును.

శని కారకత్వములు చాల మందముగా జరుగును. అవి అతి గభీరములైనట్టివి. మరియు చాలకాలము మనునట్టివి. చాల నెమ్మదిగా శని తన పిడికిలి పట్టును బిగించును. కాని అది సడలని పట్టు. కొన్ని వస్తువులవిలువ స్థిరముగాఉండి చిరకాలము మనును. కొన్ని ప్రణాళికలు మిక్కిలి స్థిరస్వభావమును కలిగిఉండును. అవి అన్నియు శనియొక్క ఆధిపత్యము క్రిందికివచ్చును. శని మంద గ్రహము. రాశిచక్రము చుట్టివచ్చుటకు అతనికి ముప్పది సంవత్సర

తెచ్చుకొనును. ఉన్నదానితో తృప్తినొందుట, ఓర్పు కలిగియుండుట, అనుభవపరిపక్వతను పొందుట, నిరంతర కర్మాధీనుడగుట— ఇవి అన్నియు సాధకుని దివ్యపథానువర్తిని చేయుటకు కావలసిన అర్హతను సమకూర్చిపెట్టి, అతని అంతఃకరణ నిర్మాణమునకు శని చేయూత నొసగుచున్నాడు. ఆధ్యాత్మిక సాధకునియొక్క జాతకములో శని మిథునరాశిపై తన ప్రభావమును ప్రదర్శించుచున్నాడు. సామాన్యమానవుని జాతకమునందు ఈ శని, కుజునితో కలిసి వృశ్చికరాశిపై ఆధిపత్యమును నిర్వహించుచున్నాడు. ఆత్మ చైతన్యము శంఖావృత రేఖామార్గమున, భౌతిక ద్రవ్యముగా అవతరించుచున్నది. ఈ అవతరణ వృశ్చికరాశియందు సంభవించుచున్నది. ఈ రాశి మృత్యుస్వభావమును సూచించును. ఈమార్గమే వెనుకకు తిరిగినచో అది సర్పగమనముగా నిరంతర వ్యాప్తిని కలిగి ఉండును. అది ఒక నవ్యజీవన పథము. బంధింపబడిన మానవుని జీవాత్మ, ఈ ప్రయాణమును కొనసాగించినపుడు అది వృశ్చిక రాశితో ప్రారంభమై అప్రదక్షిణ క్రమములో [మార్గమున] మిథునరాశితో అంతమగును. అంతట శని మిథునరాశి ద్వారమున

మానవుని దివ్యపథమున సముద్ధరించుటలో, మకరరాశి కూడ తనవంతు పాత్రను నిర్వహించుచున్నది. ఈ రాశి వృషభముతో పంచమ శుభవీక్షణను, వృశ్చికముతో తృతీయ శుభవీక్షణను నెరపుచున్నది. మానవుడు జననమరణ చక్రభ్రమణముల నుండి, శన్యాధిపత్యము క్రింద, మకరరాశియందు విముక్తుడగుచున్నాడు. (కర్కాటకరాశి మానవుని భూమిపైకి గొనివచ్చును. దివ్యత్వమే భౌతికములోనికి పరిమితప్రజ్ఞగా దిగుచున్నది.) ఇక్కడ అతడు అగ్నిపరీక్షలను తట్టుకొనవలెను. అనేక నిస్పృహలకు లోను కావలెను. శనైశ్చరుడు అందించు గుణపాఠములను నేర్చుకొనవలెను. ఇది అంతయు కర్కాటకము యొక్క అధోకక్ష్యలో జరుగు జీవన వికాసము. మకరమునందు మఱియొక విధముగా నుండును. ఇతని ప్రజ్ఞాకేంద్రము పరమ గురుపరంపరయే. ఈ మకరరాశివలన అతనికి ఈ వరప్రసాదము లభించును. క్రీస్తు ఈ దివ్యకక్ష్యవరకు ఎదిగి, జగద్రక్షకుడుగా తన పాత్రను నిర్వహించి చూపెను. ఇది అంతయూ శనికి సంబంధించిన ఉన్నత దివ్యప్రభావము క్రింద జరిగినట్టిది.

శని తనుల భౌతిక ఆయుర్దాయముపై ఆధిపత్యము వహించు

మానవునిలో నున్న కాలమును గూర్చిన జ్ఞానముపై శనాధిపత్యమున్నదని ఇదివరకే చెప్పిఉంటిమి. గ్రహములకు రాశిచక్ర భ్రమణమునకు సంబంధించిన ఒక కాలక్రమానుగతి కలదు. ఇతర గ్రహములయొక్క అట్టి కాలక్రమానుగతులన్నియూ శనియొక్క కాలక్రమానుగతితో సుస్పష్టమైన ఒక సంబంధమును [లేక ఒక నిష్పత్తిని] కలిగియున్నవి. చంద్రునకు సరాసరి దినగతి ఉన్నది. అది శనికి సంబంధించిన సరాసరి సాంవత్సరిక గతిలో సమానముగా ఉన్నది. రవియొక్క దినగతి శనియొక్క మాసగతితో సమానముగా ఉన్నది. మరియొక విధానముగా చెప్పినచో సూర్యునకు సంబంధించిన దినప్రమాణము శనియొక్క ప్రజ్ఞాస్థాయికి సంబంధించి మాసప్రమాణమునకు సమానమగుచున్నది. అంతేకాక చంద్రుని యొక్క ప్రజ్ఞాశక్త్యకు సంబంధించి దినగతిలోని 12వ వంతునకు సమానముగా ఉన్నది. ఇచ్చట మానవునియొక్క పునర్జన్మలకు సంబంధించిన రహస్యములు ఇమిడిఉన్నవి. చంద్రుడు జీవాత్మలను భూమికి తోడ్కొని వచ్చును. మరణమును ఆపాదించి శని వానిని పైకి తోడ్కొనిపోవును. రవి జననమరణ ద్వారమున తాను

[illegible]త్తి లోబడును. మరికొన్ని మన ఇచ్ఛలేకుండ, స్వయంచలితములై నిర్వర్తించబడును. మెదడులోని జీవకణములకును, ఇట్టి నాడీచర్యలకును మధ్య ఒక అనుసంధానమున్నది. ఆ అనుసంధానమును శీతల గ్రహములైన శనిచంద్రులు నిర్వహించుచున్నారు. మస్క్రోదకము వద్ద ఒక కేంద్రబిందువున్నది. భౌతికస్థాయిలో సూర్యుని యొక్క ఉష్ణోగ్రత ఆ కేంద్రబిందువు ద్వారా ఉద్గమించుచున్నది. శనికి చంద్రునితోను, రవితోను అశుభవీక్షణలున్నప్పుడు, ఈ ప్రక్రియ కాతడు విఘ్నములను కలిగించును. మన దేహభాగములోని ఒక అవయవమున నరములు చచ్చుబడుటవలననూ, కండరములు చచ్చుబడుటవలననూ ఆ అవయవము చలనమును కోల్పోవును. అప్పుడు పక్షవాతము వచ్చినదని చెప్పుదుము. ఇది శని ప్రభావము. మానవునకు వార్ధక్యదశ ఉన్నది. ఆ దశయందు అనేక కష్టపరంపరలున్నవి. వీనిపై శని ఆధిపత్యమును వహించుచున్నాడు. పాదములనుండి పైకి, క్రమముగా కాళ్ళు చచ్చుబడిపోవును. అది అశుభవీక్షణలకు

ప్రభావము నుండి త్వరగా విముక్తిచెందును. అత్యున్నత దివ్య స్థాయికి చెందిన శనిగ్రహ కిరణము అనేక శుభపరంపరలను ఇచ్చుచున్నది. అది ఉన్నత దివ్యప్రచోదనముల ద్వారా జరుగును. "శం" అనునది శని మంత్రము. జమ్మిచెట్టుయొక్క వేరును, ఆకును ఉపయోగించి మానవునిలోని శనిగ్రహ భావ వాహినులకు సముచితరీతిలో మఱల అమర్చవచ్చును. అంతట మానవుడు త్వరగా అభ్యుదయమును సాధించును.

ఈ వరుణగ్రహము అత్యున్నత ప్రకంపనములను కలుగచేయుచున్నది. నరజాతిలోని వర్తమాన ఉపవిభాగము ఇటీవల మాత్రమే ఈ గ్రహప్రకంపనములకు స్పందించుటను ఆరంభించినది. ఒక సుందరనభోమూర్తిగా మానవుని కంటికి దర్శనీయమగునపుడు ఏ గ్రహమైనను దాని ప్రకంపనములకు మానవజాతిని ప్రతిస్పందించునట్లు చేయును. సృష్టి జీవులలోని ఏ జ్ఞానేంద్రియపు పెరుగుదలదైనను, దానికి సమఉజ్జీని గ్రహాలోకములో గుర్తించు కాలమును సూచించును. ఇది జగమెరిగిన సత్యమే. ఈ భూమియందు స్వయంప్రకాశములైన తేజోద్గమన ద్రవ్యములున్నవి. వానిపై వరుణగ్రహాధిపత్యమున్నది. ఇటీవల 'రేడియం' అనబడు అసాధారణ ఖనిజ ద్రవ్యమును కనిపెట్టుటకూడ ఈ భూమిపై ఖనిజములపైనను, మానవజాతి పైనను వరుణగ్రహము నెఱపు క్రియాశీలత్వములను వెల్లడించుచున్నది. మానవుని పరివేష్టించి, చోటు అనబడు ఈ నిరవధికమైన ఆకాశమున్నది. అందలి ఒక శక్తిమయ

ఈ వరుణగ్రహము యొక్క అనుగ్రహఫలముగా మానవజాతికి లభించుచున్నది. కొన్ని ఆధ్యాత్మిక శిక్షణా పద్ధతులను ఈగ్రహము తన కైవసము నొనర్చుకొనినది. ఆ పద్ధతులను అనుసరించినపుడు "శివుని నేత్రము"ను మానవుడు అనుభూతికి తెచ్చుకొనగలడు. నాదము మూలమున, విశ్వస్థాయిలోని ప్రకృతి శక్తులను ఆవాహన చేయుట మానవుడు నేర్చుకొనును. ఇది "విశ్వకుండలిని" మార్గము ద్వారా జరుగును. ప్రప్రథమముగా మాస్టరు సి. వి. వి. గారు [Canopus] అగస్త్య తారకాప్రభావము ద్వారా ఈ శతాబ్దారంభమున ఈ దివ్యపథమును గూర్చిన దివ్యోపదేశము నందిరి.

"విశ్వపరివ్యాప్తి" అనునది ఈ గ్రహమునకు సంబంధించిన కీలక రహస్యము. ఈ గ్రహప్రభావమునుండి ఉత్పన్నమగుచున్న ప్రజ్ఞాపరివ్యాప్తి విశ్వశక్తులతోడను, విశ్వాతీత శక్తులతోడను గూడ మానవుని అనుసంధానము చేయుగలుగుచున్నది. ఇది యొక యోగసంప్రదాయము. వర్తమానయుగమున అగస్త్యమహర్షి ఈ సంప్రదాయమును అధిష్ఠించియున్నారు. సమాజము యొక్క అధోస్థాయిలో ఈ గ్రహము కల్గించు సంచలనములుగాని, మార్పులు

లోపించును. ఇది యంతయు వరుణగ్రహ ప్రభావమున తటస్థించును. సంప్రదాయ విరుద్ధములైన వివాహములు, మితిమీరిన కామోద్రేకములందలి వైపరీత్యములు నూత్నమతముల ఆవిష్కరణ— అనునవి కొన్ని ఉదాహరణలు మాత్రము. ఇట్టి నూత్నమతములు కొందరు అధోస్థాయి వ్యక్తుల నైతిక పతనమునకు దారితీయును. కాని ఇట్లు తలయెత్తిన నూతనమతములు త్వరలోనే కనుమరుగగును. ఆధ్యాత్మిక పరిధిలో వినూత్న తాత్త్విక సిద్ధాంతములు, నూత్న మత సిద్ధాంతములు పుట్టుకొనివచ్చును. దానికితోడుగా అత్యున్నత క్రతువిధానములను అనుసరించు కొన్ని రహస్యసంస్థలు వెలువడును. ఇప్పటికీ ఈ గ్రహమును గూర్చి ఇంతకంటే ఎక్కువ విషయములు అందుట లేదు.

గ్రహాధిదేవతల ఆత్మగా శుక్రుడు రూపొందినట్లుగనే ఇంద్రుడు సౌరదేవాత్మగా రూపుదాల్చుచున్నాడు. ఈ గ్రహము నకు సముజ్జీగా వేణుడనబడు గంధర్వుడు నభోలోకము యొక్క అంతరాంతరములలో సంచరించుచున్నాడు. ఈ వేణుడు మన విశ్వమునకు ఉన్న కాస్మిక స్వరూపుడు. వాస్తవమునకు ఇంద్రుని, గ్రహముగా జమకట్టలేము. ఈ గ్రహము పరమగురుపరంపరలకు కేంద్రముగా రూపొందుచున్నది. బృందానుబంధము ద్వారా, ఆ దివ్యోన్నత పరమ గురుంపర ఐదు సౌరవ్యవస్థలకు ఆత్మశిక్షణ గరపుచున్నది. మన సౌరవ్యవస్థ ఆ బృందమునకు చెందినట్టిదే. ఇంద్రగ్రహముతో అనుబంధము నెరపుచున్న ఆగురుపరంపర సంగీత నాదమయులు. ఈ ఇంద్రగ్రహము నాదతరంగములతో అనుబంధించ బడినది. ఆ అత్యున్నత దివ్యనాదవీచికలు విశ్వాతీత శక్తియందు ఒక క్రమానుగతిలో కూర్పుచేయబడి ఉండును. ఆ దివ్యగురు పరంపరకు చెందినట్టివారే నారదుడు, ఇంద్రుడు, వేణుడు. అప్పుడు మధుర నాదవీచికల యొక్క అమరిక మన సౌరవ్యవసపై దివ్య

జీవులు శిక్షణను పొందిరి. అట్లు శిక్షణ పొందినవారు, సదేహముగా శుక్రగ్రహమునకు రాకపోకలు సాగించి ఆ గ్రహనివాసులగు జీవులతో సంబంధము పెట్టుకొనిరి. అట్టి దేహస్వరూపులు "రెక్కల పాములు"గా రూపొందిరి. అవి వర్ణరహిత స్వయంప్రకాశజీవులు. వారినుండి తేజస్సు ఎల్లప్పుడు ఉద్గమించుచునే ఉండును. వారి సన్నిధి చీకటిని పరివర్తనచెందించి అవసరమగు వెలుగులుగా రూపొందచేయును. ఇంధనములేని అగ్ని వారి దేహములకు రూప కల్పన చేయును. శుక్రుని తరువాత ఈ బృందానుబంధమును బృహస్పతి గ్రహించెను. తరువాత కొలదికాలమునకు కుజగ్రహము తప్ప మన సౌరవ్యవస్థకు చెందిన మిగిలిన గ్రహములన్నియు ఆ దివ్యోపదేశమును గ్రహించినవి. ఆ విద్యను మన భూమి గ్రహించిన తరువాత కుజుడు గ్రహించెను. ఇంద్రునితో అనుబంధ మేర్పరచుకొనుటకు ఒక ప్రత్యేక యోగవిధానమున్నది. ఈ యోగ విధానములో ఉపగ్రహముల రూపకల్పన కూడ ఇమిడిఉన్నది. అవి దర్పణములవలె కొన్ని సన్నివేశములను ప్రతిబింబించుకొనగలరు. ఈ వర్తమానయుగమున ఈ కిరణములను బింబప్రతిబింబ న్యాయ

కొందరు ఇతరుల కనుగ్రహించబడిన నాదబ్రహ్మానుభూతిని ఏమాత్రము పోలికలేదు. విశ్వాతీత లోకమునకు చెందిన ఏడవకక్ష్య అయిన వైకుంఠధామము నందు శ్రీమన్నారాయణుడు ప్రభువై వెంచేసి ఉన్నాడు. ఆ స్వామి ప్రత్యేక దివ్యకార్య నిర్వహణకై కృష్ణభగవానుడుగా ఈ భూమిమీదకు అవతరించినారు. వారి కార్యప్రణాళిక అత్యంత విస్తారమైనది. దానిని మన అనుభూతికి తెచ్చుకొనుటకై, మన భూమికిని నారాయణ లోకమైన శ్వేతద్వీపమునకు మధ్య ఒక విశిష్టమైన ఆత్మానుసంధానమును మన సూర్యదేవుడు స్థాపింపవలసి వచ్చెను.

మన భువిపై కృష్ణావతరణము జరిగినది. అది వృషభరాశి నేర్పరచు తారకావ్యూహము యొక్క ప్రభావము క్రింద శుక్రుని ద్వారమున జరిగినది. శ్రీకృష్ణభగవానుడు తన దేహత్యాగమునకు ముందు మైత్రేయమహర్షికి దివ్యప్రబోధముగావించి ఇంద్రగ్రహానుబంధము ననుగ్రహించెను ఒక మహోన్నత దివ్యరహస్యము చాల వ్యక్తు అజ్ఞాతముగా నున్నది. ఒక ఉన్నత దివ్యప్రజ్ఞగా శ్రీకృష్ణుడు

ఇంద్రగ్రహానుబంధము పొందినవాడు గౌతమబుద్ధుడే అయినను అతడు రెండవవాడే. మొదటివాడు మైత్రేయమహర్షి.

ఈ వర్తమానయుగమందు మన భూమికిచెందిన గ్రహ చైతన్యము యొక్క సుప్తస్థాయిలపై [Sub - Conscious levels] ఇంద్రుడు ఆధిపత్యము వహించుచున్నాడు. అచ్చటచ్చట తళుక్కున మెరయుచున్న ఇంద్రానుభూతులను మనము దర్శించుచున్నాము ఆ అనుభూతులు కొన్ని దృశ్యముల రూపములోను, మరికొన్ని స్వప్నముల రూపములోను, అత్యున్నత కక్ష్యకు చెందిన "వాహికల" రూపములోను, మనము దర్శించుచున్నాము. "సంగీత మయ భావన" అనునది భవిష్యత్తులో ఈ గ్రహము మూలమున గుర్తించగలము. ఇప్పుడీ వర్తమానదశయందు ఎవరో నాదబ్రహ్మ ప్రచోదితులైన వారు ఈ సంగీతమయ భావనను తెలిసికొనగలరు. సంగీతము ఆహారముగనూ, స్వస్థతను కూర్చు దివ్యౌషధముగనూ ఇక రాబోవుతరములకు ఉపకరించును. నాదబ్రహ్మనువర్తులైన పరమ గురు పరంపరయు, ఇంద్రగ్రహమున్నూ మన సౌరవ్యవస్థలో చక్ష [illegible]

అతని లోకచక్రము పరిశీలించినచో మనకు తెలియగలదు. "ఆత్మ స్థితప్రజ్ఞ" ద్వారా అదృశ్యులుగా నున్న ఇతరలోక నివాసులైన జీవులతో ఆ సాధకునకు సంబంధమేర్పడగలదు. సాహితీప్రపంచమున దివ్యప్రేరణతో వెలువడిన రచనలు ఉన్నవి. కొన్ని అపురూప దృశ్యములున్నవి. విశ్వసృష్టిలో దాగిన రహస్యములున్నవి. బ్రహ్మాండ గోళాంతర్గతములుగా కొన్ని దివ్యసత్యములున్నవి. విశ్వాతీతస్థాయికి చెందిన కొన్ని సత్యములున్నవి. అవి ఈ గ్రహ ప్రభావమున సాధకుని నుండి బయల్వెడలును. అతడు నిద్రావస్థలో బోధామృతమును స్వీకరించును. వాస్తవముగా జీవనరంగమందు తాను నిర్వహించవలసిన పాత్రలను కృష్ణభగవానునివలె ఒక క్రీడామయుడుగా ప్రదర్శించి చూపగలడు. "మంద్రజాలము"ను పేరుగల ఆత్మస్థాయి సంగీతమును అతడు సాధనచేసి తాను, ఇతరులును ప్రయోజనమును పొందగలరు. ఇరువదియొక్క సంవత్సరముల వయసునుండి అతనికి బలవర్ధకమయిన ఆహారము అవసరముండదు. ఆనతి కాలములో అతడు మంచినీటిని, పాలను, అత్యల్పఆహారమును స్వీకరించి తన ప్రాణమును రక్షించుకొనును. ఆహారము తేలికగా

భవములవలన విపరీత మానవస్థితి మానవునిలో నెలకొనును. అట్టి జాతకునకు వామాచారతంత్రము సులభముగా లబ్బును. అతడు మత్తుమందులను స్వీకరించి దుర్వ్యసనములకు పాల్పడును. మితి మీరిన సంభోగేచ్ఛ, అందు వైపరీత్యములు అతనిలో పెచ్చు మీరును. ఇంకను అతీంద్రియ దర్శనముకూడ అతనికి లభించును. దూరశ్రవణశక్తి, దూరదర్శనశక్తి ఏ యంత్రసహాయము లేకుండ అతనికి అనుగ్రహించబడును. భూతవైద్యము ఆ జాతకునకు లబ్బును. సుప్తచైతన్య స్థితులను అతడు అధ్యయనము చేయగలడు. మృదు మధుర సంగీతస్వరములను వెలువరించి దాని ద్వారమున మొక్క లను, జంతువులను పోషించి ఏపుగా పెరుగునట్లు చేయగలడు. క్రమబద్ధమైన బృందానుసంధానము నెరపి ఉన్నతమైన దివ్యాత్మ లతో అతడు సంబంధమును నెలకొల్పుకొనగలడు. ఆ బృందము గాంధర్వ జగత్తునకు సంబంధించిన ఆత్మచైతన్య ప్రజ్ఞగల దివ్యజీవుల సమాహారరూపము. వారు దివ్యోన్నత విశ్వతత్త్వలలో విహరించు చుందురు. వారితో సంబంధము నెలకొల్పబడవలెనన్న పీనామయ తారకాపుంజము [మిథునరాశి] అతనికి మిక్కిలి సహాయ

# 10. చాయాగ్రహములు

## [రాహు, కేతువులు]

సంకేతమయమైన జ్యోతిషము నభ్యసించు అంతేవాసికిని, ఆధ్యాత్మిక యోగ సాధకునకును ఈ రాహుకేతువులను గూర్చిన ఒక ప్రత్యేక అధ్యయనము మిక్కిలి అవసరమైయున్నది. భూభ్రమణ మార్గము, చంద్రభ్రమణ మార్గము ఖండించుకొనినపుడు రెండు ఖండితబిందువులు ఏర్పడును. అవియే రాహుకేతువులని పిలువ బడును. అవి భూమిచేతను, సూర్యునిచేతను, చంద్రునిచేతను ఏర్పడిన త్రయాత్మక అయస్కాంత ప్రవాహములచే ఏర్పడిన శక్తి కేంద్రములు. రాహుకేతువులతో సమాగమమొందు ఏ గ్రహమైనను, భూమిని ఒక ప్రత్యేక పద్ధతిలో ప్రభావితము చేయును. ఆ ఛాయాగ్రహములలో ఒకటి ధనాత్మకము. దీనిని "రాహువు" అనిపిలిచెదము. రెండవది ఋణాత్మకము. ఇది "కేతువు" అనిపేర్కొన బడుచున్నది. సమాగమమొందుచున్న గ్రహప్రజ్ఞ యొక్క సంచల

గమన చక్రమందుగాని [Progressed horoscope] ఏ గ్రహముగ
నైనను రాహు కేతువులలో ఒకదానితో యుతి సంభవించినపుడు,
అది ఆ సాధకుని స్థాయిని పెంచుటకు కావలసిన బృహదవకాశము
లను సృష్టించును. అంతేకాక, అతని జాతకచక్రమును వ్యుత్క్రమ
దిశలో పురోగమింపజేయుటకు పెక్కు అవకాశములను అది అను
గ్రహించును. సాధనలో మున్ముందుకు పురోగమించిన సాధకునకు
గ్రహణసమయములు కూడ అట్టి అవకాశములను కలుగజేయును.
రవి రాహువుల సమాగమము సహస్రార కేంద్రమందు ఒక సంచల
నమును కలుగజేయును. అట్లే రవి కేతువుల యుతి మూలాధార
కేంద్రమందు సంచలనమును సృష్టించును. చంద్రరాహువుల సమా
గమము ఇంద్రగ్రంథిని, చంద్ర కేతుల యుతి స్వాధిష్ఠాన కేంద్రమును
ప్రచోదించును. సామాన్యుల జాతకములలో రాహువుతో శుక్ర
యుతిగాని, బృహస్పతి సమాగమముగాని, లేక ఇంద్రగ్రహ యుతి
గాని సంభవించినపుడు ఇది ఆ జాతకునిలో అతి సహజముగ
ఆధ్యాత్మిక చైతన్యమును ఉద్భవింపజేయును. అతి నిగూఢములయిన
ఆధ్యాత్మిక కేంద్రముల ద్వారా అతనికి ఫలప్రదములయిన ఉపదేశ

దుష్ఫలితములు తొలగిపోవును. ఒక ఆసక్తిదాయకమైన విషయమును మీకు నివేదించెదను. రాశి చక్రమునందు రాహు కేతుల గమనము అప్రదక్షిణ దిశలో కొనసాగును. ఈ కారణముచే కుడి వైపునుండి ప్రారంభించి, ఎడమవైపునకు కొనసాగు వ్రాతలుగల భాషలు ఈ రాహు కేతువుల ఆధిపత్యమునకు వచ్చును. కేతుగ్రహ ప్రభావముచే పాములు తమ గ్రుడ్లను పొదుగును. అనుగుణ్య సూత్రములననుసరించి, రాహుగ్రహమునకు మేషరాశి లక్షణములు, కేతువునకు తులారాశి లక్షణములు కలుగుచున్నవి.

పట్టిక-1 ద్వాదశ రాశులు

| ...ము | వర్ణము | నాదము | ఖనిజము | రాశియొ సాంఖ్య బీజశక్తి |
|---|---|---|---|---|
| | రక్త వర్ణము | 'హ'కారము | ఇనుము | 9 |
| | నీలము | 'ర'కారము | రాగి | 6 |
| | ఆకుపచ్చతో కలిసిన నీలవర్ణము | 'స'కారము | పాదరసము | 5 |
| | ఆకుపచ్చ | 'మ'కారము | వెండి | 2 |
| | బంగరు పసుపు వర్ణము | 'వ'కారము | బంగారము | 1 |

| | | | | |
|---|---|---|---|---|
| రేడియం | [illegible] | [illegible] | సప్తవర్ణ సమ్మేళనము | [illegible] |
| అయస్కాంతీకరణమైన ర్పదిడవ ఇనుము | వకారము | [illegible] | ముదురు ఎఱుపు | [illegible] |
| సీసము | పకారము | [illegible] | వలుపు | [illegible] |
| [illegible]గరము | షకారము | [illegible] | [illegible] | [illegible] |
| యురేనియం | [illegible] | [illegible] | వంగపండు ఛాయ | [illegible] |
| | [illegible] | [illegible] | ముదురు నీలమువన్నె వంకాయ రంగుకు మధ్యస్థము [illegible] మందు [illegible] ఛాయా[illegible] | [illegible] |
| మెగ్నీషియం | [illegible]కారము | [illegible] | అకాశ [illegible] | [illegible] |

## రెండవ పట్టిక

నక్షత్రరాశి చక్రము : [సూచన : రాశిచక్రమును 27 సమ భాగములు చేయగా ఒక్కొక్కభాగము 13°20′, కేంద్రకోణము నేర్పరచు చాపరేఖ అగును. ఇచట మేషము 0°లతో ప్రారంభ మగును.]

| భాగముయొక్క వరుస సంఖ్య | నక్షత్రనామము |
|---|---|
| 1. | కృత్తిక |
| 2. | రోహిణి |
| 3. | మృగశిర |
| 4. | ఆర్ద్ర |
| 5. | పునర్వసు |
| 6. | పుష్యమి |
| 7. | [illegible] |

18. పూర్వాషాఢ

19. ఉత్తరాషాఢ

20. శ్రవణ

21. ధనిష్ఠ

22. శతభిషగ

23. పూర్వాభాద్ర

24. ఉత్తరాభాద్ర

25. రేవతి

26. అశ్విని

27. భరణి

## మూడవ పట్టిక

# తిథులు లేక-చంద్రకళలు

(ప్రతి తిథియొక్క [illegible]నము, చంద్రగతి ననుసరించి, అతడు ఒక్కొక్క [illegible] 12° దూరము సూర్యుని నుండి ఎడమగును.

| వరుస సంఖ్య | రవిచంద్రుల మధ్య దూరము లేక కోణము (డిగ్రీలలో) | [illegible]పేరు | తిథికి సం[illegible]ధించిన మనువు |
|---|---|---|---|
| 1. | 0° లేక 360° | అమావాస్య | — |
| 2. | 12° | ప్రతిపత్ | మొదటిమనువు |
| 3. | 24° | ద్వితీయ | రెండవ ,, |
| 4. | 36° | తృతీయ | 3వ ,, |
| 5. | 48° | చతుర్థి | 4వ ,, |

| | | | | |
|---|---|---|---|---|
| 17. | $192^0$ | ప్రతిపత్ | 14వ | ,, |
| 18. | $204^0$ | ద్వితీయ | 13వ | ,, |
| 19. | $216^0$ | తృతీయ | 12వ | ,, |
| 20. | $228^0$ | చతుర్థి | 11వ | ,, |
| 21. | $240^0$ | పంచమి | 10వ | ,, |
| 22. | $252^0$ | షష్ఠి | 9వ | ,, |
| 23. | 2[illegible]4$^0$ | సప్తమి | 8వ | ,, |
| 24. | $276^0$ | అష్టమి | 7వ | ,, |
| 25. | $288^0$ | నవమి | 6వ | ,, |
| 26. | $300^0$ | దశమి | 5వ | ,, |
| 27. | $312^0$ | ఏకాదశి | 4వ | ,, |
| 28. | 324 | ద్వాదశి | 3వ | ,, |
| 29. | 336 | త్రయోదశి | 2వ | ,, |

# అనుబంధము-2

## శబ్దవివరణము

గమనిక :- హెచ్. పి. బ్లావెట్‌స్కీమాత దివ్యజ్ఞాన శబ్ద కోశ వివరణమున స్పృశించని శబ్దములు మాత్రమే ఇచట వివరింపబడుచున్నవి. అంతేకాక, రచయిత ఇంకను కొంత సమాచారము ఈయదలచిన శబ్దములును ఇచట వివరింపబడుచున్నవి.

అ.

1. అద్వైతము :- శంకరాచార్యులు స్థాపించిన వేదాంత సిద్ధాంతము. సృష్టింపబడిన ప్రతిజీవి తత్త్వరీత్యా పరబ్రహ్మమేనని ఈ సిద్ధాంతము చెప్పుచున్నది. అద్వైతమనగా "రెండుకాదు" అని అర్థము. దీని అర్థమేమనగా జీవుడును; పరబ్రహ్మమును ఒకడే.

2. అగస్త్యుడు :- భూమిపైగల ఒక మహర్షి. సౌరస్థాయిలో "కేనోపస్" అను ఒక తారక. విశ్వస్థాయిలో ఒక సూక్ష్మప్రజ్ఞ

ఒకప్పుడు నహుషుడను రాజు దేవతల ప్రభువగు ఇంద్రుని స్థాయికి గొనిపోబడెను. ఇంద్రునిబదులు ఇతడే పరిపాలించెను. కాని క్రమముగా ఇతనిలో దుర్గుణములు పొడసూపెను. అంతట అగస్త్యుడు ఇతనిని భూమిపై సర్పముగా పతితుడవుకమ్మని శపించెను. ఈ పురాణకథ "దివ్యత్వము నుండి మానవుని పతనము" నకు అర్థవాదమే.

**3.** అగ్ని :- వేదపురాణములందు అగ్నిని గూర్చిన వర్ణన మిట్లున్నది. అగ్నియను దేవతయే - విశ్వపురుషుని త్యాగమను క్రతువు ద్వారా సృష్టిని ఐతరేయము లేక భౌతికతత్త్వయను జ్వాల లోనికి గొనితెచ్చెను.

**4.** అగ్నియోగము :- దివ్యజ్ఞాన పరమగురువులు మానవ జాతికి ప్రసాదించిన రాజయోగపథము. ఈ మార్గము వ్యక్తిగత సముద్ధరణకై కన్న విశ్వశ్రేయస్సుకై ఎక్కువగా ఉద్దిష్టమయినది.

**5.** అక్షరము :- నాశములేనిది. సర్వోత్కృష్టమగు పరబ్రహ్మమే అక్షరము. వర్ణసమామ్నాయమందలి ప్రతివర్ణమునకు

**8. అప్సరసలు :-** దేవతలలో స్త్రీజాతిగా భావింపబడుచున్నారు. వీరు సుందరమూర్తులు. వీరు ఇంద్రసభ నలంకరింతురు. సౌరశక్తి ద్వారా, జలబిందువులను రూపొందించు కొన్ని సౌర ప్రజ్ఞలే వీరు. జలప్రవాహమని ఈ పదమునకర్థము.

**9. అర్ధనారీశ్వరుడు :-** భౌతికమయిన స్త్రీ, పురుష భేదమున కతీతులయిన దివ్యదంపతులు.

**10. అరుణుడు :-** అదితి, కశ్యపుల కుమారుడు. గరుడుని అన్న.

**11. అశ్వినులు :-** సృష్టిలో "జంట"లపై ఆధిపత్యము వహించు కవలలయిన దేవతలు వీరు. రెక్కలుగల దివ్యాశ్వముల జంట వీరు. వీరు దైవవైద్యులు. కాలపురుషుని దూతలు.

**12. అయనాంశ :-** భారతదేశమున కొందఱు జ్యోతిష్కులు ఒక నిర్దిష్టబిందువును రాశిచక్రము యొక్క ఆదిగా గ్రహించుచున్నారు. ఈ బిందువునకు, ఉత్తర విషువద్బిందువునకు నడుమగల దూరమునే "అయనాంశ" అందురు. విషువద్బిందువులు

1. ఇంద్రుడు :- సమస్తదేవతలకు ప్రభువు. పిండాండమందు ఇతడు సమస్త చర్యాకేంద్రములకును, వాని ప్రజ్ఞలకును అధిపతి. బ్రహ్మాండమందున, ఇతడు ఆకాశదేవతలకధిపతి.

2. ఇతిహాసము :- వేదనిహిత సత్యమునందించు ఒక అర్థవాదము.

ఉ

1. ఉదంకుడు :- ధౌమ్యుడను ఋషియొక్క ఒక శిష్యుని పేరు. పౌష్యుడను మహారాజుగారి భార్యయొక్క కర్ణకుండలములను తన భార్యకు అలంకరణార్థమై తెమ్మని గురువు ఇతనిని పంపెను. వానిని సాధించుదారిలో ఉదంకుడు ఎన్నో అద్భుతములు దర్శించెను. ఎన్నియో విఘ్నములను ఎదుర్కొనెను. ఇంద్రుని, ఇతరసంవత్సర దేవతల సహాయముతో ఇతడు ఈ విఘ్నములను దాటగలిగెను. ఈ ప్రయాణఫలముగా అతనికి సంవత్సరముయొక్క రహస్యములు, దానికి సంబంధించిన యజ్ఞములయొక్క రహస్యములన్నియు ఉపదిష్టములయినవి.

2. ఉత్తరాయణము :- సూర్యుని ఉత్తరదిక్సంచారము.

ఇతరమునకు సంబంధించినది లేక ఇతరభావన నుండి వెలికివచ్చినది అని అర్థము.

క

(1) కపిలుడు : ఒక సిద్ధుడు (బ్రహ్మాండ ప్రజ్ఞాకర్త్వము). సంఖ్య మరియు ఆకృతులకు సంబంధించిన ప్రజ్ఞాచైతన్యమున కధిపతి. పురాణములలో ఇట్లు చెప్పబడినది. కపిలుడు సాంఖ్యపద్ధతిలో తన తల్లికి సమస్త సృష్టి విజ్ఞానమును ఉపదేశించెను. గర్భస్థుడై యుండగానే, తన తల్లికి ఉపదేశించెను.

(2) కర్మయోగము : కర్మమార్గమున భగవత్ ప్రాప్తి.

(3) కాలపురుషుడు : రాశిచక్రము తన దేహముగాగల ప్రజ్ఞా పురుషుడు. మానవుని దేహము రాశిచక్రమునకు ప్రతీక. జాతకుని దేహభాగములను, రాశులు సూచించును.

(4) కాళీయుడు: ఒక క్రూరసర్పము. శ్రీకృష్ణపరమాత్ముడు దానిని మర్దించెను. భాగవత దశమ స్కంధమున ఈ కథ గలదు.

(5) కామము : కోరిక. సృష్టి వెలువడుటకు మొదటి కారణ

(9) కెనోపస్ : అగస్త్యుడను పెద్దతారక.

## గ

(1) గంధర్వులు : వీరు బ్రహ్మాండ దేవతలలో ఒక తరగతి వారు. లోకమునందు సంగీత జ్ఞానమున కధిపతులు. స్త్రీపురుషులందు శారీరకాకర్షణలో కలుగు మత్తతకు కూడ వీరే అధిపతులు.

(2) గరుడుడు : విష్ణుదేవుని వాహనము. అతని జన్మకథ సుప్రసిద్ధమయినది. కశ్యప ప్రజాపతికి ఇరువురు భార్యలు కలరు. వారు వినత, కద్రువ. వినతకు అరుణుడు, గరుడుడు అను ఇద్దరు కుమారులు కలరు. అరుణుని దేహమున క్రిందభాగము లేదు. అతడు సూర్యుని రథసారథి అయ్యెను. గరుడుడు ఒక మహాండము నుండి వెలువడినవాడు. ఇతడు ఇంద్రుని నుండి జీవామృతమును సర్పముల స్థాయికి తెచ్చి, దాస్య బంధనములనుండి తన తల్లికి విముక్తిని ప్రసాదించెను.

(3) గవామయనము : ఖగోళశాస్త్ర ప్రాధాన్యముతో కూడిన ఒక గొప్ప వైదిక క్రతువు. సంవత్సరాధిదేవత యగు

ఘ

**1. ఘటి :** దినములో అరువదియవ భాగము.

చ

**1. చక్రములు :** మానవునిలోని సమస్త కోశములను నడిపించు ప్రజ్ఞాకేంద్రములు, వెన్నెముక వెంబడి కలవు. వీనినే చక్రములందురు. యోగశాస్త్రములందు, ఆయా చర్యల వైవిధ్యమునుబట్టి చక్రములు విభజింపబడినవి. సంప్రదాయయోగము ప్రధానముగా సప్త చక్రములను వర్ణించినది.

1) మూలాధారము=ఆధార కేంద్రము
2) స్వాధిష్ఠానము=ప్లీహా కేంద్రము
3) మణిపూరకము=నాభి కేంద్రము
4) అనాహతము=హృదయ కేంద్రము
5) విశుద్ధి=కంఠ కేంద్రము
6) ఆజ్ఞ=భ్రూమధ్య కేంద్రము
7) సహస్రారము=శిరః కేంద్రము

వేదము నితడు సంపుటీకరణము చేసెను. జ్యోతిషముపై సూత్రాల రూపములో ఒక ఉద్గ్రంథమును, పూర్వ మీమాంసాశాస్త్రమును రచించెను.

2. **జరాసంధుడు** : ఇతనిని గూర్చి మహాభారతమున వర్ణింపబడెను. మహాబలవంతుడయిన రాజు. కాని క్రూరుడు. మానవుని యందు ఇరుపార్శ్వములకు, దిశలకు సంబంధించిన జ్ఞానమునకు ప్రతీక ఇతడు.

3. **జ్ఞానయోగము** : మోక్షమార్గములు మూటిలో ఇది ఒకటి. మిగిలిన రెండు భక్తియోగము, కర్మయోగము.

4. **జ్యోతిష్టోమము** : వేదోక్తమగు మహాక్రతువు. అనేకానేక క్రతువులకిది ఆధారము. వెలుగును ఆవాహన చేయుట అని ఈ పదమున కర్థము.

## ట

1. **ట్రినోసోఫియా** : సెయింట్ జెర్మెయిన్ కూర్చిన క్రతువులను గూర్చిన పవిత్రగ్రంథము. త్రయీవిద్య ఇది.

కొన్న నక్షత్రమిది. కలియుగాంతమున, ఈ నక్షత్రమునందు పెద్ద గ్రహకూటమి సంభవించును.

3. త్రయీవిద్య : వేదవిజ్ఞానమే. మూడు మడతలతో కూడిన విజ్ఞానమిది. "వాక్కు" మూడు విధములుగ పరిణమించును. ఈ వేదము ఈ పరిణామమును సూచించును.

4. తిథి : చాంద్రమాసమున ముప్పదియవ భాగము. ప్రతి తిథియందు సూర్యచంద్రుల మధ్య 12° కోణమేర్పడినట్లు కన్పడును.

5. తిత్తిరి : ఇది ఒక పక్షి. రెండవ వేదమయిన యజుర్వేదమును ఉచ్చరించినది. ఆధ్యాత్మికముగా జీవనమను పక్షియే యిది. జీవితమందలి ఆయుర్దాయమును ఒక క్రతుసంస్కార విధానమున కూర్చు శక్తికలది.

6. తుంబురుడు : గంధర్వుడు. సంగీతసంబంధమయిన [illegible] గురు పరంపరకు చెందిన ప్రజ్ఞ.

ద

1. దక్షుడు : ప్రజాపతులలో ఒకడు. శివుని మామగారు.

దత్తాత్రేయుడు : ఈ భూమిపైన సమస్త యోగవిజ్ఞానమునకు అధిపతి యయిన మహర్షి. ఇతడు బ్రహ్మ విష్ణుశివాత్మకుడు. కావున మూడు శిరస్సులు కలవాడు. వాగుచ్చారణ యొక్క నాలుగు దశలకు ప్రతీకలయిన నాలుగు వేదాలు నాలుగు కుక్కల రూపములో ఇతనిని అనుసరించుచుండును. అనసూయ ఇతని తల్లి.

దక్షిణధ్రువము : దీనినే ఆంగ్లమున 'పిట్' (Pit) అందురు. ఇది మన భూమికేగాక ఆకాశగోళమునకును వర్తించును. రాశి చక్రమందు దీనిని కొందరు కర్కాటకరాశి అంత్యమునందును, కొందరు వృశ్చికరాశి అంత్యము నందును గుర్తించుచున్నారు. చుట్టలు చుట్టుకున్న ఒక పాముతో ఇది పోల్చబడుచున్నది.

దేవయాని : శుక్రుని కుమార్తె. ఈమె చంద్రవంశప్రభుడగు యయాతిని పెళ్ళియాడెను. యయాతి రాజ్యార్హత లేకుండ తన కుమారులను శపించెను. దేవయానియొక్క దాసికి యయాతి వలన కలిగిన సంతతికి రాజ్యము ప్రాప్తించెను.

## ధ

**నక్షత్రము :** రాశిచక్రమును విభజించు విధానములలో ఇది ఒకటి. వేద జ్యోతిషము ననుసరించి, రాశి చక్రమంతయు 12, 27, [illegible] 30, 810, 720 సమాన భాగములుగ విభజింపబడెను. ప్రతి విభాగమునకు ఒక ప్రత్యేక ప్రయోజనము కలదు. ఈ విభాగమునే నక్షత్ర మందురు. సంప్రదాయ హిందూజ్యోతిష్కులు 27 విభాగముల విధానమును మాత్రమే పరిగణించుచున్నారు. ప్రతి నక్షత్రమునకు ఒక అధిదేవత కలదు. ప్రతి నక్షత్రమునకు కొన్ని ప్రత్యేక లక్షణములు కలవు.

**నరమేధము :** వేద క్రతువులలో ఇది ఒకటి. అత్యంత గంభీరమయిన ఉదాత్త క్రతువిది. ఈ యజ్ఞమునకు సంబంధించిన దివ్యరహస్యములన్నియు 'పురుషసూక్తము'నందును, దాని భాష్యములందును నిగూఢములయి ఉన్నవి.

**నిమ్లోచని :** వరుణుని నగరము. ఇది పడమటి దిక్కున కలదు. "పటవాలు" అని ఈ పదమున కర్థము.

**నిరయన :** ఒక స్థిరమయిన రాశిచక్రమునకు సంబంధించి గ్రహములయొక్క స్థానములను గణించు విధానము. భారతదేశ

**పరమ్ :** సర్వశ్రేష్ఠము. విశ్వాంతర్యామిగా తిరిగివచ్చినట్టియు, కదలీతుడును అగు పరబ్రహ్మము.

**పరాశరుడు :** వేదవ్యాసులవారి తండ్రియగు మహర్షి. విష్ణు పురాణ కర్త. ఒక ధర్మశాస్త్రమును కూడ ఇతడు రచించెను.

**పరశువు:** గొడ్డలి, పరశురామునియొక్క భయంకరాయుధము. ఇతడు విష్ణుని ఆరవ అవతారము.

**పశ్యంతి :** ఇది వాక్కు యొక్క రెండవదశ.

**పాపపురుషుడు :** "మానవునిలోని పాపి" మానవుని వివిధ కక్ష్యలలో అనగా ప్రాణమయ, సూక్ష్మ, కామమయ, అధోమనో మయ కక్ష్యలలోని కాలుష్యముల సమస్తమును ఈ పదము స్ఫురింపజేయును. సాధకునిలోని ఈ'పాపపురుషుని' దహించుటకై ఒకవిలక్షణ విధానమును తాంత్రిక సాధనలు నిర్దేశించుచున్నవి.

**ప్రజాపతి :-** విశ్వస్థాయిలో ఒక పాలకుడు. కాలముయొక్క అనేక మండలములను నడిపించు ప్రభువులు వీరు. విశ్వస్థాయి, స్వార [illegible]

4) విజ్ఞానమయము :- (ఉన్నత మానసికము; బుద్ధిలోని [illegible]న్య.)

5) ఆనందమయము :- (ఆత్మ).

ప్రత్యాహారము :- పతంజలి బోధించిన అష్టాంగయోగమున [illegible] సోపానము. మానసిక చర్యలన్నిటిని బాహ్యమునుండి వెనుకకు మరలించి, బుద్ధిమయశక్తితో అనుసంధించుట.

ప్రాణాయామము :- ప్రాణశక్తి స్పందనములగు ఉచ్ఛ్వాస నిశ్వాసలను నియమించు విధానము.

పురుషుడు :- పిండాండ, బ్రహ్మాండస్థాయిలలో కూడ పురుషుడు కలడు. పరమాత్మ ఒక జీవిగా మొదట దిగివచ్చుటను ఈ పదము సూచించును.

పురుషసూక్తము :- విశ్వాంతర్యామియగు పురుషుని, విశ్వాతీతుడగు పురుషుని కీర్తించే వేదమునందలి స్తోత్రము. నరమేధ యాగమున ప్రయుక్తమగు ముఖ్యసూక్తము. సర్వోత్కృష్టశక్తికి చెందిన పురుషోత్తముడే తన నుండి తాను "విరాట్టుగ" దిగివచ్చెనని

అధిపతి. చంద్రుడితని వద్దకు శిష్యుడిగా చేరెను. బృహస్పతి [illegible] యగు తారవలన (రోహిణీ నక్షత్రమువలన) చంద్రుని [illegible] కను గ్రహప్రజ్ఞ కల్గెను.

**బృందావనము :-** విశ్వాతీతమయిన పరబ్రహ్మ [illegible] బృందావన మందురు. దివ్యోన్నత కక్ష్యలలో ఇది ఏడవది. [illegible] మహాపర నిర్వాణకక్ష్య యనిపేరు. ఈ లోకమున [illegible] నారాయణుడే. నారాయణుడన్నను, ఈ లోకమన్నను [illegible] శ్రీకృష్ణపరమాత్మ గోపికలకు ఈ అనుభూతిమయ అస్తిత్వ [illegible] అనుగ్రహించెను.

**బ్రహ్మవిద్య :-** అధ్యాత్మ విజ్ఞానము. దేవుని గూర్చిన జ్ఞానము. వేదవిజ్ఞానమును కూడ ఈ పదము సూచించును.

**బ్రాహ్మణములు:-** వేదములకు క్రతువిధానమున రచింపబడిన వ్యాఖ్యానములు. వేదమంత్రముల అనంతరము అతి ప్రాచీనము లయిన వేదసాహిత్యప్రతులు. వేదములందున్న సర్వసమగ్రమయిన అర్థవాదములను వివరించి, వాని వెనుకగల శాస్త్రవిజ్ఞానమును బ్రాహ్మణములు అందించినవి.

మ

మధ్యమ :- వాక్కుయొక్క మూడవదశ.

మహాభారతము :- వేదవ్యాసులవారు దీనిని రచించిరి. ఇందు 18 పర్వములు కలవు. భగవద్గీత ఇందలి భాగమే.

మహాపరనిర్వాణము : విశ్వాతీత శక్త్యులలో ఏడవది, సర్వశ్రేష్ఠమయినది. దీనికే శ్వేతద్వీపమని పేరు. ఇదే నారాయణ ధామము.

మత్స్యావతారము :- విష్ణుని మొదటి అవతారము.

మార్కండేయుడు :- ఒక మహర్షి. ఇదే పేరుతో ఒక విశ్వప్రజ్ఞ కలదు. ఆ ప్రజ్ఞకీమహర్షి ప్రతీక. రెండు మహాప్రళయములకు అనుసంధానమును గూర్చు ఒక మహాప్రజ్ఞకితడధిపతి.

మీనాక్షి :- జగన్మాతయొక్క ఒక రూపము. మీనరాశి యందలి రెండుచేపలే ఈ తల్లికనులు. ఆమె కటాక్షములు దివ్యానుగ్రహ సంధాయకములు, ఆధ్యాత్మిక వికాసకారకములు.

మిత్రుడు :- వేదములందు వర్ణింపబడ్డ ఒక సౌరదేవుడు.

కూడ ఈ పేరు కలదు. మూలాధారమునకును, దానికిని సూటియైన ఆనుగుణ్యము కలదు.

మూలప్రకృతి :- సృష్టికి మూలమయిన వస్తువు, దానికధి దేవతయు, మనమీ భౌతిక ద్రవ్యమని పిలుచునదంతయు మూల ప్రకృతి నుండి వచ్చిన పరిణామమే.

## య

యముడు : మృత్యువు కధిదేవుడు. పతంజలి బోధించిన అష్టాంగయోగములో మొదటి సోపానమునకు కూడ యమమని పేరు కలదు. సాధకునిలోని అన్నమయ, ప్రాణమయ, మనో, విజ్ఞానమయకోశ స్థాయిలను నియమించు సోపానములన్నియు ఇందు చేరును.

యుధిష్ఠిరుడు :- మహాభారతమున వర్ణింపబడిన పాండురాజునకు ఐదుగురు కుమారులలో జ్యేష్ఠుడు.

## ర

రాజర్షి :- ఒక మహారాజు పరమగురువుల వలన దివ్యోపదేశమునంది. ఋషిగా జీవించినచో అతనిని రాజర్షి యందురు.

లోకములు :- ఇవి సృష్టియొక్క ఏడు తత్వ్యాలు. 1. భూః :- అనగా వెలువడుట. 2. భువ :- అనగా రూపుగట్టుట. 3. స్వర్ :- అనగా అనుభూతి. 4. మహార్ :- అనగా తేజస్సు. 5. జన :- అనగా జననమును కలిగించునది. 6. తప :- అనగా ప్రాణశక్తిని నింపునది. 7. సత్యము :- అనగా అస్తిత్వము లేక సాక్షాత్కారము. మానవ ప్రజ్ఞలోని ఏడు తత్వ్యాలకును, వెలుగు, శబ్దము మున్నగునవి వెలువడు ఏడు తత్వ్యాలకును ఈ పదము వర్తించును.

## వ

వశిష్ఠుడు :- ఒక మహర్షి. సూర్యవంశ ప్రభువుల గురువు. ఆకాశ విశ్వప్రజ్ఞ ఈ పేరున కలదు. ఈ వశిష్ఠ ప్రజ్ఞయొక్క ప్రభావము సప్తర్షి మండలమునందలి వశిష్ఠుడను తారకద్వారా మన సౌరకుటుంబమును చేరుచున్నవి.

వరాహము :- విష్ణుని మూడవ అవతారము. విష్ణువు ఈ అవతారమున హిరణ్యాక్షుడను రాక్షసుని చంపి "శాశ్వత జలముల" గర్భమునుండి సమస్త విశ్వమును ఒక గోళాకృతిగా వెలికితెచ్చెను.

వాక్కు :- వాగుచ్చారణలో దశలు నాలుగు కలవు. నాలుగు వేదములును, పురాణములును ఈ నాలుగుదశలను వర్ణించినవి. అవి యివి.

1. పరా :- ఉచ్చరించు వానిగానున్న దశ.

2. పశ్యంతి :- భాషాతీతమయిన భావన.

3. మధ్యమ :- భాషలో కల్గిన భావన.

4. వైఖరి :- ఉచ్చరించబడినది.

సృష్టికర్త సృష్టినికూడ ఈ నాలుగు స్థితులలో ఉచ్చరించెను. ఈ సందర్భమున వీనిని బ్రహ్మయొక్క నాలుగుతలలుగా వర్ణించిరి.

వాల్మీకి :- రామాయణ మహాకావ్య సంకలనకర్త. నారదుని వద్ద దివ్యోపదేశమునందినవాడు.

వాసుకి :- ఒక దివ్యసర్పము. క్షీరసాగరమథనమున త్రాడుగా ఉపయోగపడెను. శివునికిష్ట హారము.

విదురుడు :- మహాభారత పాత్రలలో ఒకడు. ధృతరాష్ట్రు

ఆయననూ మొదట సోమునకు, తర్వాత విశ్వావసువునకు, తర్వాతనే వరునిచేతనుగ్రహింపబడును. ఇదియొక అర్థవాదము. స్త్రీరజస్వాల అగు యౌవన వయస్సులో ఆమె మనస్సుయొక్క అంతరాంతరములందు ఏర్పడు వానిని ఇది తెలియజేయును.

వివేకము :- విచక్షణా జ్ఞానము. ఉన్నత దివ్యోపదేశము లను పరమగురువుల నుండి అందుకొనుటకు ముందు తెరతొలగ వలెను. వివేకము ద్వారముననే ఈ తెరతొలగును.

వృత్రుడు :- ఇంద్రునిచే చంపబడిన గొప్ప రాక్షసుడు. ఋగ్వేదమందును, పురాణములందును సుదీర్ఘముగా ఈ కథ వర్ణింప బడినది.

## శ

శంబళ :- హిమాలయములందలి ఒక గ్రామము. ఇప్పటికిని, ఈ గ్రామము సూక్ష్మకక్ష్యలందే ఉన్నది. ఇంకను భౌతికకక్ష్యలో నిర్మితము కాలేదు. ఉన్నత దివ్య పరమగురువులు తోటి మానవు లకు ఆధ్యాత్మిక శిక్షణ గఱపుచుందురు. వీరిలో కొందఱు శంబళ

సౌందర్యము కలుగునట్లు మలచును. కావుననే శుక్రునకు విశ్వ స్థాయిలో మహాకవి యనిపేరు.

**శేషుడు :** గొప్ప దివ్యనాగము. విష్ణుని శయ్య. "క్షీర సాగరమే" ఇతని వాసము. దృశ్యమాన జగద్వైభవమంతయు ఇతడు తన పడగలపై వహించుచుండును.

**శ్వేతద్వీపము :** తెల్ల దీవి, నారాయణుని ధామము. మహా పర నిర్వాణమున ఏడవ కక్ష్య ఇది.

## ష

**షణ్ముఖుడు :** శివుని కుమారుడయిన సుబ్రహ్మణ్యునికి ఆరు ముఖములు కలవు గాన, ఇతనికీ పేరు కలిగెను. కుమారులలో ఇతడు శ్రేష్ఠతముడు. నిగూఢమయిన ఆధ్యాత్మిక రహస్యమేమనగా ఇతనికి ఆరు కృత్తికా తారలతో సూటిగా సంబంధము కలదు. కొన్ని క్రతువులలో నుపయుక్తమగు సాధనమునకు కూడ ఈ పేరు కలదు. ఆరు పొడుగు కఱ్ఱలను ఒకదానికొకటి లంబకోణములో నుండునట్లు అమర్చిన, ఈ పరికర మేర్పడును.

డాధిపత్యము వహించును. శుక్రునికి సంబంధించిన గ్రహదేవతల తోను, విశ్వస్థాయి దేవతలతోను సనత్కుమారునకు ఒక నిగూఢ మైన అనుబంధము కలదు.

**సనత్సుజాతులు :** బ్రహ్మ మానసపుత్రులైన ఏడుగురు కుమారులలో ఇతడును ఒకడు. విదురునకును, ధృతరాష్ట్రునకును అత్యున్నతమైన అధ్యాత్మ జ్ఞానమును ఇతడు ప్రసాదించెనని మహా భారతమున తెలుపబడెను.

**సంజ్ఞ :** ఇదియొక గుర్తు. సూర్యదేవుని ఒక భార్య పేరు. సూర్య దేవునికి సంబంధించిన అధ్యాత్మజ్ఞానమునకును, మానవుని ఆత్మజ్ఞానమునకు గల కేంద్రమును ఈ పదము సూచించును.

**సంకల్పము :** కార్యోన్ముఖమైన దృఢభావన. మొత్తము సృష్టి వచ్చుటకు మొట్టమొదట కలిగిన ఇచ్ఛ. సృష్టికర్తయొక్క మొదటి ధనాత్మకశక్తి, అత్యంత సూక్ష్మమైనది.

**సరస్వతి :** వాక్కునకు అధిదేవత. పిండాండ స్థాయిలోను, బ్రహ్మాండస్థాయిలోను వాక్కు స్థూలస్థితిలోనికి ఉచ్చరింపబడుటకు

**సాయిబాబా :** ఒక యోగీశ్వరుడు. ఇతడు 19వ శతాబ్దపు చివరి భాగమునకు చెందినవాడు. నిరంతరము పరమాత్మ చైతన్యము నందే జీవించినవాడు. అనేక మహోన్నత దివ్యోపదేశములను ఇచ్చిన వాడు. సిద్ధుడు. దివ్య మహిమలను ప్రకటించెను.

**సిద్ధాసనము :** యోగి ధ్యానమునందు ఉపవిష్టుడైనపుడు ఉపయుక్తమగు ఆసనము.

**సుషుమ్న :** మూలాధారమును, సహస్రారముతో కలుపు తేజోమయమైన దారము. ఇది భౌతికము కాదు. మానవ ప్రజ్ఞ యొక్క అంతరాంతరమైన లయగా సుషుమ్న దాగియున్నది. ఇది ప్రజ్ఞామయమైన అంతస్స్రోతస్విని. సుషుమ్న మేల్కాంచినచో సమగ్ర విజ్ఞానము అందును.

**స్వాధ్యాయము :** వేదాధ్యయనము చేయుటలో ఇదియొక ప్రత్యేక విధానము. ఒకరు ఉచ్చరించుచుండగా వేరొకరు విను చుందురు. శిష్యుడు గురువుయొక్క వాగుచ్చారణతో, తన వాక్కును అనుసంధించుకొనును. ఆ మార్గమున వేదాత్ముడైన